ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు f : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

17-2-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 17 పేజీలు: 12 వెల: 6.50


అసెంబ్లీలో కేజ్రీవాల్ విశ్వాస పరీక్ష తీర్మానం
అయోధ్య రామాలయం రోజూ గంటసేపు మూసివేత
9 లో






# నాణ్యమైన విద్య మనహక్కు

## 'ఎడెక్స్'తో విద్యాశాఖ ఒప్పందం

### ప్రపంచస్థాయి విద్య అందరికి అందాలి: సీఎం జగన్

### కొత్త టెక్నాలజీతో బోధన, అధ్యయనం

### 12 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం


ఎడెక్స్ ఆన్‌లైన్ కోర్సులను శుక్రవారం ప్రారంభిస్తున్న సీఎం జగన్. చిత్రంలో మంత్రి బొత్స తదితరులు

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అన్ని వర్గాలకు చెందిన పేద విద్యార్దులు ప్రపంచస్థాయి విద్యతో పోటీప డాలని, అప్పుడే భవిష్యత్తు మారుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.ఏపీలో చదు వుల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంకు నాంది పలుకుతు న్నామన్నారు. విద్య కనీస హక్కు అనే నినాదానికి తోడుగా కొత్త నినాదాన్ని ప్రభుత్వం ఇప్పుడు చేస్తోందన్నారు.పిల్లలకు నాణ్యమైన విద్య అనేది హక్కు అనేది మన కొత్త నినాదం అన్నారు.నాణ్యమైన విద్యను అందించడంలో మనం వెనుకబడితే, మిగతా వాళ్ళు మనల్నిదాటి ముందుకు వెళ్ళి పోతారన్నారు.ఈ దేశంలో ఉన్న వారితో కాదు మనపోటీ, ప్రపంచంతో మనం పోటీ పడుతున్నా మన్నారు.మన పిల్లలు మెరుగైన ఉద్యోగాలు సాధించాలన్నారు, మంచి,మంచి జీతాలు సంపాదించాలన్నారు. నాణ్యమైన విద్య ద్వారానే ఇది సాధ్యం అని అన్నారు,ఉన్నత విద్యారంగంలో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది, శుక్రవారం సీఎం మజిలీ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహనరరెడ్డి సమక్షంలో ప్రముఖ విద్యాపోర్టల్ ఎడెక్స్ ప్రతినిధులతో విద్యాశాఖ ఒప్పందంపై సంతకం చేసింది.ఎడెక్స్ వ్యవస్థాపకులు ప్రొపెసర్ అనంత అగ ర్వాల్ ఎడెక్స్ ఇతర ప్రతినిధులు ఏపీ విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవ హర్‌రెడ్డి, ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.హేమచంద్రారెడ్డి, ఉన్నత విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, విద్యాశాఖా ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, కాలేజీ ఎడ్యుకేషన్ కమీషనర్ పోలా భాస్కర్, ప్రాథమిక విద్యాశాఖ కమిషనర్(మౌలిక వస తుల కల్పన) కాటమనేని భాస్కర్ తదితరులు ఒప్పంద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏపీ ప్రభుత్వం ప్రముఖ ఆన్‌లైన్ కోర్సుల సంస్థ "ఎడెక్స్"తో , ప్రపంచ స్థాయి వర్శిటీ కోర్సులను అందించే ప్రముఖ ఈ -లెర్నింగ్ ప్లాట్‌ఫాంలమధ్య ఒప్పందం కుదిరింది.బోధన,అధ్యయనం కోసం కొత్త టెక్నాలజీ వినియోగంతో ఎడెక్స్,రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ సంయుక్త రూపొందించాయి. రాష్ట్రంలోని 12 లక్షల మందికిపైగా విద్యార్దుల వరల్డ్ క్లాస్ వర్శి టీలు, ఇతర విద్యాసంస్థలు అందించే 2,000పైగా ఎడెక్స్ఆన్‌లైన్ కోర్సులను రెగ్యూలర్ కోర్సులతో పాటు ఉచితంగా చదువుకుని, సర్టిఫికెట్లు పొందే అవకాశం ఉంది. ప్రపంచంలో అత్యున్నత స్థాయి విశ్వవిద్యాలయాలు, సంస్థలకు చెందిన అత్యుత్తమ అధ్యాపకులతో రాష్ట్ర విద్యార్దులకు బోధన అందించనున్నారు. హర్వర్డ్.ఎంఐటీ.,ఆన్ఫర్డ్.కేంబ్రిడ్జి సహభా అత్యుత్తమ వర్శిటీల నుంచి ఆ కోర్సుల సర్టిఫికెట్లు, క్రెడిట్లు జారీకానున్నాయి,ఈ ఆన్‌లైన్ కోర్సుల చేయడం వల్ల రాష్ట్ర విద్యార్దులకు మంచి వేతనాలతో జాతీయ, అంతర్జాతీయ ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పెరుగాయి.మన రాష్ట్రంలోని 12లక్షల మందికి ఎడెక్స్ ఒప్పందంతో ప్రయోజనాలు కలిగిస్తాయన్నారు. ప్రపంచంలో అనుహ్యాంగా మారుతున్న శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు సామాజిక, సాంఘికశాస్త్రాలకు సంబం ధించి వివిధ సబ్జెక్టులను మన విద్యార్దులు ఉచితంగా నేర్చుకునే అవ కాశం, కోర్సులో ఎక్కువ వర్టికల్స్ పెట్టడం ద్వారా విద్యార్ది >>2


రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్లు పరిశీలిస్తున్న దృశ్యం

# రాజ్యసభ: ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు సక్రమమే

## స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ తిరస్కృతి

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యసభ ఎన్నికలకు సంబందించి ఏపీ అసెంబ్లీనుంచి ముగ్గురు సభ్యుల ఎంపిక కోసం దాఖలైన దరఖాస్తుల పరిశీలన శుక్రవారం జరిగింది.మొత్తం మూడు స్ధానాలకు నలుగురు అభ్యర్దులు నామినేషన్లు పడ్డాయి.అధికార పార్టీ వైకాంగ్రెస్ అభ్యర్దులు గొల్ల బాబురావు,వైవి సుబ్బారెడ్డి, మేడా రఘునాథ్‌రెడ్డిలు రెండు సెట్లు నామినేషన్లు వేసారు. ఇండ పెండెంట్‌గా పెమ్మసాని ప్రభాకర్ నాయుడు శుక్రవారం నామినేషన్ వేసారు.శుక్రవారం నామినేషన్లు ఏపీ ప్రధానఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా సమక్షంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం. విజయరాజు పరిశీలించారు,పెమ్మసాని నామినేషన్ దాఖలు చేసినప్పటికి ఆయనకు నిబం ధనలను అనుసరించి 10మందితో కూడిన పత్రాన్ని సమర్పించలేదన్నారు. దాంతో ఆయన >>2



# రాష్ట్ర ఓబిసి చైర్మన్‌గా రంగనాథ్ నియామకం

**విజయవాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా (అతవాలే) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓబిసి చైర్మన్‌గా గుంటూరుజిల్లా మంగళగిరికి చెందిన పరసా రంగనాథ్‌ను నియమించారు. రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) జాతీయ అధ్యక్షులు కేంద్ర సామాజిక సాధికారిక న్యాయ శాఖ మంత్రి రాందాస్ అతవాలే సూచన మేరకు పార్టీ జాతీయ కార్యదర్శి పేరం శివనాగేశ్వరరావు రంగనాథ్‌కు జాతీయ అధ్యక్షులు కేంద్రమంత్రి సమక్షంలో నియామకపత్రాన్ని అందచేశారు. ఆ మేరకు జాతీయ అధ్యక్షులు రాందాస్ అతేవాలే, జాతీయ కార్యదర్శి నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓబిసిలను బలోపేతం చేయాలని రాష్ట్ర జిల్లా నియోజకవర >>2

# స్కిల్ స్కామ్ కేసు మార్చి1కి వాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ కుంభకోణం కేసులో శిరీష్ చంద్రకాంత్‌షా అప్రూవర్‌గా మారిన నేపథ్యంలో సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టు విచారణను మారి1కి వాయిదావేసింది.డొల్ల కంపెనీగా అభియోగాన్ని ఎదుర్కొంటున్న ముంబాయికి చెందిన ఎలైడ్ కంప్యూటర్స్ సంస్థలో శిరీష్ చంద్రకాంత్‌షా కీ అడ్మినిస్ట్రేటర్‌గా ఉన్నారు. స్కిల్ స్కామ్‌లో 13వ నిందితుడిగా శిరీష్ ఉన్నారు.ఆయన అప్రూవర్‌గా మారతారని సీఐడీ చెబుతుంది .ఆయనను నుంచి వాంగ్మూలాన్ని స్వీకరించాలని సీఐడీ విజయవాడ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ఏసీబీకోర్టు మార్చి1వ తేదీకి విచారణను వాయిదావేసింది.ఈ కేసులో రెండో నిందితుడుగా ఉన్న స్కిల్ సంస్థ మాజీ డైరెక్టర్ విశ్రాంత ఐఏఎస్ కె.లక్ష్మీనారాయణ వేసిన పిటిషన్‌ను ఏసీబీకోర్టు నేడు విచారించి వాయిదా వేసింది.

# 'వికసిత్ భారత్' దిశగా అడుగులు

## 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలబెడదాం

### జగ్గయ్యపేటలో 150 అడుగుల ఎత్తు జాతీయ జెండా ఎగురవేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** వికసిత్ భారత్ సంకల్పసిద్ధి దిశగా అడుగులు వేద్దాం అంటూ ఆ ంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషిచెయ్యాలంటూ, జగ్గయ్యపేటలో చారిత్రాత్మక ఔన్నత్యానికి ప్రతీకగా 150 అడుగుల ఎత్తులో రెపరెపలాడుతున్న జాతీయ జెండా ఇక నుండి స్ఫూర్తిని అందిస్తుందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం నుండి కోదాడకు పోవు రహదారిలో విష్ణుప్రియ నగర్ వద్ద ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ, టిటిడి పాలకవర్గ సభ్యులు సామినేని ఉదయభాను సంకల్పంతో 150 అడుగుల ఎత్తుతో ఏర్పాటుచేసిన భారీ జాతీయ జెండాను శుక్రవారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆవిష్కరించారు. రాష్ట్ర గవర్నర్‌తో ఒక జాతీయ కార్యక్రమాన్ని జగ్గయ్యపేటలో నిర్వహించటం ఇదే ప్రథమం కాగా భారీ జాతీయజెండా ఆవిష్కరణ చారిత్రక వైశిష్ట్యాన్ని సంతరించుకుంది. కార్యక్రమాన్ని ఆద్యంతం ప్రభుత్వవిప్ ఉదయభాను, జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ఆదర్శవంతంగా నిర్వహించి సభను శోభాయమానం చేశారు. విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని), ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, యువనేత సామినేని వెంకట కృష్ణప్రసాద్, వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, మాజీ కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, కౌన్సిలర్ గింజుపల్లి


జగ్గయ్యపేటలోని తిరంగపార్కులో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు.

వెంకట్రామయ్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు. సభలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తూ 150 అడుగుల ఎత్తులో జాతీయ పతాకాన్ని ఏర్పాటుచేసేందుకు ఎంఎల్ఏ ఉదయభాను విశేషమైన కృషిచేశారని ప్రత్యేకంగా అభినందించారు. జాతీయపతాక రూపకర్త పింగళి వెంకయ్య సేవలు చిర స్మరణీయమని, దేశప్రజల గుండెల్లో ఆయన నిలిచిపోతారని అన్నారు. దేశంలో 418అడుగుల అతి ఎత్తులో అటారి-వాఘ సరిహద్దు >>2

# మెగా డిఎస్సీ, జాబ్ క్యాలెండర్ ఏదీ?

## నిరుద్యోగులను వంచించిన సర్కార్

### ప్రభుత్వానికి అర్థమయ్యేలా చెబుతాం: పవన్

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** పాదయాత్రలో అడిగినవాళ్లకి, అడగనివాళ్లకి హామీలు గుప్పించిన జగన్‌రెడ్డి పాలనలోకి వచ్చాక, అన్నివర్గాలను క్షోభకు గురిచేశారని, భవిష్యత్‌పై ఎన్నో ఆశలుపెంచుకున్న యువతను వంచించారని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ అన్నారు. 23వేల ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీచేస్తూ మెగా డిఎస్సీ ప్రకటిస్తామని చెప్పారని, ఇపుడు సిఎం సలహాదారులే అసలు డిఎస్సీ ఎందుకో చెప్పండి అని దబాయించటం వైకాపా మోసాన్ని వెల్లడిస్తోందని పేర్కొన్నారు. డిఎస్సీకి సిద్ధమవుతున్న అభ్యర్థులు, గ్రూప్ 2 ఉద్యోగార్థుల ఆందోళనలు, వారు పార్టీకి అందించిన విజ్ఞాపనలను పవన్ కల్యాణ్ దృష్టికి నాయకులు శుక్రవారం సాయంత్రం తీసుకొచ్చారు.. గ్రూప్2 పరీక్షను ఈనెల 25న నిర్వహిస్తామని చెప్పారని, అదేరోజు బ్యాంకు పీఓ ఉద్యోగాలకు మెయిన్స్ ఉందని, ఏమాత్రం ప్రణాళిక లేకుండా ఏపీపీఎస్సీ షెడ్యూల్ ఇవ్వడటంపై నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారని నాయకులు తెలిపారు.. ఈ అంశాలపై పవన్‌కళ్యాణ్ స్పందిస్తూ కృష్ణాజిల్లా పర్యటనలో భాగంగా అవనిగడ్డ వెళ్లినపుడు డిఎస్సీకి సిద్ధం అవుతున్న యువకుల ఆవేదన తెలుసుకున్నానని, అలాగే పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు సన్నద్ధమైన వాళ్లూ , ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు.



ఆ ఉద్యోగాలకు ప్రకటన వచ్చి ఏడాది దాటినా ఇప్పటికీ నియామకాలు చేయలేదన్నారు.. నిరుద్యోగుల ఆందోళనను గుర్తించే మనసు ఈ పాలకు లేదన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామన్నారని, ఈ హామీని కూడ గాలికొదిలేశారన్నారు. ఏరుదాటి తెప్ప తగలేసిన ఈ పాలకులకు నిరుద్యోగుల ఆందోళన ఎలా ఉందో మన పార్టీ తరపున తెలియజేద్దామన్నారు.. భవిష్యత్‌పై ఎన్నో ఆశలు పెంచుకున్న యువతకు జనసేనపార్టీ భరోసా ఇస్తుందన్నారు. త్వరలో విడుదల చేసే ఉమ్మడి మేనిఫెస్టో వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఉంటుందని పవన్ పేర్కొన్నారు.


శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాణికం ఠాగూర్

# అధికారంలోకి వస్తాం

## ప్రణాళికలు రూపొందిస్తున్నాం

### రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణికం ఠాగూర్

**అనంతపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రణాళికలు వేస్తున్నాం అని ఏపి కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్యం ఠాగూర్ వెల్లడించారు. ఇక్కడ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి,కర్ణాటక సీఎం సిద్ద రామయ్య తదిత >>2


# నేడే సమాచార ఉపగ్రహ ప్రయోగం

## 'షార్'లో ఏర్పాట్లు పూర్తి

### ముహూర్తం సాయంత్రం 5.35 గంటలకు

### నిర్ణీత కక్ష్యకు చేరితే డిజిటల్ ఇంటర్నెట్ రంగాలకు ఎంతో మేలు

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో శాస్త్రవేత్తలు మరో అత్యంత కీలకమైన ఉపయో గాత్మకమైన ఉపగ్రహాన్ని శనివారం ప్రయోగిస్తున్నారు. శ్రీహరికోట లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ద్వారా ఇన్‌శాట్ 3డిఎస్ పేరుతో సమాచార సేవలకు ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి



ఇస్రో ప్రయోగిస్తున్న ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం

ప్రవేశపెట్టేందుకు సిద్ధమయ్యారు. 2274 కిలోల బరువు ఉన్న కనీసం పదేళ్ల పాటు దేశానికి సేవలు అందిస్తుందని అనుకుంటున్న ఇన్‌శాట్ 3డిఎస్ బహుళ ప్రయోజనాల కోసం రూపొందించబడింది. ఇప్పటికే భారత్ ఎన్నో ఇన్‌శాట్ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చి ఉంది. అయితే వాటిలో కొన్ని కాలం తీరాయి. మరికొన్ని ఉపగ్రహాలు విజయవంతంగా కక్ష్యకు చేరలేకపోయాయి. గతంలో భారీ ఉపగ్రహం ఇన్‌శాట్ 3డిని అనుకున్న కక్ష్యలోకి చేర్చలేకపోయిన శాస్త్రవేత్తలు ప్రస్తుతం ఇన్‌శాట్ 3డిఎస్ పేరుతో సరికొత్తగా శాటిలైట్‌ను రూపొందించి ప్రయోగిస్తున్నారు. ఈ ఉపగ్రహ నిర్మాణం కూడా కొత్త డిజైన్‌తో రూపొందించారు. జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (జిఎస్ఎల్‌వి) సిరీస్‌లో ఇప్పటికి 15 రాకెట్లను శ్రీహరికోట నుంచి ప్రయోగించి ఉన్నారు. రెండు వేల కిలోలకు పైగా ఉపగ్రహాలను అలవోకగా అంతరిక్షంలోకి చేర్చగలిగే సామర్థ్యం కలిగిన ఈ తరహా రాకెట్లలో కొన్ని ఫెయిల్యూర్స్ ఉన్నాయి. అయితే ఇటీవల జిఎస్ఎల్‌వి ప్రయోగాలు కూడా మన సాంకేతిక పరిజ్ఞానంతోనే రూపొందించబడి విజయవంతమయ్యాయి. ప్రస్తుతం 10వసారి పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రాకెట్‌లోని మూడవ కీలకదశ అయిన క్రయోజనిక్ ఇంజన్‌ను రూపొందించుకొని శాస్త్రవేత్తలు 16వ జిఎస్ఎల్‌వి ప్రయోగానికి సిద్ధమయ్యారు. ఈ రాకెట్ మూడు దశలతో నిర్మితం కాగా, >>2

# 26 నుంచి కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం

## అగ్రనేతలు ఖర్గే, ప్రియాంక రాక

**అనంతపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురంలో శుక్రవారం రాయలసీమలోని 8 జిల్లాల కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల, పార్టీ నాయకులతో కాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై, ఈ నెల 26వ తేది అనంతపురంలో జరగబోయే సభను విజయవంతం గురించి ప్రత్యేక సమావేశం కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. అనంతపురం శివారులోని ఒకకళ్యాణ మండపంలో జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ >>2



శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన 'లక్ష్య' సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ తదితరులు

# అధికారంలోకి వస్తాం

>> రలు వస్తారన్నారు. అనంతపురంలో శుక్రవారం రాయలసీమలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల పార్టీ నాయకులతో రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ప్రత్యేక సమావేశం కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు ఎన్.రఘువీరారెడ్డి, డాక్టర్ శైలజానాథ్, తులసిరెడ్డి, రాజు, జంగా గౌతం, శంకర్, దాదా గాంధీ, కెటి శ్రీధర్, ప్రతాప్‌రెడ్డి, కోటా సత్యం, సుధా కర్ తదితరులు రాయలసీమలోని 8 జిల్లాల కాంగ్రెస్ నాయకులు నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆంధ్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మాణిక్యం ఠాగూర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఏ నిర్ణకుల పేర్లో గా ఉంది అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశాఖపట్నం జరిగే కాంగ్రెస్ సభకి వస్తున్నారని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో జరిగే ఎన్నికల ప్రచారంలో తెలంగాణ సీఎంతో పాటు కర్ణాటక కాంగ్రెస్ ముఖ్యమంత్రి సిద్దరామయ్య కూడా పాల్గొంటారని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకా గాంధీ కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఏపిలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం పని చేస్తారన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు రాహుల్ గాంధీ ఏపికి ప్రత్యేక హోదాకు కట్టుబడి ఉన్నారు అని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఏపి ప్రయోజనాలను బిజెపి దగ్గర తాకట్టుపెట్టారని మాణిక్యం ఠాగూర్ విమర్శించారు. మా అజెండా చాలా క్లియర్‌గా ఉంది, రాబోయే ఎన్నికల్లో ఆంధ్రా లో కూడా తప్పకుండా గెలుస్తాం అని ఆయన జోస్యం చెప్పారు.

**26న అనంతపురం నుంచి ఎన్నికల ప్రచారం : రఘువీరారెడ్డి**

విలేకరుల సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, సిడబ్ల్యూసీ మెంబర్ రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 26న ఏఐసిసి అధ్యక్షులు ఖర్గేతో ఎన్నికల శంఖారావం అనంతపురం జిల్లా నుంచి ప్రారంభిస్తామన్నారు. ఈ సభకు పెద్ద ఎత్తున పెద్ద కాంగ్రెస్ అభిమానులు సమీకరించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తాం అన్నారు. 26వ తేదిన ఖర్గే, షర్మిల, మాణిక్యం ఠాగూర్‌లతో కలసి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తామన్నారు. దురదృష్టం కొద్ది ప్రాంతీయ పార్టీలు మూడు ఏపిని నాశనం చేశా రన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున మేనిఫెస్టో తయారవుతోంది. పోలవరం, రాజధాని, ప్రత్యేక హోదా ఇవ్వన్ని మేనిఫెస్టోలో ఉంటాయని చెప్పారు. ఏ నిర్ణయం పొత్తు పెట్టుకోవాలి అనే విషయం కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమితో వచ్చే అందరితో మాట్లాడతాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ చనిపోయింది అన్న పెద్దిరెడ్డి వ్యాఖ్యలపై రఘువీరారెడ్డి ఫైర్ అయ్యారు. ఖూనీలు చేసే వారు కూడా మా గురించి మాట్లా డితే ఎలా అని మాజీ మంత్రి రఘువీరారెడ్డి తెలిపారు. బీజేపీ మా పార్టీ ఖాతాలు ఫ్రీజ్ చేయడం చూస్తే మమ్మలని చూస్తే ఎంత భయంగా ఉందో అర్థం అవుతుంది. కాంగ్రెస్ పార్టీ ఖాతాలో ఉన్న డబ్బు లు అంత ప్రజల దగ్గర నుంచి సేకరించిన విరాళాలు తీసుకున్నది అని ఆయన వ్యాఖ్యానించారు.

## రాష్ట్ర ఓబిసి చైర్మన్‌గా రంగనాథ్ నియామకం

>> స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని ఓబిసిల సమస్యలపై వాటి పరిష్కార దిశగా శ్రమించాలని రంగనాథ్‌కు సూచనలు చేశారు. రాష్ట్ర ఓబిసి అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన రంగనాథ్ మాట్లాడుతూ తప్పకుండా ఆంధ్రప్రదేశ్‌లో ఓబిసిలు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బలోపేతం అయ్యే విధంగా పని చేస్తామని అన్నారు.

# నాణ్యమైన విద్య మనహక్కు

>> తనకు కావాల్సిన వర్టికల్స్ చదువుకునే వీలు కలుగు తుంది.విదేశాలకు వెళ్ళి అక్కడి మేటి కాలే జీల్లో చదువుకోలని ఎంతో మంది విద్యార్థులు హార్వర్డ్,ఎంఐటీ, ఆక్స్‌ఫర్డ్,కేంబ్రిడ్జి, యునిబర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రపంచ ప్రసిద్ధి చెందిన విశ్వవిద్యాలయాలు రూపొందించిన కోర్సులను సులభంగా నేర్చుకునే వెసులుబాటు,ఆ విశ్వవిద్యాలయం వారే ఆ సబ్జెక్టులకు ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు ఇస్తారు.ఆ క్రెడిట్స్ మన కరిక్యులమ్లో భాగమవుతాయి.తద్వారా మన పిల్లలు గ్లోబల్ స్టూడెంట్‌గా ఎదుగుతారు. వచ్చే పదేళ్లలో టెన్త్ విద్యార్థి ఐబీ విద్యాబోధన అందించే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.ఐబీ వాళ్ళతో ఎంవోయూ చేసుకున్నామన్నారు. వచ్చే విద్యాసం వత్సరం టీచర్లకు సామర్థ్యాన్ని పెంచడంపై దృష్టిపెట్టామన్నారు.ఆరో తరగతి నుంచి ప్రతి తరగతి గదిని డిజిటలైజేషన్ చేస్తున్నామన్నారు.ట్యాబ్స్ ఇచ్చి పిల్లలకు చదువులు సులభంగా అర్థమయ్యేలా చేస్తున్నామన్నారు.బైజూస్ కంటెంట్‌తో అనుసంధానం చేసామన్నారు.ఈ ప్రయాణం,ఇక్కడితో ఆగిపోబోదన్నారు. అత్యున్నత విద్యలో కూడా ఇలాంటి అడుగులు వేయాల్సిన అవసరాన్ని భావించి దానిపై దృష్టిపెట్టామన్నారు.ఈ ఐదేళ్లలో కూడా హయ్యర్ ఎడ్యుకేషన్‌పై పెట్టిన ధ్యాస ఇక ముందు ఎవ్వరు కూడా పెట్టలేరు.పేదరికం పిల్లల చదువులకు అడ్డు రాకూడదన్నారు.దీని కోసం పూర్తి ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇచ్చామన్నారు.ప్రతి ఏటా జూన్- జూలై,అలాగే విద్యాసంవత్సరం చివర్లో కూడా వసతి దీవెనను అందిస్తున్నామన్నారు.ఉద్యోగాల సాధనే ధ్యేయంగా పాఠ్య ప్రణాళిక తీసుకుని వచ్చామన్నారు.డిగ్రీలో కూడా బైలింగువల్ టెక్స్ట్‌బుక్స్‌తీసుకుని వచ్చామన్నారు.డిజిటల్ విద్యలో భాగంగా డిగ్రీలో కూడా బైలింగువల్ పాఠ్యపుస్తకాలు,400లకు పైగా ద్విభాషా పాడ్ క్యాస్ట్‌లు తీసుకుని వచ్చామన్నారు.రాష్ట్రంలోని 18 యూనివర్శిటీల్లో ఖాళీగా ఉన్న 3295 పోస్టుల భర్తీ చేయడానికి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ఇప్పటికే కోర్టు కేసులు అధిగమించి,నియామక ప్రక్రియ వేగంగా ముందుకు సాగుతోందన్నారు.2019 నాటికి 257 ఉన్నత విద్యాసంస్థలు మాత్రమే నాక్ గుర్తింపు పొందగా,ఈ రోజు రాష్ట్రంలో నాక్ గుర్తింపు పొందిన విద్యాసంస్థలు 437 ఉన్నాయ న్నారు.,ఎడెక్స్‌తో ఒప్పందంతో దాదాపు 2వేలకు పైగా కోర్సులు మన పాఠ్యప్రణాళికలో వర్టికల్స్‌కింద మన పిల్లలకు అందుబాటులోకి వస్తున్నాయన్నారు.ఎంఐటీ,ఎల్ఎస్ఈ, హార్వర్డ్ ఇంకా ప్రఖ్యాత కాలేజీల కోర్సులుకూడా దీని ద్వారా నేర్చుకొనేవచ్చునన్నారు.క్రెడిట్స్ మన పాఠ్య ప్రణాళికలో భాగం అవుతాయన్నారు.మన దగ్గర అందుబాటులో లేని కోర్సులు కూడా నేర్చుకునే అవకాశం ఉంటుంది.అత్యుత్తమ విశ్వ విద్యాలయాల నుంచి సర్టిఫికెట్లు ఉండడం వల్ల ఉద్యోగం సాధన మరింత సులభతరం అవుతుందన్నారు. మన పిల్లలకు ఇవ్వగలిగిన ఆస్తి విద్య మాత్రమే అన్నారు.నాణ్యమైన విద్య వారికి అందించగలిగితే పేదరికం నుంచి బయటపడతారన్నారు.మంచి కంపెనీల్లో ఉద్యోగాలు లభిస్తాయన్నారు.టాప్-50ర్యాంకింగ్స్‌లో ఉన్న 320 కాలేజీల్లో సీట్లు వస్తే, రూ.1,25లక్ష వరకు కూడా ప్రభుత్వమే చెల్లిస్తోందన్నారు, విద్యామంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఆన్‌లైన్‌కోర్సులను ఇప్పుడు తమ ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో తీసుకుని రావడం ద్వారా పేద విద్యార్థులకు ప్రపంచస్థాయిలో గుర్తింపు లభిస్తోందన్నారు.ఇప్పటికే మన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అంత ర్జాతీయ స్థాయిలో గుర్తింపును అందుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా సీఎం జగన్ ఎడెక్స్ ఆన్‌లైన్ క్లాసులను ప్రారంభించారు.తన వద్దకు ఈ సందర్భంగా వచ్చిన విద్యార్థినీ,విద్యార్థులను రాష్ట్రంలో అందుబాటులోకి వచ్చిన నూతన విద్యావిధానం గురించి ప్రశ్నించారు.వర్చువల్‌గా వివిధ జిల్లా కలెక్టరేట్ల నుంచి ఆయన విద్యార్థుల అభిప్రాయాలను తీసుకున్నారు.

## నేడే సమాచార ఉపగ్రహ ప్రయోగం

>> అందులో మొదటిది ఘన ఇంధనం, రెండవది ద్రవఇంధనం, మూడవది క్రయోజనిక్ ఇంధనం కావడం విశేషం. ఈ రాకెట్‌తో కేవలం ఒకే ఒక్క ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని జియో ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి చేరుస్తున్నారు. భూమికి 170 కిలోమీటర్లు తక్కువ దూరం, భూమికి 36,647 కిలోమీటర్ల ఎక్కువదూరం దీర్ఘ వృత్తా కార కక్ష్యలోకి చేరిన తర్వాత ఈ ఉపగ్రహాన్ని భూకేంద్రాల నుంచి నియంత్రించి నిర్దేశ కక్ష్యకు చేరుస్తారు. రాకెట్ ప్రయోగం జరిగిన తర్వాత 1123 నిమిషాలకు ఇన్‌శాట్ 3డిఎస్ కక్ష్యలో ప్రవేశిస్తుంది. **షార్‌లో మొదలైన కౌంట్‌డౌన్:** శ్రీహరికోటలో జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ప్రయోగానికి సంబంధించి శుక్రవారం మధ్యాహ్నం 2.05గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించారు. కేవ లం రెండవ దశలో ఇంధనాన్ని సమకూర్చడం, సాంకేతిక వ్యవస్థలను పరిశీలించుకోవడం ఈ కౌంట్‌డౌన్ ప్రక్రియలో నిర్వహిస్తున్నారు. పదిహేడున్నర గంటల కౌంట్‌డౌన్ తర్వాత శనివారం సాయంత్రం 5.35 గంటలకు శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ నింగికి ఎగరనుంది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఇప్పటికే షార్‌ను చేరుకొని ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.



శుక్రవారం యాగంలో పాల్గొన్న చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు

## చంద్రబాబు నివాసంలో రాజశ్యామల యాగం

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నివా సంలో శుక్రవారం రాజశ్యామల యాగం చేపట్టారు. మూడు రోజుల పాటు ఈ యాగం జరగనుంది.. ఇందులో భాగంగాతొలిరోజున జరిగిన పూజా కార్యక్రమాలు , యాగ క్రతువులో చంద్రబాబునాయుడు, భువనేశ్వరి దంపతులు పాల్గొన్నారు. 50 మంది రిత్విజులు యాగ నిర్వహణలో పాల్గొన్నారు. రాజ శ్యామల యాగంలో భాగంగా మూడు రోజులపాటు పలురకాల పూజలు, క్రతువులు నిర్వహిం చనున్నారు. ఆదివారం పూర్ణాహుతితో యాగం ముగియనుంది.

## 'వికసిత్ భారత్' దిశగా అడుగులు

>> వద్ద జాతీయ పతాకం ఉన్నదన్నారు. 75 ఏండ్ల స్వాతంత్య్ర సంబరాలను పురస్కరించుకుని నిర్వహించిన ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించుకోవటం జరిగిందన్నారు. ప్రజల్లో దేశభక్తి భావాలను పాదుకొల్పేందుకు హర్ ఘర్ తిరంగా నిర్వహించారన్నారు. గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడి వికసిత్ భారత్ సంకల్పసిద్ది దిశగా దేశ ప్రజలకు పిలుపునిచ్చారని, 2047 నాటికి భారత్‌ను అభివృద్ది చెందిన దేశంగా నిలిపి బృహత్ కార్యక్ర మంలో ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వవిప్ ఉదయభాను ప్రసంగిస్తూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా మనకు స్వేచ్ఛాస్వాతంత్య్రాలు లభించాయన్నారు. ఆంధ్రప్రదేశ్ గేట్‌వే గావున్న జగ్గయ్యపేటలో ఈకార్యక్రమం నిర్వహించుకోవటం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఘన చరిత్ర కలిగిన జగ్గయ్యపేటను అన్ని విధాలుగా మరింత అభివృద్ది చేసేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామన్నారు. ఇక నుండి జాతీయ జెండా ప్రాంతాన్ని తిరంగ్ పార్కుగా నామకరణం చేస్తున్నట్లు ఉదయభాను ప్రకటించారు. ఎంపి కేశినేని శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుజాతి గర్వపడేలా ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించుకోవటం ఆనందాన్ని కలిగిస్తుందని, ఇందుకు విప్ ఉదయభానును అభినందిస్తున్నానన్నారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా పేరుపొందిన గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించుకోవటం, ప్రభుత్వవిప్ ఉదయభాను చేపట్టిన చారిత్రాత్మక విశేషమన్నారు. జగ్గయ్యపేట బొడ్డుస్తంభం వద్ద పురాతన మ్యూజియంను ఏర్పాటు చేసేందుకు సహకరించాలని కోరుతూ గవర్నర్‌కు సభలో వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో ఈరోజు చాలా గొప్పరోజని కొనియాడారు. కాగా సభలో జాతీయపతాక సృష్టికర్త పింగళి వెంకయ్య మనుమడు జెవిఎన్ నరసింహం దంపతులను విప్ ఉదయభాను గవర్నర్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.

అలాగే జగ్గయ్యపేట అభివృద్దిలో సిఎస్ఆర్ నిధులు అందిస్తున్న కెసిపి, అల్ట్రాటెక్, రాంకో, కోహినూర్ లైఫ్ సైన్సెస్ తదితర కంపెనీల ప్రతినిధులను ఉదయభాను ఘనం గా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత గవర్నర్ దంపతులను పూర్ణకుంభంతో ఉదయభాను-విమలాభాను దంపతులు స్వాగతం పలికారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:16/02/24

DAY - SINGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 115798
2nd Prize Rs.7000/- 77141
3rd Prize Rs.3500/-
04903 05558 11369 12167 41619
43088 52175 75023 83521 94308
4th Prize Rs.200/-
0429 0442 0831 0854 3699 3953 8415
8436 8770 9377
5th Prize Rs.100/-
1672 4328 4512 5159 6664 7179 7566
8087 8203 8476
6th Prize Rs.50/-
0101 1723 3442 5207 6553 8082 9207
0122 1783 3580 5220 6620 8086 9216
0124 1990 3528 5241 6734 8259 9313
0211 2172 3684 5245 6872 8309 9480
0237 2275 3974 5334 6915 8407 9453
0408 2330 4115 5375 6926 8514 9469
0707 2460 4273 5384 7160 8569 9582
0771 2562 4814 5446 7211 8605 9596
0869 2634 4858 5539 7259 8679 9721
0991 2739 4888 5761 7297 8749 9857
1033 2750 4947 5846 7714 8751
1213 3079 4985 5989 7736 8794
1306 3163 5121 6153 7898 8802
1398 3177 5143 6251 7935 8906
1567 3256 5187 6321 8016 9041

DAY - KUIL SERIES Dr No:226
1st Prize Rs.100000/- 817331
2nd Prize Rs.7000/- 44470
3rd Prize Rs.3500/-
05622 15558 16810 30051 57737
63504 84958 86846 91639 99134
4th Prize Rs.200/-
0091 0750 1316 1801 4637 5634 7119
7674 8672 9338
5th Prize Rs.100/-
2475 2973 3218 4051 4720 5229 5374
6591 7085 7890
6th Prize Rs.50/-
0019 1331 2758 3984 5547 7333 8208
0068 1396 2786 4198 5592 7363 8260
0097 1465 2812 4243 5649 7462 8610
0340 1582 3018 4245 5829 7535 8914
0344 1606 3083 4463 5904 7612 8968
0396 1676 3312 4527 6043 7683 9152
0435 1902 3376 4582 6358 7757 9165
0638 1927 3418 4590 6694 7780 9260
0704 1933 3427 5106 6924 7901 9344
0855 1943 3453 5115 6986 7905 9688
0878 1995 3560 5156 6995 7981
0976 1997 3588 5189 7032 8001
0992 2161 3672 5192 7147 8083
1053 2238 3722 5459 7176 8034
1227 2351 3841 5497 7277 8284

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:16/02/24

DAY - ROSA SERIES Dr No:226
1st Prize Rs.100000/- 486202
2nd Prize Rs.7000/- 46098
3rd Prize Rs.3500/-
03087 15779 17700 23235 33283
56089 56090 58779 78505 85528
4th Prize Rs.200/-
1294 2343 2671 2839 3851 4578 5604
8227 8877 9168
5th Prize Rs.100/-
1214 2178 2287 3350 4029 6162 6252
7081 9698 9965
6th Prize Rs.50/-
0136 1599 3330 4336 6334 7727 9316
0176 1626 3349 4379 6397 7744 9332
0205 2042 3436 4438 6408 8044 9362
0501 2165 3508 4523 6568 8306 9455
0706 2253 3653 4538 6611 8383 9534
0750 2282 3794 4654 6743 8434 9782
0812 2352 3806 4739 6746 8609 9808
0834 2385 3854 4770 6751 8790 9820
0998 2466 3900 4834 6757 8812 9882
1015 2574 3995 5096 6786 8860 9969
1102 2635 4005 5208 7055 8932
1113 2741 4079 5243 7078 9079
1221 2948 4088 5511 7104 9151
1245 3158 4218 5513 7635 9213
1390 3292 4323 6082 7668 9239

DAY - DEAR SERIES Dr No:226
1st Prize Rs.100000/- 354100
2nd Prize Rs.7000/- 75337
3rd Prize Rs.3500/-
03029 13178 15291 23940 29172
38005 77836 78533 88410 94675
4th Prize Rs.200/-
2275 2786 3888 5224 5983 6050 6835
7822 8176 8555
5th Prize Rs.100/-
0412 0664 1752 2395 3182 3669 4164
5852 6186 6208
6th Prize Rs.50/-
0004 1380 2701 4771 6887 7935 9383
0037 1503 2779 4855 7133 7989 9399
0346 1673 2914 4866 7181 8393 9478
0367 1692 3195 4993 7189 8399 9581
0429 1809 3626 5172 7223 8427 9527
0552 1855 3707 5258 7241 8535 9632
0564 1914 3902 5552 7304 8880 9689
0897 2029 3931 5603 7333 8931 9856
0906 2137 4353 5832 7378 9067 9933
0932 2142 4390 5966 7397 9088 9995
1062 2230 4447 6068 7546 9124
1094 2375 4454 6395 7727 9158
1203 2413 4547 6419 7773 9285
1216 2534 4575 6671 7799 9331
1274 2683 4578 6693 7899 9357

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:16/02/24

DAY - THANGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 263290
2nd Prize Rs.7000/- 88185
3rd Prize Rs.3500/-
06695 17334 18568 21915 42425
44177 78274 79235 86644 98955
4th Prize Rs.200/-
0013 1793 3059 3242 3450 3848 6517
6743 9687 9904
5th Prize Rs.100/-
1965 2729 3089 3120 4415 4643 4812
5209 7550 9196
6th Prize Rs.50/-
0116 1980 3392 4905 6782 7716 9354
0124 2012 3502 5028 6965 7792 9405
0155 2115 3667 5150 7041 8144 9614
0525 2161 3698 5471 7176 8472 9638
0843 2183 3776 5704 7197 8556 9838
0876 2184 3823 5911 7214 8727 9860
0976 2249 4063 6002 7237 8743 9915
1352 2326 4192 6274 7423 8781 9923
1370 2385 4226 6337 7428 8871 9978
1563 2462 4288 6357 7440 8898 9982
1705 2500 4353 6461 7457 8952
1808 2558 4644 6511 7475 9012
1819 2670 4686 6531 7539 9078
1903 2730 4732 6628 7564 9128
1944 3049 4772 6630 7642 9217

DAY - VAIRAM SERIES Dr No:85
1st Prize Rs.50000/- 638675
2nd Prize Rs.7000/- 54827
3rd Prize Rs.3500/-
07497 30570 31930 40421 57221
58361 60932 67129 84975 97424
4th Prize Rs.200/-
0472 1988 3732 4774 4835 4896 6715
7231 8604 9525
5th Prize Rs.100/-
1766 2226 3309 5295 7596 8340 8759
9176 9275 9297
6th Prize Rs.50/-
0041 1396 3561 4672 6494 8140 9431
0172 1415 3616 4701 6646 8267 9516
0213 1618 3668 4730 6734 8465 9536
0347 1621 3728 4760 6794 8469 9549
0359 1645 3748 4825 6808 8575 9723
0403 1646 3970 4910 6831 8739 9768
0448 1676 4044 4964 6937 8852 9790
0462 1873 4054 5309 7233 8917 9808
0576 2188 4099 5390 7390 8972 9946
0614 2321 4226 5452 7537 9023 9976
0649 2941 4245 5610 7592 9026
0825 3481 4249 5739 7770 9042
0933 3486 4367 5745 7774 9100
0964 3544 4397 5857 7787 9205
1267 3556 4591 6198 8094 9401

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:16/02/24

DAY - NALLANERAM SERIES Dr No:226
1st Prize Rs.50000/- 946868
2nd Prize Rs.7000/- 38134
3rd Prize Rs.3500/-
00301 09849 12441 30265 31101
31597 38522 71341 76815 88560
4th Prize Rs.200/-
0064 2105 2573 2877 4859 4897 5493
8846 9248 9865
5th Prize Rs.100/-
1605 2540 2681 3904 4663 5865 6157
7160 9865 9986
6th Prize Rs.50/-
0057 2124 3366 4700 6289 7381 8673
0500 2241 3548 4739 6305 7412 8825
0598 2337 3762 4801 6321 7736 9024
0634 2342 3795 4918 6438 7852 9088
0777 2410 3816 5059 6509 7907 9401
0858 2477 3829 5138 6534 7971 9703
1133 2494 3849 5529 6671 7993 9739
1310 2772 3925 5667 6864 8188 9940
1451 2825 3971 5763 6897 8201 9955
1494 2848 4072 5780 6904 8269 9969
1692 2888 4103 5926 7171 8296
1709 2955 4134 5954 7189 8319
1797 3272 4224 6035 7213 8416
1938 3276 4441 6127 7264 8579
2093 3297 4599 6139 7376 8672

DAY - MANI SERIES Dr No:85
1st Prize Rs.50000/- 795697
2nd Prize Rs.7000/- 97572
3rd Prize Rs.3500/-
11353 33890 38945 44774 46538
59287 88009 80157 90840 99072
4th Prize Rs.200/-
0220 1781 1827 3851 4125 5589 6115
7787 8288 9365
5th Prize Rs.100/-
0490 0881 1764 2072 2698 3764 4873
4875 6559 9790
6th Prize Rs.50/-
0045 1840 3628 4765 5939 7602 9081
0139 1861 3724 4834 5989 7606 9123
0159 1903 3736 4903 6140 7609 9184
0343 1930 3791 4963 6191 7611 9238
0457 2175 3835 5155 6300 7653 9474
0476 2343 4010 5167 6387 7781 9477
0543 2352 4065 5261 6400 8059 9655
0775 2680 4098 5384 6502 8428 9684
0878 2770 4223 5398 6689 8468 9771
0961 2796 4367 5444 6860 8555 9827
1018 2852 4373 5496 7185 8606
1447 2876 4544 5692 7227 8743
1462 3057 4637 5731 7403 8789
1524 3245 4675 5877 7406 9036
1526 3293 4720 5869 7411 9066

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:16/02/24

DAY - KUMARAN SERIES Dr No:226
1st Prize Rs.50000/- 528476
2nd Prize Rs.7000/- 63817
3rd Prize Rs.3500/-
11253 40471 43141 44187 46071
46248 56286 68009 75954 96717
4th Prize Rs.200/-
0906 1764 2056 3139 4900 5154 5463
5828 9356 9423
5th Prize Rs.100/-
0666 0988 2073 3261 5048 6115 6281
7711 7955 8185
6th Prize Rs.50/-
0155 1660 3354 4837 5709 7612 9106
0165 1724 3395 4909 5856 7693 9279
0225 1944 3433 4923 5872 7836 9283
0379 2034 3521 4945 6125 7886 9297
0582 2204 3704 4984 6695 7959 9382
0705 2363 3898 4998 6723 7979 9493
0805 2405 3924 5034 6814 8016 9652
0824 2414 4043 5062 6874 8199 9711
0943 2451 4055 5103 7137 8268 9776
0973 2593 4113 5116 7177 8386 9892
1264 2606 4216 5448 7308 8488
1357 2635 4221 5526 7467 8706
1406 2856 4260 5577 7488 8719
1415 3134 4268 5636 7530 8784
1491 3253 4794 5638 7562 8992

DAY - VISHNU SERIES Dr No:226
1st Prize Rs.50000/- 842526
2nd Prize Rs.7000/- 76714
3rd Prize Rs.3500/-
10912 27654 35782 36944 55032
59582 76703 80037 81659 92315
4th Prize Rs.200/-
1148 1422 1450 3549 4026 4096 4775
5585 6338 8984
5th Prize Rs.100/-
1532 2205 3467 3498 4101 4593 5287
7370 8746 9872
6th Prize Rs.50/-
0158 2547 3867 5191 6840 7825 9263
0226 2549 3937 5240 6859 8009 9347
0303 2600 4012 5412 6998 8212 9585
0661 2671 4042 5647 7021 8298 9598
1001 2698 4189 5853 7139 8339 9692
1070 2950 4531 5961 7148 8379 9705
1222 2969 4538 6208 7232 8469 9712
1269 3081 4556 6291 7246 8472 9741
1348 3151 4597 6292 7385 8484 9840
1428 3247 4633 6381 7471 8602 9977
1688 3334 4662 6491 7527 8876
1901 3445 4671 6666 7533 9008
2181 3566 4793 6784 7570 9036
2380 3659 4887 6793 7787 9052
2383 3844 5056 6836 7922 9129

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:16/02/24

SWARNALAXMI SERIES Dr No:226
1st Prize Rs.50000/- 574308
2nd Prize Rs.7000/- 41463
3rd Prize Rs.3500/-
17354 17908 28589 39354 39736
52454 63207 74879 85442 96936
4th Prize Rs.200/-
0374 0613 2171 4335 5267 7112 8829
8914 9040 9703
5th Prize Rs.100/-
0657 3397 4282 5338 5582 7907 7986
8922 9061 9988
6th Prize Rs.50/-
0060 1604 2884 4859 6267 7484 9895
0075 1732 3217 4920 6282 7528 9171
0087 1745 3361 4947 6379 7686 9179
0142 1780 3398 4987 6533 7699 9202
0215 1948 3514 5030 6599 7709 9565
0512 2053 3543 5035 6633 7753 9596
0692 2180 3644 5140 6794 8247 9646
0859 2192 3783 5142 6945 8408 9860
0992 2333 3808 5193 7202 8531 9960
1118 2347 3858 5225 7242 8602 9981
1272 2358 4129 5251 7250 8696
1440 2494 4402 5793 7339 8885
1482 2651 4422 5854 7347 8953
1524 2692 4701 6119 7441 9046
1543 2798 4826 6249 7452 9063

DAY - LION SERIES Dr No:85
1st Prize Rs.50000/- 638914
2nd Prize Rs.7000/- 73139
3rd Prize Rs.3500/-
16344 27236 38554 49379 49887
51727 62187 73686 84736 95959
4th Prize Rs.200/-
2085 2410 2826 6019 7529 7634 8406
8884 9239 9604
5th Prize Rs.100/-
2212 2722 3181 5360 5642 6505 6828
7899 8895 9052
6th Prize Rs.50/-
0114 1203 2460 4116 5920 7092 8783
0309 1225 2584 4181 6004 7402 8858
0341 1273 2585 4365 6069 7468 9019
0343 1357 2651 4368 6190 7532 9139
0414 1482 2701 4371 6203 7667 9276
0544 1568 2781 4493 6285 7792 9427
0648 1597 2987 4596 6339 7913 9457
0831 1714 3002 4823 6398 7971 9553
0838 1765 3163 4824 6464 7993 9872
0858 1813 3201 5427 6508 8074 9906
0889 1978 3591 5462 6612 8220
1044 1983 3614 5492 6744 8361
1086 2097 3806 5688 6973 8382
1121 2336 3985 5762 6976 8476
1191 2421 3999 5810 6986 8647

# దేశవ్యాప్త గ్రామీణ బంద్ విఫలం

### సరిహద్దులో కొనసాగుతున్న రైతుల నిరసన, రైతు మేలుకోసమే ప్రభుత్వ పథకాలు: మోడీ



పంజాబ్-హర్యానా శంభు సరిహద్దువద్ద వాహాలతో మొహరించిన రైతులు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 16:** తాము పండించిన పంటలకు కనీస గిట్టు బాటు ధర లభించేలా చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని కోరుతూ నిరసన దీక్షలకు దిగిన రైతులు మంత్రుల కమిటీ జరిపిన చర్చలు కూడా విఫలం కావడంతో ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు మళ్లీ నిరసనలకే దిగారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన గ్రామీణ బంద్ ఈరోజు దేశంలో పాక్షికంగానే కనిపించింది. కొన్ని రాష్ట్రాల్లో నామమాత్రంగాకూడా లేదన్న వార్తలం దాయి. రైళ్లు, బస్సులు ఇతరరవాణా వ్యవస్థ యధాతథంగా పనిచేసింది. సంయుక్త కిసాన్ మోర్చా సహా ఈనెల16న రైతుసంఘాలు బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. తమ డిమాండ్లసాధనకు రైతులుచేపట్టిన ర్యాలీలో భాగంగా గ్రామీణ బంద్‌ను నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఈక్రమంలోనే శంభు సరిహద్దు వద్ద నిరసన తెలుపుతున్న 70 ఏళ్ల రైతు శుక్రవారం ఉదయం గుండెపోటుకు గురికావడంతో చికిత్సకోసం సమీప ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూనే ఆ రైతు మృతిచెందాడు. మరోవైపు రోహ్‌తక్ హిస్సార్ జాతీయ రహదారిపై మదీనా టోల్‌ప్లాజా, రోహ్‌తక్ పానిపట్ రహదారిపై మక్రాలీ టోల్‌ప్లాజావైపు రైతులు ర్యాలీగా వెళ్లారు. మధ్యాహ్నం 12 గంటలనుంచి మూడు గంటలవరకూ టోల్‌ప్లాజా కార్యకలాపాలను స్తంభింపచేసేందుకు సిద్ధం అయ్యారు. భారత్ బంద్‌కారణంగా పంజాబ్‌లో బస్సు సర్వీసులురద్దయ్యాయి. దీనితో ప్రయాణీకులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించేంతవరకూ నిరసన ఆగదని రాకేష్ తికాయిత్ వంటి నేతలు ప్రభుత్వానికి అల్టిమేటమ్ ఇచ్చారు. గిట్టుబాటుధర అనేది ఈరోజుకీరోజు తెచ్చేదికాదని, పరిశీలనలో ఉందని చెపుతున్నప్పటికీ రైతులు మాత్రం తమ డిమాండ్లు పరిష్కరించేంతవరకూ ఆందోళన ఆగదని తెగేసి చెప్పారు. కేంద్రమంత్రుల ముగ్గురు కమిటీ రైతు ప్రతినిధులతో హర్యానాలోచర్చలుజరుపుతున్న సంగతి తెలిసిందే. అయితేచర్చల వివరాలు మాత్రం బయటకు వెల్లడికాలేదు.

**రైతులకు మేలుచేసే పథకాలే: పధానిమోడీ**

ఇదిలా ఉంటే శుక్రవారం హర్యాణాలోపర్యటించిన ప్రధానిమోడీ మాట్లాడుతూ రైతులకు మేలుచేసేపథకాలపైనే మా ప్రభుత్వం పనిచేస్తోందని, గతంలో అన్నదాతలకు బ్యాంకులు రుణాలిచ్చేవికావని, కానీ ఇపుడు మేం వారికి గ్యారంటీ ఇచ్చామని మోడీ తెలిపారు. రైతులు ఆందోళన కొనసాగుతున్నవేళ ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఇదిలా ఉంటే రైతులు ఢిల్లీ, పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్ సరిహద్దుల్లోనే తమ నిరసనను కొనసాగిస్తున్నారు. ఎట్టిపరిస్థితుల్లోను ఢిల్లీలోనికి ప్రవేశిస్తామని రైతునేతలు ధీమా వ్యక్తంచేస్తున్నారు.

## 26 నుంచి కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం

>> అగ్రనేతలు ఎన్.రఘువీరారెడ్డి, డాక్టర్ శైలజానాథ్, తులసిరెడ్డి, రాజు, జంగా గౌతం, శంకర్, దాదాగాంధీ, కెటి శ్రీధర్, ప్రతాప్‌రెడ్డి, కోటా సత్యం, సుధాకర్, వాసు తదితరులు పాల్గొన్నారు. రాయలసీమలోని 8 జిల్లాల కాంగ్రెస్ నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. ఈ నెల 26న ఏఐసిసి అధ్యక్షులు ఖర్గేతో ఎన్నికల శంఖారావం అనంతపురం జిల్లా నుంచి ప్రారంభిస్తామన్నారు. ఈ సభకు పెద్ద ఎత్తున పెద్ద కాంగ్రెస్ అభిమామనులు సమీకరించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తాం అన్నారు. 26వ తేదిన జరుగు సభాలో ఖర్గే, షర్మిల, మాణిక్యం ఠాగూర్‌లతో కలసి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తాం అన్నారు. సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలను నేతలను కోరారు.

## నామినేషన్లు సక్రమమే

>> నామినేషన్ తిరస్కరించామన్నారు..దీంతో రాజ్యసభకు జరిగే ఎన్నికల్లో వైకాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు అభ్యర్థులే పోటీలో నిలిచారన్నారు.నిబంధనలను అనుసరించి ఈ నెల 20వ తేది సాయంత్రం వరకు నామినేషన్లు ఉప సంహరణకు గడువు ఉందన్నారు.ఆ గడువు ముగిసిన తరువాత పోటీలో నిలిచిన ముగ్గురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ప్రకటిస్తామన్నారు.ఈ నామినేషన్లు పరిశీలన కార్యక్రమంలో పీవీ సుబ్బారెడ్డి, డిప్యూటీ సెక్రటరీ వనితా రాణి,అభ్యర్థుల తరపు ప్రతినిధులు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 17-02-2024, శనివారం, శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, మాఘ మాసం, ఉత్తరాయణం శిశిర ఋతువు, శుక్లపక్షం
అష్టమి ఉ.8.16, కృత్తిక ఉ.8.45
వ.రా. 1.10-2.48
దు.ఉ.6.42-8.16, ధనిష్ఠ కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

### వారఫలం

**మేషం :** నిపుణుల సలహాలు పాటించి లాభపడతారు. సౌందర్య సాధకాల పట్ల ఆకర్షితులవుతారు.

**వృషభం :** సంపూర్ణకరమైన ఆర్థికవనరులు సంతోషానికి కారణం అవుతాయి.

**మిథునం :** సన్నిహితుల నుండి శుభవార్తలు అందుకుంటారు. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తారు.

**కర్కాటకం :** కార్యాలయంలో మీ ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదిస్తారు.

**సింహం :** మంచి మాటతీరుతో పదుగురి మెప్పును పొందుతారు. నైన సందర్భాలను చేసుకుంటారు.

**కన్య :** దూరప్రాంతాలలోని మీ వారితో సంభాషణలు సాగిస్తారు. ఋణాలు మంజూరవుతాయి.

**తుల :** పుస్తక పఠనం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**వృశ్చికం :** ఆధ్యాత్మిక ప్రసంగాల పట్ల ఆకర్షితులు అవుతారు. ఉద్యోగస్థులకు అనుకూలం.

**ధనుస్సు :** శక్తివర్ధక ఔషధాలను తీసుకుంటూ నేర్పుగా వ్యవహరిస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**మకరం :** గతంలో మీకు సాయపడిన వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటారు.

**కుంభం :** బ్యాంకు లావాదేవీలు పరిశీలించుకుంటారు. సంతృప్తి పడతారు. హోదా పెరుగుతుంది.

**మీనం :** దీర్ఘకాలిక ఆశయాలను నెరవేర్చుకోవడానికి కీలక స్థానాలలో ఉన్న వ్యక్తులతో సంభాషణలు సాగిస్తారు.

- శ్రీమతి ముడుంబై శేషఫణిశ్రీ, కో. హైదరాబాద్

# రాజధాని ఫైల్స్ సినిమా విడుదలపై హైకోర్టు స్టే ఎత్తివేత

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ఫైల్స్ సినిమా విడుదలపై ఏపీ హైకోర్టు స్టేను ఎత్తివేసింది. స్వేచ్ఛగా ఈ చిత్రాన్ని ప్రదర్శించుకోవచ్చునని ఆదేశాలు శుక్రవారం జారీ చేసింది. సీఎం జగన్ ప్రభుత్వ ప్రతిష్ఠను దిగజార్చేందుకు ఈ సినిమా తీసారని, గతేడాది డిసెంబర్18న సీబీఎఫ్‌సీ జారీ చేసిన ధృవపత్రాన్ని రద్దు చేయాలంటూ వైకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ఇటీవల కోర్టులో వ్యాజ్యం చేసారు. ఈ నెల 13న విచారణ జరిపిన హైకోర్టు సినిమా ప్రదర్శనను తాత్కాలికంగా నిలవరిస్తూ గురువారం మధ్యంత ఉత్తర్వులిచ్చింది, తాజా శుక్రవారం విచారణను చేపట్టిన హైకోర్టు సెన్సార్ బోర్డు రివైజింగ్ కమిటీ ఇచ్చిన ధృవపత్రాలను పరిశీలించింది. నిబంధనల మేరకు అన్ని సర్టిఫికెట్లు ఉన్నట్లు అభిప్రాయ పడింది. నేటి వరకు సినిమా విడుదలపై ఇచ్చిన స్టేను ఎత్తివేప్తున్నట్లు నేడు స్పష్టం చేసింది. నిబంధనల మేరకు అన్ని సర్టిఫికెట్ల జారీ స్పష్టం చేసింది. కౌంటర్‌ను దాఖలు చేయాలని ప్రతివాదులను హైకోర్టు ఆదేశించింది.

# సత్యవ్రత భాస్కర క్షేత్రంలో రథసప్తమి వేడుకలు

## సూర్యభగవానుని అభిషేకాలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో సూర్య భగవానునికి విశేష అభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** సత్యవ్రత భాస్కర క్షేత్రంలో పురాణఇతిహాసాలు పేర్కొంటున్న శ్రీకాళహస్తి క్షేత్రంలో రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హిందూ సంస్కృతీ, సాంప్రదాయాల్లో రథసప్తమి విశిష్టమైన పర్వదినంగా భావిస్తారు. ఇంటింటా సూర్యపూజలను నిర్వహించి సూర్యదేవునికి విశేష పూజలను నిర్వహించటం ఆనవాయితి. ఈ నేప ధ్యంలో శుక్రవారం పూజల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ నాగేశ్వరరావు దంపతులు పాల్గొన్నారు. ఉదయం నుంచి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. శివయ్యసన్నిధిలో సూర్యభగవా నునికి అభిషేకాలు:- శ్రీకాళహస్తీశ్వ రాలయం లో రథసప్తమి సందర్భంగా సూర్య దేవునికి విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆలయంలోని సూర్యదేవుని విగ్రహానికి విశేష అభిషేకాలు నిర్వహించి పుష్పాలంకరణలు చేసి హారతులిచ్చారు. ఈ అభిషేకాల్లో ఇఓ నాగేశ్వరరావు దంపతులు పాల్గొని పూజలు జరి పించారు. ఆలయ ఇఓ పర్యవేక్షణలో ఏర్పాట్లు జరిగాయి. అభిషేకాల్లోనూ ఆలయానికి విచ్చేసిన భక్తజనం స్వామి వారి ఆలయంలోని సూర్య దేవున్ని దర్శించుకొని భక్తి శ్రద్ధలతో మొక్కు కున్నారు. అలాగే జలవినాయకుని సమీపంలోని సూర్యదేవుని ఆలయంలోనూ విశేష పూజలను నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించి విశిష్ట అలంకారం చేశారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో సూర్యదేవున్ని దర్శించుకొని పూజలు జరుపు కున్నారు. సూర్యపుష్కరిణి జలాలతో ఇక్కడే వెలసియున్న సూర్యపుష్కరిణి జలాలతో గతంలో స్వామి అమ్మవార్లకు నిత్యం అభిషేకాలను నిర్వహించే వారు. ఇక్కడి సూర్య పుష్కరిణి విశిష్టత గురించి పురాణాల్లో చెప్పబడి వుంది. సూర్య ప్రభ వాహనంపై స్వామి వారిని వుంచి గ్రామోత్సవం నిర్వహించారు. ఊరేగింపు: శ్రీకాళహస్తీశ్వ రాలయంలో శుక్రవారం రథసప్తమి సందర్భంగా ఆలయంలో అభిషేకాల నిర్వహణ తరువాత స్వామి అమ్మవార్లను గ్రామోత్సవానికి తరలిం చారు. ఉత్సవంతో పాటు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు రాగా వాహనాల మండపం వద్ద శ్రీకాళ హస్తీశ్వరుని సూర్యప్రభవాహనంపై ప్రతిష్టించారు. పూజలు నిర్వహించి ఉత్సవాన్ని కదలించారు. ఉత్సవాలతో పాటు ఆలయ ఇన్సెపెక్టర్ హరి యాదవ్, సూపరింటెండెంట్ నాగ భూషణం , ఆలయ ఉత్సవ ఉభయదారులు వెంటరాగా ఉత్సవం కన్నుల పండువగా సాగింది, ఉత్స వానికి ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా ఎఎస్ ఐ జనార్ధన్‌నాయుడు పర్యవేక్షించారు.

# రూ.53కోట్లతో స్వర్ణముఖి ఆనకట్ట ఆధునీకరణ

## రూ2 కోట్లతో బట్టర్ ఫ్లై లైట్ల ఏర్పాటు :ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి



స్వర్ణముఖి ఆనకట్ట పనులకు భూమి పూజ అనంతరం మాట్లాడుతున్న ఎంఎల్‌ఏ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మూడు రోజులుగా పాతిక శిలాఫలకాలు వేసామని మరో 100 వేయాల్సి ఉందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. శుక్రవారం రూ.53కోట్లతో స్వర్ణముఖి నది పై ఆనకట్ట, రూ.2కోట్లతో నాలుగుమాడావీధుల్లో శ్రీ-కాళ-హస్తిని మరపించే విధంగా విద్యుత్ బట్టర్ ఫ్లై లైట్ల ఏర్పాటుకు ఆయన భూమి పూజలు జరిపారు. దేవస్థానం సారధ్యంలో పోలో మని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు భూమి పూజలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, సంబాభిషేకాలు ఏర్పాటు చేసారు. ఎన్నికల కోడ్ రాకముందే తాము చేపట్టిన, చేపట్టబోయే పనులకు సంబంధించిన పునాది రాళ్ళ సంబరాలకు ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారు. సంజీవరెడ్డి నిర్మించారు:మధుసూధనరెడ్డి అభివృద్ధి చేస్తున్నా!! శ్రీకాళహస్తి నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించుటకు 1956లో స్వర్ణముఖి నదిపై ఆనకట్ట నిర్మించి సుమారు 15వేల ఎకరాలకు చెరువుల ద్వారా నీటిని అందిచగా ఈ ప్రాజెక్టు వద్ద ప్రత్యేక ఆనకట్ట నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.53కోట్లు సాధించామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు. ఈ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో జపాన్ నిధులు రూ.19కోట్లు మంజూరు కాగా అరా కొర పనులు చేసి కాంట్రాక్టర్, తెలుగుదేశం నాయకులు దిగమింగారన్నారు. నేడు రూ.53కోట్లతో ఇక్కడ ప్రాజెక్టును రూపకల్పన చేసామన్నారు. ప్రస్తుతం ఆనకట్ట నిర్మించి ఇక్కడ నదిలో నీరు నిల్వ చేయటం వల్ల ఇదో మరో ట్యాంక్‌బండ్‌గా మారటానికి వీలుంటుందన్నారు. అంతేకాక పట్టణ ప్రజల దాహార్తిని తీర్చు భూగర్భ జలాలు పెరగటానికి వీలుంటుందని వివరించారు. మారి రైతు, ప్రజాసంక్షేమ ప్రభుత్వమన్నారు. గతంలో పరిపాలించిన వారిది ప్రకటనలు దిగమింగే పాలన అని సునిశితంగా విమర్శించారు. అంతేకాక స్వర్ణముఖి ఆనకట్ట ఆధునీకరణకు తుడా నిధులు రూ.7కోట్లు వెచ్చించామన్నారు. రాబోవు రోజుల్లో రూ.44కోట్లతో శివం టు శివం రింగ్ రోడ్డు నిర్మాణాన్ని స్వర్ణముఖి ఆనకట్ట పక్కనే ఏర్పాటు చేయనున్నామని వివరించారు. గతంలో మంత్రిగా ఉన్న నాయకుడు చేయలేని అభివృద్ధిని ఎంఎల్‌ఏగా ఐదేళ్ళలో చేయగలగటం గర్వకారణంగా ఉందన్నారు. ఇక దేవాలయం పరిసరాల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నామని ఎంఎల్‌ఏ మధుసూధనరెడ్డి వివరించారు. అలాగే నాలుగుమాడావీధుల్లో రూ.15కోట్లు వెచ్చించి అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్‌ను ఏర్పాటు చేసామన్నారు. అభివృద్ధి మా అజెండా అని వివరించారు. తాముచేపట్టిన ప్రగతిని కరపత్రాలు ద్వారా ఇంటింటికి తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుతో పాటు ఇరిగేషన్ ఇఇ మదనగోపాల్, ఇఓ నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పగడాల రాజు, మాజీ కౌన్సిలర్ కంఠాఉదయ్‌కుమార్, మాజీ చైర్మెన్ మ్యాగీక్లారా, నందా తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబసభ్యులు నేడు తిరుపతికి

## - సింహానికి బలైన మృతదేహం మార్చురీలోనే

**తిరుపతి,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి ఎస్వీజూపార్కులో సింహాల ఎన్‌క్లోజర్‌పైకి ఎక్కి లోపలకు దూకి బలైన ప్రహ్లాద్‌గుజ్జర్(39) కుటుంబసభ్యులు శనివారం ఉదయం తిరుపతికి చేరుకుంటున్నారు. సింహం దాడిలో బలైన వ్యక్తి మృతదేహం తిరుపతి ఎస్వీవైద్యకళాశాల మార్చురీలోనే ఉంచారు. ఈ కేసుకు సంబంధించి తిరుపతి ఎంఆర్‌పల్లి పోలీసులు రాజస్థాన్ ఆళ్వార్‌జిల్లా పోలీసులకు సమాచారం అందించారు. అక్కడి పోలీసుల సహకారంతో మృతుని కుటుంబసభ్యులు తిరుపతికి వస్తున్నారు. మృతునికి పెళ్ళయిందని, కుటుంబకలహాలతో రెండు నెలల క్రిందట ఇంటినుండి అలిగి వచ్చేసిన గుజ్జార్ డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంగా తిరుపతి పోలీసులు కుటుంబసభ్యులకు సమాచారమిచ్చారు. అతని కుటుంసభ్యులు నలుగురు తిరుపతికి వస్తున్నారు. వారు వస్తేగానీ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియవనేది పోలీసుల సమాచారం .అయితే గురువారం తిరుపతి జూలో ఎన్‌క్లోజర్‌లో ఉన్న రాజస్థాన్ నుండి వచ్చిన మగసింహం దొంగలపూర్ దాడిచేసి మనిషి రక్తం రుచిచూడటంతో దాన్ని జూలోనే నైట్‌సఫారీలో ఉంచారు. జూ అధికారులు ఈ సింహాన్ని బయటకు వదలడానికి కొంత సాహసం చేయడంలేదు. ఇప్పటికీ బోనులోనే ఉంచారు.


# తిరుమల సమాచారం

## సూర్యప్రభలో బాలమందిరం విద్యార్థుల సూర్యాష్టకం



**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలంకొండల్లో సూర్యజయంతి వేళ శుక్రవారం ఉదయం తొలిగా జరిగిన సూర్యప్రభవాహనసేవలో తిరుపతి ఎస్వీ బాలమందిరం విద్యార్థులు సూర్యాష్టకం పఠించారు. బాలమందిరంలో చదువుకుంటున్న వంద మంది కిపైగా విద్యార్థులు ఆలపించిన "ఆదిత్య హృదయం, సూర్యాష్టకం"సంస్కృత శ్లోకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తరమాఢవీధిలోకి సూర్యప్రభవాహనం చేరుకోగానే విద్యార్థులు లయబద్దంగా ఈ సూర్యాష్టకం ఆలపించారు. కొన్నేళ్ళుగా బాలమందిరం విద్యార్థులు స్వామివారి వాహనసేవలో శ్లోకాలు ఆలపిస్తున్నారు. గతంలో జరిగిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు, ఇతర ఉత్సవాల్లోనూ విద్యార్థులు శ్రీనివాసగద్యం తదితర సంస్కృత శ్లోకాలు ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్‌ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లిక గర్గ్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## స్థానిక ఆలయాల్లోనూ వేడుకగా రథసప్తమి



**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానంకు అనుబంధంగా ఉన్న తిరుపతిలోని గోవిందరాజ స్వామి ఆలయం, కోదండరామస్వామి ఆలయం, తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయం, శ్రీనివాసమంగాపురం కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయాల్లో రథసప్తమి వాహనసేవలు విశేషంగా నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు పలు వాహనసేవలు ఆలయ మాఢవీధుల్లో ఊరేగగా భక్తులు స్వామివారి సేవలో తరించారు. ఉదయం తొలివాహనంగా సూర్యప్రభవాహనంపై స్వామిఅమ్మవార్లు భక్తులకు కటాక్షించారు. తిరుపతి కోదండరామస్వామి ఆలయంలో డిప్యూటీ ఇఒ నాగరత్న, సూపరింటెండెంట్ రమేష్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు, చలపతి,సురేష్, గోవిందరాజస్వామి ఆలయంలో డిప్యూటీ ఇఒ వరలక్ష్మి, ఆలయ అర్చకులు, పద్మావతిఅమ్మవారి ఆలయంలో డిప్యూటీ ఇఒ గోవిందరాజన్ ఆలయ అధికారులు, అర్చకులు భక్తులకు ప్రశాంతంగా వాహనసేవలు వీక్షించేలా చూశారు.

## నేటినుండి తిరుపతి గోవిందరాజస్వామి తెప్పోత్సవాలు



**తిరుమల,ఫిబ్రవరి 16 ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం కు అనుబంధంగా ఉన్న తిరుపతిలోని గోవింద రాజస్వామి ఆలయం పుష్కరిణిలో వారం రోజులపాటు తెప్పోత్స వాలు జరగను న్నాయి. ఏటా స్వామివారికి జరిగే ఈ తెప్పోత్సవాలకు ఆలయ పుష్కరిణి సిద్ధమైంది. 17వతేదీ శనివారం సాయంత్రం నుండి 23వరకు వారంరోజులు వివిధ అలంకరణల్లో స్వామివారు తెప్పలపై విహరించి భక్తులను కటాక్షిస్తారు. 17వతేదీ శనివారం సాయంత్రం 6.30గంటల నుండి 8గటంల వరకు స్వామివారు దేవేరులతో కలసి గోవిందరాజ పుష్కరిణిలో కోదండ రామస్వామిగా, 18న రుక్మిణీ సత్యభామసమేత పార్థసారధిస్వామిగా, 19న కల్యాణవేంకటేశ్వర స్వామి అలంకరణలో, 20న ఆండాళ్అమ్మవారితో కలసి కృష్ణస్వామిగా, 21న 22,23న మూడు రోజులు గోవిందరాజ స్వామిగా ఉభయ దేవేరులతో కలసి కనువిందుచేస్తారు. చివరిరోజు తెప్పోత్సవం అనంతరం ఆలయానికి ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామి సన్నిధికి స్వామివారు వేంచేస్తారు.

## మినీబ్రహ్మోత్సవానికి తరలివచ్చిన అశేష భక్తులు

### - సంతృప్తికరంగా సౌకర్యాలు



**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** సూర్యజయంతి సందర్భంగా కలియుగవైకుంఠం తిరుమలలో శుక్రవారం జరిగిన ఏడువాహనసేవల వీక్షణకు అశేషసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు భక్తులు ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో ఏర్పాటుచేసిన తాత్కాలిక షెడ్లలో వేచివుండి స్వామివారి వాహనసేవలు వీక్షించారు. భక్తులందరికి నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు శ్రీవారిసేవకులు పంపిణీ చేశారు. షెడ్లకు అనుబంధంగా మరుగుదొడ్లు, మూత్రవిసర్జనశాలలను భక్తులకు అందుబాటులో ఉంచారు. శ్రీవారి ఆలయం, ఇతర ముఖ్యకూడళ్ళలో శోభాయమానంగా పుష్పాలంకరణ, విద్యుద్దీపాలంకరణలు చేపట్టారు. భక్తుల రద్దీకి అనుగుణంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు. 2,900మంది శ్రీవారి సేవకులు భక్తులకు సేవలందించారు. ఆలయ మాఢవీధుల్లోని నాలుగు మూలల్లో నాలుగు వైద్యబృందాలు అందుబాటులో ఉంచారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లికా గర్గ్ నేతృత్వంలో భక్తులకు సంతృప్తికరంగా సేవలందించారు. ఏడాదిలో జరిగే బ్రహ్మోత్సవాలకు విచ్చేసే తరహాలో రథసప్తమికి దాదాపు లక్షమంది వరకు భక్తులు తిరుమలకు చేరడంతో విశేషంగా సేవలందించారు.

# ఎన్నికల సమయంలో చిత్తూరులో అరాచకాలు సృష్టిస్తారు

## -కేంద్రబలగాలు, పరిశీలకులను నియమించండి

### కేంద్ర ఎన్నికల కమిషన్‌కు అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** 2021 స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో ఎన్నికల సంఘాన్ని దూషిస్తూ, జిల్లా కలెక్టర్లను బెదిరించిన వైకాపా మంత్రి పెద్దిరెడ్డి రాబోయే సాధారణ ఎన్నికల్లో సైతం చిత్తూరులో అరాచకాలు సృష్టించే అవకాశం ఉందంటూ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చన్నాయుడు భారత ఎన్నికల కమిషనర్‌కు లేఖరాశారు. 2021లో వైకాపా మంత్రి పెద్దిరెడ్డి సాక్షాత్తూ మీడియా సమక్షంలో ఎన్నికల సంఘాన్ని దూషించి, కలెక్టర్లను బెదిరించారని పేర్కొ న్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం చేసిన నిరంకుశ పాలన తీరుపై గతంలో ఎన్నికల సంఘానికి అనేకమార్లు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. వాటిని మరోమారు మీదృష్టికి తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారపార్టీ వైకాపా నాయకులు అనేక అరాచకాలకు పాల్పడ్డారని, పోటీచేయాలనుకున్న వారి నామినేషన్ పత్రాలను బలవంతంగా లాక్కెళ్లారని తెలిపారు.. నామినేసన్ కేంద్రంలోకి సైతం వారిని అనుమతించలేదన్నారు. కొందరు వైకాపాశ్రేణులు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను సైతం లెక్కచేయలేదన్నారు. రాష్ట్ర ఎనినకల కమీషనర్‌పై మౌఖిక దాడులకు దిగారన్నారు.

# సప్తవాహనాలపై శ్రీనివాసుడు, తొలివాహనంగా సూర్యప్రభవాహనం, చివరి వాహనంగా చంద్రప్రభవాహనం

## రథసప్తమి సందర్భంగా బ్రహ్మోత్సవాలను తలపించిన భక్తుల రద్దీ



**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమితిధిలో శుక్రవారం సూర్యజయంతి పర్వదినాన శేషాచలదీశుడు శ్రీవేంకటేశ్వరుడు ఒకేరోజు ఏడువాహనాలను అధిరోహించిన భక్తులను కటాక్షించాడు. మినీబ్రహ్మోత్సవమ్‌గా పిలిచే ఈ వాహనసేవల్లో తొలివాహనంగా సూర్యప్రభపై ఉదయం 5.30గంటలకు శ్రీదేవిభూదేవితో కలసి వేంచేపుచేసిన శ్రీమలయప్పస్వామి ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగారు. భక్తుల నుండి కర్పూరహారతులు అందుకున్నారు. ఏడుకొండలవాడా వేంకటరమణా గోవిందా గోవింద అంటూ భక్తులు సూర్యోదయం వేళ సప్తగిరుల్లో భక్తిభావం వెల్లివిరిసింది. రథసప్తమి వాహనసేవల్లో అత్యంత ప్రధానమైనది సూర్యప్రభవాహనసేవ. సర్వలోకాలకు చైతన్యాన్ని కలిగిస్తూ ఉదయించే సూర్యభగవానుడు తన ఉషారేఖలను స్వామివారి పాదాలపై స్పృశించి అంజలిఘటించాడు. ఈ వాహనసేవ అపురూప దృశ్యం తిలకించేందుకు తెల్లవారుజామున 4గంటలనుండే భక్తులు ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో భక్తితో పులకించారు. సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు. సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారయణుడే. మహాతేజ పూర్ణమైన సూర్యప్రభలో సూర్యనారాయణుడ్ని దర్శిస్తే ఇతోదిక బోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆరోగ్యాలు సిద్ధిస్తాయి. ఈ వాహనసేవలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్‌ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లిక గర్గ్, అధికారులు, భక్తులు పాల్గొన్నారు. సూర్యజయంతిన శుక్రవారం ఉదయం తిరుమలలో ఐదుతలల శేషునిపై శ్రీమలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి ఊరేగారు. శేషవాహనాన్ని దర్శిస్తే భక్తులకు కుండలినీయోగ సిద్ధిఫలం లభిస్తుంది. వరుసగా గరుడవాహనంపై గజేంద్రమోక్షకుడు ఏడుకొండల దేవుడు భక్తులకు అభయమిచ్చాడు. తనకెంతో ప్రీతిపాత్రమైన గరుడుని వాహనంగా చేసుకుని రథసప్తమిన ఊరేగడం విశేషం. 108 దివ్యదేశాలలో గరుడవాహనానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు గోవిందనామాలతో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం హనుమంతవాహనంపై శేషాచలదీశుడు రామునిగా భక్తులకు దర్శనమిచ్చాడు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. త్రేతాయుగంలో శ్రీరాముడికి తనదైన సేవచేసిన భాగ్యం కావడంతో హనుమంతవాహనంగా ఊరేగారు. మధ్యాహ్నం చక్రస్నానం మహోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. స్వామివారి ఆలయానికి పక్కనే ఉన్న పవిత్రమైన పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు విశేష అభిషేకాలు నిర్వహించిన అర్చకులు అనంతరం మూడుసార్లు పుణ్యస్నానాలాచరించారు. భక్తులు కూడా గోవింద నామస్మరణలతో పుణ్యస్నానాలాచరించారు. సాయంత్రం కల్పవృక్షవాహనం, సర్వభూపాలవాహనం, చివరగా చంద్రప్రభవాహనాలపై స్వామివారు మలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి తన భక్తులను కటాక్షించి మోక్షసిద్ధి కలిగించాడు. ఈ వాహనసేవల్లో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్‌ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లిక గర్గ్, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, విఎస్‌ఒ నందకిశోర్, తిరుమల సిఐలు విజయకుమార్, సత్యనారాయణ, అధికారులు, భక్తులు పాల్గొన్నారు. టిటిడి అధికారులు సకలసౌకర్యాలు, భక్తులకు గ్యాలరీల్లో అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు, టీ,కాఫీ, మజ్జిగ నిరంతరాయంగా పంపిణీ చేశారు. సౌకర్యాలతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

## -సుప్రీంకోర్టు తీర్పు పై కాంగ్రెస్ నేతల మొక్కులు




**తిరుపతి,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి** కేంద్రంలో ,ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకానుందని, ఇందుకు ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారని మాజీకేంద్రమంత్రి, మాజీ ఎంపి డాక్టర్ చింతామోహన్ చెప్పారు. ఇప్పటికే కేంద్రప్రభుత్వంపై అనేక రాష్ట్రాల ప్రజలు విసిగిపోయారని, ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి ప్రభుత్వం, సిఎం జగన్ పాలన మోసాలమయంగా మారిందని ,ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఎలక్ట్రోల్ బాండ్స్‌పై ఐదుమంది న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ ఇచ్చిన తీర్పుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు సంసిద్ధతతో ఉన్నారన్నారు. సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పుపై శుక్రవారం ఉదయం తిరుపతి అలిపిరి పాదాలమండపం వద్ద కాంగ్రెస్ నేతలు గోవిందనామాలతో, కొబ్బరికాయలు కొట్టి మొక్కారు.

దేశంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని కాంక్షించేది కాంగ్రెస్ పార్టీయేనని, సోనియాగాంధీ, మల్లికార్జునఖర్గే నాయకత్వంలో మళ్ళీ కాంగ్రెస్‌కు మంచిరోజులు వస్తాయని ఆయాన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జగన్‌ది ఐదేళ్ల విధ్వంస పాలన

## -పుస్తకావిష్కరణలో చంద్రబాబు: హాజరైన పవన్‌కళ్యాణ్



'విధ్వంసం' పుస్తకాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ తదితరులు

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌ది ఐదేళ్ల విధ్వంస పాలన అని 'విధ్వంసం' పుస్తకం ఒక జర్నలిస్టు ధర్మాగ్రహం అని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. ప్రజలతో సైకో అని పిలిపించుకునే ఏకైక సిఎం జగనే అని అన్నారు. బానిసలుగా ఉంటారో, తిరుగబడతారో ఆలోచించాలని పిలుపునిచ్చారు. సీనియర్ జర్నలిస్టు ఆలపాటి సురేష్‌కుమార్ రచించిన 'విధ్వంసం' పుస్తకావిష్కణ గురువారం రాత్రి విజయవాలోని ఏ1 కన్వెన్షన్‌లో జరిగింది.. ముఖ్యఅతిథిగా చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ హాజరయ్యారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు.. ఈ ప్రభుత్వంలో అందరూ బాధితులమే అని అన్నారు. దళితులు, అమరావతి రైతులు, ఉద్యోగులు, పవన్‌కళ్యాణ్, నేనూ బాధితుడ్నే అని అన్నారు. రేపో ఎల్లుండో ఆలపాటి సురేష్‌కుమార్ కూడా బాధితులవుతారని అన్నారు. ఐదేళ్లలో జరిగిన సంఘటనలు ధైర్యంగా, విధ్వంసం పుస్తకంలో పొందుపరిచారన్నారు. ఇది కేవలం పుస్తకం కాదని, సమాజాన్ని, ప్రభుత్వాన్ని దగ్గరగాచూసిన ధర్మాగ్రహం అని అనాననరు. దేశ చరిత్రలో ఒక సిఎం విధ్వంసకర పాలనపైపుస్తకం రాయటం మొదటిసారి అని అన్నారు. 185 అంశాలతో పలు సంఘటనల గురించిరాశారన్నారు.. ప్రజలు, భావితరాలకు గుర్తుండే విధంగా సురేష్ రాసిన పుస్తకం అమరావతి మహిలలకు, మహిళా రైతులకు అంకితం చేయటంలో నిజాయితీ ఉందన్నారు. ఒక రాజధాని ప్రజారాజధాని కావాలని, అన్ని దేవాలయాల్లో చర్చిల్లో, మసీదుల్లో పూజలు చేసి అక్కడి మట్టిని తీసుకొచిన పునీతం చేశామని, అంతమంది దేవుళ్ల కూడా ఈ దుర్మార్గుడి చెర నుంచి అమరావతిని కాపాడలేకపోయారన్నారు.. శత్రువు కూడ పడని బాధ అమరావతి రైతులు పడ్డారన్నారు. తెలుగుజాతి నెంబర్ 1గా ఉండాలని నాకు, పవన్‌కు ఉన్న సంకల్పం అని అన్నారు. తెలుగు జాతిలో పేదరికం లేకుండా చేయటానికి పనిచేస్తామన్నారు. ఎన్నికలు అంటే ద్వంద యుద్ధమని, చొక్కాలు మడతపెట్టటానికి కాదన్నారు.. మంచికి కూడ హద్దులు ఉంటాయని, ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజలే పరిష్కారం చూపిస్తారన్నారు.. ఐదేళ్ల నరకాన్ని ప్రతిఒక్కరూ చర్చించాలన్నారు.

వార్త

అందరిలోనూ మంచినే చూడటం మనం నేర్చుకుంటే మనలోని మంచి పెరుగుతుంది.

-రామకృష్ణ పరమహంస

# విస్తరిస్తున్న ర్యాగింగ్ భూతం

ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎందరు ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. వికృతరూపం దాల్చిన ఈ ర్యాగింగ్‌కు ఇప్పటికే ఎందరో అమాయకులు బలైపోయారు. మరికొందరు విద్యాభ్యాసానికిస్వస్తి చెప్పిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. వాటిలో కొన్నిమాత్రమే వెలుగు చూస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక వారిలోవారు కుమిలిపోతున్నారు. ఇన్నేళ్లుగా చాపకింద నీరులా విస్తరిస్తున్న ర్యాగింగ్ కారకులపై పాలకులు నిర్దిష్టమైన కఠిన చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఇలాంటి సంఘటనలు చాలాస్పష్టమైన సాక్ష్యాలతో వెలుగు చూసినప్పుడు కూడా వాటిని న్యాయస్థానం ముందుపెట్టి చట్ట ప్రకారం నిందితులకు శిక్షవేయించడంలో ప్రభుత్వ యంత్రాంగం ఘోరంగా విఫలమవుతున్నది.అందుకే పాలకులు ఎన్నిసార్లు హెచ్చరించినా ఈ ర్యాగింగ్ ఆగడం లేదు. తాజాగా మొన్న సోమవారం పెద్దపల్లిజిల్లా గోదావరి ఖని సింగరేణి ఇన్స్టిట్యూట్‌ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజీలో కొందరు సీనియర్లు చేసిన వికృత చేష్టలు జూనియర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాయి. తలవెంట్రుకలు కత్తిరించడం లాంటి చర్యలతో భయాందోళనకు గురైన జూనియర్లు కాలేజీ వదిలి ఇళ్లకు వెళ్లిపోయినట్లు సమాచారం. ఈ విషయం కాలేజీ దృష్టికి రావడంతో ర్యాగింగ్‌కు పాల్పడిన సీనియర్లలో కొందరిని తప్పించి, మరికొందరిపై నామమాత్రపు చర్యలు తీసుకోవడంతో విద్యార్థులంతా ఒక్కసారిగా యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు. దీంతో యాజమాన్యం మిగిలిన వారిపై చర్యలకు ఒడిగట్టింది. ఇక్కడేకాదు తెలుగు రాష్ట్రాల్లోనూ, ఆ మాటకొస్తే దేశంలోనూ ర్యాగింగ్ కొనసాగుతూనే ఉన్నది. చట్టాలకు సామాన్యులు లోకువైతే సమర్థులకు చట్టాలు లోకువవుతున్నాయి. ఈ కారణంగానే నిందితులు ఏదోరకంగా బయటపడుతున్నారు. వాస్తవంగా ర్యాగింగ్ భూతాన్ని ఆనాటి ఉమ్మడి రాష్ట్రం నుంచి పారద్రోలడానికి 1997లో చట్టం తీసుకువచ్చినా అది కాగితాలకే పరిమితమవుతున్నది. ర్యాగింగ్ అనేది ముందుగా కేవలం ఇంజినీరింగ్, మెడికల్ వంటి ప్రొఫెషనల్ కాలేజీలో 19వ శతాబ్దం ఆరంభంలోనే మొదలైనట్లు చెబుతారు. ఇది రానురాను అన్ని కళాశాలలకు పాకింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తిచేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించుకుంటూ కాలేజీలోకి అడుగుపెట్టిన విద్యార్థులకు బెరకు,భయం పోగొట్టడానికి చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం ఇది. ప్రారంభంలో అంతవరకే పరిమితమై ఉండేది.కానీ ఆ తర్వాత శృతిమించి కొందరి విద్యార్థులకు ప్రాణాంతక వికృతకేళిగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేతమనసులు తట్టుకోలేకపోతున్నాయి. అశ్లీల సాహిత్యం, నీలిచిత్రాలు, మత్తుపదార్థాలు ఇతర బలహీనతలు తోడుకావడంతో ఈ అమానుషత్వం కొన్ని కాలేజీల్లో పరాకాష్టకు చేరింది. గతంలో మెరికల్లాంటి విద్యార్థులు ఎందరో దీనికి బలైపోయారు. ర్యాగింగ్‌కు భయపడి ఎందరో విద్యార్థులు విద్యాభ్యాసానికి స్వస్తిచెప్తున్న సంఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ర్యాగింగ్‌ను అదుపు చేయడానికి ప్రభుత్వం అసలు ఏమీ చేయడం లేదని చెప్పడంలేదు. చర్చలు తర్జన భర్జనలు ఎన్నోసార్లు జరిగాయి. మితిమీరుతున్న ఈ విష సంస్కృతిని నిరోధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకువచ్చింది.1997 మార్చి18న రాష్ట్ర శాసనసభ ఆమోదించిన ర్యాగింగ్‌చట్టం ప్రకారం ర్యాగింగ్ వేధింపులకు గురి చేసినవారికి ఆరునెలలు జైలుశిక్ష, లేదా వెయ్యి రూపాయల జరిమానా, లేదా ఏకకాలంలో రెండు శిక్షలు విధించవచ్చు. ర్యాగింగ్ పేరుతో దౌర్జన్యం చేస్తే యేడాదిపాటు జైలు,లేదా రెండువేల రూపాయల జరిమానా, లేక ఏకకాలంలో రెండు శిక్షలు విధించవచ్చు.అలాగే గాయపరిస్తే ఐదువేల రూపాయల జరిమానా, లేదా రెండేళ్ల జైలుశిక్ష, లేక రెండు శిక్షలు అమలు చేయవచ్చు. కిడ్నాప్ చేసినా, ఇతర అసహజ చర్యలకు పాల్పడినట్లు రుజువైతే ఐదేళ్ల జైలుశిక్షతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. మరణానికి కారకులైనా, ఆత్మహత్యలకు ప్రేరేపించినా జీవితకాలం, లేదా పదేళ్లపాటు జైలు, పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. వీటన్నింటికి మించి ర్యాగింగ్ చేసిన విద్యార్థులను ఆయా విద్యాసంస్థల నుంచి తొలగించడమేకాక వారిని మరోచోట ఎక్కడా చేర్చుకోరాదని చట్టంలో పేర్కొన్నారు. చట్టమైతే చేశారు కానీ దాన్ని త్రికరణశుద్ధిగా అమలు చేసే చిత్తశుద్ధి పాలకులకు లోపించింది. అందుకే ఈ రాక్షసక్రీడ విస్తరిస్తూనే ఉన్నది.సంఘటనలు వెలుగు చూసినప్పుడు నాలుగైదు రోజులపాటు అధికారులు,నేతలు,హడావుడిచేయడం, సస్పెన్షన్ లాంటి కంటితుడుపు చర్యలతో సరిపెట్టి ఆ తర్వాత మరచిపోవడం పరిపాటిగా మారిపోయింది. అందుకే రాష్ట్రంలో ఇన్ని సంఘటనలు జరుగుతున్నా రాక్షసక్రీడ ఇంత వికృతరూపం దాలుస్తున్నా ఒక్క కేసులో కూడా నిందితులను సాక్ష్యాలతో న్యాయం స్థానం ముందు ఉంచి శిక్ష వేయించలేకపోయారంటే ఏమనుకోవాలి? ప్రాణప్రదంగా పెంచుకున్న తమ బిడ్డలు కళ్ల ముందే చదువు సంస్కారం ఉందనుకున్న కొందరు వింతపశువుల వికృత చేష్టలకు బలవుతుంటే ఆ గర్భశోకాన్ని ఏమిచ్చి తీర్చగలం. రాజ కీయాలకు అతీతంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకొని ర్యాగింగ్ పాల్పడేవారికి ప్రోత్సహించేవారికి తిరుగులేని హెచ్చరికలు అందించాలి. అప్పుడే ఈ ర్యాగింగ్ భూతాన్ని రాష్ట్రం నుంచి పారద్రోలగలుగుతాం. ఈ రకమైన దృఢసంకల్పం లోపించినప్పుడు ఈ చట్టాలు, చర్చలు అన్నీ నిష్ప్రయోజనమే.

నీ శత్రువుకన్నా, నీ నిర్లక్ష్యమే నీకు ఎక్కువగా కీడు చేస్తుంది.



బెర్నార్డ్ షా

సంతృప్తే మనిషికి సహజమైన సంపద. భోగాలు, విలాసాలు కృత్రిమమైన దారిద్ర్యం వంటివి.



సోక్రటీస్

# ప్రజావాక్కు



## సిరిధాన్యాలకు మద్దతేది?

దేశంలో జీవనశైలి వ్యాధులు విజృంభిస్తున్నాయి. 25 శాతం భారతీయులు మధుమేహం, బి.పి వంటి వాటితో బాధపడుతున్నారు. పాతికశాతం భారతీయులు పోషకాహారలోపంతో బాధపడుతున్నారు.వీటికి పరిష్కారం ప్రజల ఆహారపు అలవాట్లలో సిరిధాన్యాలకు తగినంత పెంచడం.గతసంవత్సరం 2023చిరుధాన్యాల సంవత్సరంగా ప్రపంచమంతా పాటించినప్పటికీ ప్రజలలో వీటి వినియోగంపై ఆశించినగుణాత్మక మార్పురాలేదు. ప్రభుత్వం వైపు నుంచి కూడా చిరుధాన్యాలు పండించే రైతులకు తగిన సహకారం అందడం లేదు. చిరుధాన్యాలలో ఎనిమిది రకాలున్నప్పటికీ కేవలం సజ్జలు, రాగులకే మద్దతు ధరలు అందుతున్నాయి. వీటి విత్తనాలను కూడా రైతులకు రాయితీపై ప్రభుత్వం సమకూర్చడం లేదు. ఆరోగ్యకర సమాజం ఏర్పడడానికి ప్రభుత్వం చిరుధాన్యాలు పండించే రైతులను ప్రోత్సహించడంతోపాటు ప్రజల ఆహారపు అలవాట్లలో మార్పులు తీసుకురావడానికి తగిన ప్రచారం కల్పించాలి.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగామ జిల్లా

## ఉచితాలు ఇవ్వడం మానుకోండి

ప్రతి వస్తువు ఉచితంగా ఇస్తే ఎవ్వరూ కష్టపడరు. అందరూ కష్టపడాల్సిందే. ఉచితంగా భోజనం, విద్య, వైద్యం, పేదరికంతో ఉన్నవాళ్లకి ఇవ్వాలి.అంతేగాని అందరికీకాదు. ఉద్యోగులకు, పెన్షనర్లకు ఉచిత పథకాలు రద్దు చేయాలి. సాధారణంగా ఆరోగ్యం, విద్య వంటి వాటి దగ్గర ఎవరూ పసినారితనం చేయరు.డబ్బులు ఖర్చు చేస్తారు. అలాంటి వాళ్ళ ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి.అలా చేస్తే పేదవాళ్లకి ఆసరా కల్పించినవారవుతారు.

-వి.వివేక్, విశాఖపట్నం

## సామాజిక మాధ్యమాలతో ముప్పు

ప్రస్తుత కాలంలో సామాజిక మాధ్యమాల వల్ల ఎన్ని ప్రయోజనాలున్నాయో అంతకురెట్టింపు నష్టాలు కూడా ఉన్నాయి.ఏదైనా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు వైద్యుడి దగ్గరికివెళ్లి సంప్రదించకుండాసొంతంగా యూట్యూబ్, గూగుల్ వంటి సోషల్‌మీడియాలో వెతికి వచ్చిన రోగానికి సంబంధించిన మందులను మెడికల్ దుకాణాల్లో తెచ్చుకొని వేసుకుంటున్నారు. వీటివల్ల తాత్కాలిక ఉపశమనం లభించినా దీర్ఘకాలికంగా నష్టాలే ఎక్కువగా ఉన్నాయి.

-ఎన్.రామారావు, కర్నూలుజిల్లా

## మద్దతు ధర పెంచాలి

ఈ సంవత్సరం వర్షాకాలంలో వానలు సరిగా పడక అనావృష్టి ఏర్పడింది. వర్షాలు సకాలంలో కురవకపోవడం వల్ల ప్రతికూల వాతావరణంలో పత్తి దిగుబడులు చాలావరకు తగ్గిపోయాయి. ప్రసుత్తం మార్కెట్లో పత్తి క్వింటాలుకు 6,500 రూపాయలుగా ఉంది. పెరిగిన పంటసాగు ఖర్చులకు ఈ ధరలు రైతులందరికీ ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పనిచేసి పంటలు పండించే పంటల మద్దతు ధరలను మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడం లేదు. పంటసాగు కోసం పెట్టిన పెట్టుబడిలో 50 శాతం కలిపి మద్దతు ధరనునిర్ణయించాలని 'స్వామినాథన్'కమిటీ సిఫార్సులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలేదు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.కావునా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కర్షకుల సమస్యలను పరిష్కరించాలి.

-జి. నారాయణ, నల్గొండజిల్లా

## ట్రాఫిక్ నియమాలు పాటించండి

ప్రజల ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదు. ప్రతి వ్యక్తి రోడ్డు మీద ప్రయాణించేటప్పుడు గమనిస్తూనేఉంటారు. ప్రమాదాలు ముఖ్యంగా నాలుగు రకాలుగా జరుగుతున్నాయి. అవి ఒకటి యువకులు 2వీలర్‌లో ప్రయాణం చేసే వారికి లైసెన్సులు ఉండవు.అయినప్పటికీ అతివేగంగా ప్రయాణం చేయడంతోప్రమాదాలు చేస్తూ ఉంటారు. మరొకటి కొంతమంది ఆటోవాళ్లు అతి వేగంగా ప్రయాణం చేయడం వల్ల ప్రమాదాలకు గురి చేస్తూ ఉంటారు. మరో కొంత మంది అల్లరిమూకలు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం వల్ల అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నాయి.

-కె.సుబ్బరాయుడు, సాయిపేట, కడప

## నీటిఎద్దడిని అరికట్టలేమా?

గత సంవత్సరం ఆద్యంతం వరుణుడు మొరాయించి, బొత్తిగా కరుణించక అటు రాష్ట్రవ్యాప్తంగా, రైతు సోదరులు అనావృష్టి పరిస్థితులతో తీవ్రంగా తమ వ్యవసాయరంగంలో నష్టపోవడం తోపాటు,ఇటు ఈ రాష్ట్ర నప్రజలు కూడా చాలా తీవ్రంగా తాగు నీటికి ఈపాటికే అష్టకష్టాలు చవిచూశారు అనేమాట అక్షర సత్యం. ఇది ఇలావుంటే అతి త్వరలో రానున్న మండువేసవి కాలంలోతాగునీటికి ప్రజలఇంకెంత ఇబ్బందుల పాలుకావాలో, ముఖ్యంగా గ్రామాల్లోని ప్రజలు నీటికోసం ఎన్నికిలోమీటర్లు ప్రయాణించాలో తెలియని అగమ్యగోచర పరిస్థితి వారిది. కనుక వెంటనే సమస్యకు పరిష్కారం కనుగొనాలి.

-బి.మధుసూదన్, బేతంచెర్ల, నంద్యాల జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న కల్తీపాలు

ప్రధానంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. కల్తీపాల ద్వారా దేశంలో కోట్లాది మంది అనారోగ్యం బారినపడుతున్నట్లు భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికారి సంస్థ సర్వేలో వెల్లడైంది. చక్కెర, ఉప్పు, గంజిపొడి, బియ్యపుపిండి, యూరియా, గ్లూకోజ్,హైడ్రోజన్ పెరాక్సైడ్, కాస్టిక్ సోడా, వంటసోడా, డిటర్జెంట్, మైలమన్‌పొడి, నూనె తదితర పదార్థాలతో కల్తీ పాలను తయారు చేస్తున్నారు. కల్తీ పాలు తాగితే అజీర్తి సమస్యలతో ప్రారంభమై కడుపునొప్పితోపాటు మూత్రపిండాలు, కాలేయం, నాడీ వ్యవస్థపై ప్రభావం పడుతుంది. రసాయనికాలతో కూడిన పాలు దీర్ఘకాలం తీసుకుంటే కేన్సర్ వచ్చే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.

దామెర్ల సాయిబాబ

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. తాగే నీటిలో కల్తీ, పప్పులో కల్తీ చివరకు ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ అదీఇది అని తేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. అన్నింటికంటే ప్రధానంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. కల్తీపాల ద్వారా దేశంలో కోట్లాది మంది అనారోగ్యం బారినపడుతున్నట్లు భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికారి సంస్థ సర్వేలో వెల్లడైంది. చక్కెర, ఉప్పు, గంజిపొడి, బియ్యపు పిండి, యూరియా, గ్లూకోజ్,హైడ్రోజన్ పెరాక్సైడ్, కాస్టిక్ సోడా, వంటసోడా, డిటర్జెంట్, మైలమన్‌పొడి, నూనె తదితర పదార్థాలతో కల్తీ పాలను తయారు చేస్తున్నారు. కల్తీ పాలు తాగితే అజీర్తి సమస్యలతో ప్రారంభమై కడుపునొప్పితోపాటు మూత్రపిండాలు, కాలేయం, నాడీవ్యవస్థపై ప్రభావం పడుతుంది. రసాయనికాలతో కూడిన పాలు దీర్ఘకాలం తీసుకుంటే కేన్సర్‌వచ్చే ప్రమాదంఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.ఇక పాలల్లో చిక్కదనం రావాలని ఇటీవల కాలంలో ప్రొటీన్‌శాతాన్ని పెంచేందుకు ప్రమాదకరమైన మైలమన్ రసాయన పొడిని కలుపుతున్నారు. 2008లో చైనాలో ఈ రసాయనిక పొడులు కలిపిన పాలుతాగి మూడులక్షల మందికిపైగా పిల్లలు అస్వస్థలకు గురయ్యారు. అందులో కొందరు చిన్నారులు మృత్యువాతపడ్డారు. అది ప్రపంచ వ్యాప్తంగా కలకలంరేపింది.ఆ దేశపు ప్రభుత్వం పటిష్టమైన, కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది. మనదేశంలో మహారాష్ట్రలో 2019లో పాలల్లో మైలమన్ పొడిని కలిపినట్లు పరీక్షల్లో బయటపడింది. ఇక క్రిమిసంహారక మందులు పిచికారి చేసిన మేతను పశువులకు వేయడంతో దుష్ప్రభావాలకు కారణాలవుతున్నాయి. మరికొన్ని సందర్భాల్లో పాడిపశువులకు గాలికుంటు లాంటి వ్యాధులు సోకినప్పుడు,అనారోగ్యానికి గురైన కొన్ని మందులు వాడినపుడు పాలు పితకకూడదు. కానీ అవేమీ పాటించడం లేదు. ఇలాంటి ఎన్నో కారణాలతో పాలు కల్తీ అయిపోతున్నాయి. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. దేశ ప్రజలకు విక్రయించే పాలల్లో అరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది.యేడాది యేడాదికి పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆస్థాయిలో జరగడం లేదు. ప్రస్తుత లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా ముప్పైశాతం లోటు కన్పిస్తున్నట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. వేసవి కాలంలో ఇది మరింత పెరుగుతుంది. హోటళ్లల్లో విక్రయించే పన్నీర్‌బటర్ మసాల కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్ జార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లో తనిఖీ చేస్తే భారీఎత్తున కల్తీ జరిగినట్లు ఎఫ్ఎఫ్ఎస్ఐ వెల్లడించింది. తెలుగు రాష్ట్రాల్లో కల్తీ చేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడ్డారు. ఒక పాలవ్యాపారి ఇంటిపై దాడి చేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారు చేసిన కృత్రిమ పాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామాల నుంచి వచ్చే పాల అమ్మకందార్లు ఏనీళ్లను అంటే ఆ నీళ్లను పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్, తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంత

## ఒక్క మాట

ప్రభావం పడుతుందో గుర్తించడం లేదు. పాల ఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. భారీఎత్తున చిన్న,సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలుఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు.అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో ఎనభైశాతంమంది రైతులు పాడిపశువులను అమ్ముకున్నారు.పాలరైతులకు ఇచ్చే ప్రోత్సాహకాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. గ్రామాల నుంచి కాకుండా పట్టణాలు, నగరాల నుంచి గ్రామాలకు ప్యాకెట్ పాలు సరఫరా అయ్యే దురదృష్టపు రోజులు దాపురించాయి. ప్రభుత్వ ఆధీనంలో నడుపుతున్న డయిరీలు నష్టాల ఊబిలో దిగబడిపోతున్నాయి. ప్రభుత్వం వద్ద ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం, పాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురించాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితే తప్ప కోట్లాది గ్రామీణ పేదలపరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. పాల ఉత్పత్తికి అది ఒకమార్గం. కానీ స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో దేశంలో ఆనాడు సదుపాయం లేకపోవడంతో పాలపొడిని తయారుచేస్తేనే వర్షాకాలంలో మిగులు, ఎండాకాలంలో కొరతను అధిగమించి రైతులకు గిట్టుబాటు ధరను కల్పించవచ్చుననే అభిప్రాయాలు వెల్లడయ్యాయి. నెదర్లాండ్ నుంచి కంపెనీ ప్రతినిధులు మనదేశానికి వచ్చి అప్పటి దేశ పరిస్థితులు పరిశీలించి బహిరంగ మరుగుదొడ్ల వల్ల వాతావరణం అంతా బ్యాక్టీరియాతో కలుషితమైందని ఆవు పాలు తప్ప గేదెపాలతో కండెన్సీ పాలను తయారు చేయలేమని నిస్సహాయత వ్యక్తం చేశారు. ఆనాడు సర్దార్‌వల్లభాయ్ పటేల్ ప్రోత్సాహంతో కురియన్ రంగప్రవేశం చేసి గేదెపాలతో పాశ్చాత్య దేశాలకు దీటుగా కండెన్సీ పాలను తయారు చేశారు.నిజం చెప్పాలంటే భారతదేశంలో క్షీరవిప్లవానికి నాందిపలికిన వ్యక్తి కురియన్.

ఇక్కడ కురియన్ గురించి కొంత ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. కేరళ రాష్ట్రానికి చెందిన కురియన్ అమెరికాలో చదువు పూర్తి చేసుకొని గుజరాత్‌లో ఆనంద్ అనే గ్రామానికి ఒక చిన్న పరిశ్రమలో ఉద్యోగిగా చేరాడు. సర్దార్‌వల్లభాయ్ పటేల్ సహచరుడు కేశవ్‌భాయ్ పటేల్ కురియన్‌లో దాగివున్న అసాధారణ ప్రతిభను గుర్తించి అప్పటికే గ్రామాల్లో నష్టాల ఊబిలో నడుస్తున్న పాల ఉత్పత్తిదారుల సంఘం నిర్వహణకు సహకరించమని అభ్యర్థించారు. ఆయన అందుకు ముందుగా నిరాకరించినా ఆ తర్వాత అంగీకరించి భాగస్వామ్యం కావడంతో ఆ పాలసంఘాల ఆర్థిక పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది.దశలవారీగా పాల ఉత్పత్తి ఉద్యమం గుజరాత్ రాష్ట్రమంతా విస్తరించి ఢిల్లీకి చేరింది. ఆనాటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ కూడా కొంతవరకు ప్రోత్సహించారు.ఆ తర్వాత ప్రధానిగా వచ్చిన లాల్‌బహదూర్ శాస్త్రి ఈ విషయం తెలుసుకొని అందులో నిజానిజాలను క్షేత్రస్థాయికి వెళ్లి చూడాలని ఆ గ్రామంలోని ఒక రైతు ఇంటికి వెళ్లాడు. కానీ ఆ రైతుకు తన ఇంటికి వచ్చింది ఎవరో తెలియదు. ఆ రాత్రి శాస్త్రి రైతు ఇంట్లోనే ఉండి ఆ కుటుంబం మొత్తానికి కావలసిన రొట్టెలు తానే స్వయంగా చేసి ఇచ్చారు. అలా వారిని మాటల్లోకి దింపి పాలఉత్పత్తిలోని సాధకబాధకాలను,ఎలా వారు విజయపథంలో నడిచింది తెలుసుకున్నారు.మరుసటి రోజు ఉదయం అధికారులు వచ్చిశాస్త్రిని కలిసేవరకు తమ ఇంటికి వచ్చింది, తమతో గడిపింది దేశ ప్రధాని అనే విషయం ఆ రైతుకు కానీ, గ్రామ ప్రజలకు తెలియదు. అక్కడ పరిస్థితులు గమనించిన శాస్త్రి నేషనల్ డయిరీ డెవలప్‌మెంట్ బోర్డును స్థాపిస్తానని, దానికి నేతృత్వం వహించేందుకు ఢిల్లీకి రమ్మని ఎంత నచ్చచెప్పే ప్రయత్నం చేసినా కురియన్ మర్యాదపూర్వకంగా తిరస్కరించారు. తాను ఢిల్లీ రాలేనని, వచ్చినా ఉపయోగం ఉండదని అక్కడ అధికారులు తప్ప పాల రైతులు ఉండరని కురియన్ శాస్త్రికి సూటిగా చెప్పాడు.అందులోని వాస్తవాన్ని గ్రహించిన లాల్‌బహదూర్ శాస్త్రి నేషనల్ డయిరీ డెవలప్‌మెంట్ బోర్డు కేంద్ర కార్యాలయాన్ని ఢిల్లీలో కాకుండా కురియన్ ఉంటున్న ఆ గ్రామంలోనే నెలకొల్పి సారథ్యం,బాధ్యత ఆయనకి అప్పగించారు. ఒక వ్యక్తి త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేస్తే ఎంత మేలు చేయవచ్చో కురియన్ చేతల్లో చేసిచూపించారు. గుజరాత్ పాలసహకార సంఘాలఉత్పత్తి ఆనాడు కేవలం రెండు వందల నలభైఏడు లీటర్లు మాత్రమే. ఇప్పుడది ఆరేడు వందల కోట్ల లీటర్లకు చేరుకుంది. ప్రపంచంలో భారీగానే పాలఉత్పత్తిని చేసి భారతదేశానికి ఖ్యాతిగడించింది.అమూల్ బ్రాండ్‌కు విశ్వవ్యాప్తంగా గుర్తింపు లభించింది. కురియన్ సాధించిన క్షీర విప్లవంవల్ల దేశంలో కోట్లాది రైతు కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడ్డాయి. ఒకనాడు ఉండటానికి చిన్న ఇల్లు ఇవ్వడానికి ఇష్టపడని ఆ గ్రామప్రజలకు ఆ తరువాత ఆయన ఆరాధ్యదైవం అయ్యారు. కురియన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి. అంతటి అంకితభావంతో పనిచేయకపోతేపోయారు ఆ బాటలో పయనించే దిశగా పాలకులు అడుగులు వేస్తే పాల ఉత్పత్తి పెరిగి కల్తీ బెడద తగ్గిపోతుంది. ●

# కోర్టు తీర్పులతోనే భారత ప్రజాస్వామ్య నడక!


ఐ.ప్రసాదరావు

భారతదేశంలో అత్యున్నతంగా పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలన అందరికీ అందించాలనే ఉద్దేశంతో స్వాతంత్ర్య సమర యోధులు, మన రాజ్యాంగ నిర్మాతలు ఆశించారు.దానికి అనుగుణంగా డాక్టర్ బి.ఆర్‌అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి మనకు అందించారు.కొన్ని దశాబ్దాలపాటు ముఖ్యంగా ప్రజాప్రతినిధులు సేవానిరతితో పనిచేశారు. నైతిక, ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, ఫెడరల్ ఆశయాలసాధనకై కృషి చేశారు.మంచి చట్టాలు చేశారు. ప్రజాస్వామ్య గౌరవాన్ని కాపాడారు. ఆత్మసాక్షిగా పనిచేశారు. అందుకే రైలు ప్రమాదంజరిగితే లాల్ బహదూర్‌శాస్త్రి నైతిక బాధ్యతవహిస్తూ రాజీనామా చేసి తనపై ఉన్న గౌరవాన్ని మరింత ఉన్నంతగా తీర్చిదిద్దుకున్నారు.మరి నేటి మన ప్రజాస్వామ్యదేశంలో ప్రజాప్రతినిధులుగా ఉన్నవారు ఏ ప్రజాస్వామ్య, నైతిక విలువలతో ప్రవర్తిస్తున్నారో అవలోకనం చేసుకోవాల్సిన అవశ్యకత ఉంది. ముఖ్యంగా 1958 నుంచే అధికార పార్టీలకు కార్పొరేట్ సంస్థలు, వ్యక్తులు భారీ స్థాయిలో విరాళాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న తరుణంలోనే జస్టిస్ చాగ్లా తన తీర్పుతో ముకుతాడు వేయడం జరిగింది. కారణం కార్పొరేట్ వ్యక్తులకు ప్రభుత్వం లొంగి,వారికి అనుకూలమైన విధానాలు,చట్టాలుచేసి,సామాన్య ప్రజలను గాలికి వదిలేస్తుందని, ప్రజాస్వామ్యాన్ని పక్కదోవ పట్టిస్తుందని భావించారు. అయితే 1968 నుంచి భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో అనేక వక్రమార్గాలు వేళ్లనుకూంటూ నేడు బడా పారిశ్రామికవేత్తలకు, సంస్థలకు అనుకూలంగా పనిచేసే ప్రభుత్వాలు అటుకేంద్రంలోనూ, ఇటు రాష్ట్రాలలోనూ కొలువు తీరుతున్నాయి. 1990-91 నుంచి దేశంలో ఆచరణలోకి వచ్చిన సరళీకృత ఆర్థిక విధానాలు మరింత వేగంగా అన్నిరంగాల్లో అమలు చేయడంతో మొత్తం రాజకీయ పార్టీలు, నాయకులు పెద్దఎత్తున కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిపోయింది. వాస్తవానికి నేడు మనదేశంలో శాసనసభల్లో, పార్లమెంటు సభ్యుల్లో ఎక్కువ మంది వ్యాపారవేత్తలు, కార్పొరేట్ వ్యక్తులు, ధనికులున్నారు అంటే అతిశయోక్తి కాదు. అందుచేతనే భవిష్యత్తులో తమ అడుగుజాడల్లో నడిచే ప్రభుత్వాలే కేంద్రంలో, రాష్ట్రాల్లో ఉండాలనే ఉద్దేశ్యంతోనే వారికి అనుకూలమైన చట్టాలు తయారు చేయించుకుంటున్నారు. వీరికి ఉపయోగపడే రాజకీయ పార్టీలకు వివిధ రూపాల్లో ఎన్నికలవేళ భారీ విరాళాలు వివిధరూపాల్లో అందిస్తున్నారు.దీనిలో భాగంగా గతంలో కేంద్రప్రభుత్వం చేసిన వ్యవసాయ చట్టాలు, ఎన్నికల బాండ్లు, నూతన పెన్షన్ స్కీమ్, లేబర్ కోడ్ సవరణ చట్టాలు తదితరమైనవి. అందుచేతనే ప్రజలకు, ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులకు, రైతులకు వివిధ వర్గాల వారికి నష్టం వాటిల్లే చట్టాలపై తరచూ ఆయా ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ప్రస్తుతం దేశరాజధాని న్యూఢిల్లీలో జరుగుతున్న రైతులు నిరసనలు, దేశవ్యాప్తంగా బంద్‌లు, 'హిట్ అండ్ రన్' చట్టానికి వ్యతిరేకంగా లారీ, ట్రక్కుల వారి ఆందోళన, సి.పి.యస్ రద్దు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికవర్గం ఆందోళనలు, నూతన లేబర్ కోడ్ వ్యతిరేకంగా శ్రామికులు ధర్నాలు, కొన్ని వర్గాల వారిని అణచివేసే ధోరణులకు వ్యతిరేకంగా మణిపూర్‌లో ఆందోళనలు, ఇంకా నిరుద్యోగం, అధిక ధరలు వంటి వాటిపై అనేక పోరాటాలు రోజురోజుకు ఉధృతం అవుతూ, దేశం అంతా అలజడులతో నిండిపోతుంది. కానీ మనదేశం అభివృద్ధి చెందుతున్నది అని నేటిపాలకులు ఊదరగొడుతూ ఉపన్యాసాలుఇస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ 'న్యాయస్థానాలే' కీలకపాత్రపోషిస్తూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను తమ తీర్పులతో నియంత్రణ చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఇటీవల కాలంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న చట్టాలను రద్దు చేస్తూ సంచలన తీర్పు ఇస్తున్నారు. తాజాగా 'ఎలక్టల్ బాండ్ల రద్దు తీర్పుప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటు, శాసనసభ్యులు, శాసనమండలి సామాన్య ప్రజలకు అవసరమైన చట్టాలు చేయాలి. ప్రజల సామాజిక ఆర్థిక స్థాయినిపెంచి, అందరూ సమాన అభివృద్ధి, ఐక్యరాజ్యసమితి కోరుకుంటున్నట్లు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరే విధంగా ప్రజాస్వామ్య వ్యవస్థలు పనిచేయాలి.కానీ నేడు ప్రజాస్వామ్య వ్యవస్థలు కార్పొరేట్ సంస్థలకు, వ్యక్తులకు లాభాలు చేకూర్చే విధానాలు అమలు చేస్తూ, సామాన్య ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు.అందుచేతనే వివిధ ఆందోళనల ద్వారా ప్రజలు, స్వచ్ఛంధ సంస్థలు తమ బాధలు, ఇబ్బందులు 'పిల్' వివిధ న్యాయ పద్ధతుల ద్వారా న్యాయస్థానాలను ఆశ్రయించి ఏకపక్షంగా చేస్తున్న చట్టాలను రద్దుచేయించుకోవడం సర్వసాధారణం అయిపోతున్నది. కొన్ని సందర్భాల్లో సుమోటోగా కొన్ని కేసులు నమోదుచేసి విచారణ జరుపుతున్నారు.ప్రజాప్రతినిధులు తమకు సహకరించే కార్పొరేట్ వ్యక్తులకు, కొన్ని ఇతరసంస్థలకు అనుకూలంగా పనిచేయడానికి సిద్ధపడుతున్నారు. అందుచేతనే భారత రాజ్యాంగ నియమాలు, ఆశయాలు, ప్రజాస్వామ్య లౌకికసామ్యవాద ఫెడరల్ విధానాలు సక్రమంగా అమలు చేయడానికి సాక్షాత్తు న్యాయవ్యవస్థలే నేడు మన ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నాయంటే అతిశయోక్తికాదు. ●

# ఢిల్లీ సరిహద్దులో అన్నదాతల ఆందోళన

జాజుల దినేష్

రెండువేల ఇరవైలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏడాదిపాటూ రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళనలు చేశారు. అప్పట్లో మూడు కీలక వ్యవసాయ బిల్లుల సవరణను కేంద్రం వెనక్కి తీసుకుంది. ఇప్పుడు మళ్లీ ఆందోళనకు రైతులు సిద్ధమయ్యారు. ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ రాష్ట్ర రైతు సంఘాలు 'మెగా మార్చ్' నిర్వహించనున్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు తమ ఇతర డిమాండ్లు పరిష్కరించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు యునైటెడ్ కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చాతోపాటు మరికొన్ని రైతు సంఘాలు దాదాపు 200కుపైగా రైతుసంఘాలు 'చలో ఢిల్లీకి' మార్చ్ నిర్వహించ తలపెట్టాయి.2021లో రైతులు తమ ఆందోళనను విరమించుకున్నప్పుడు పెట్టిన షరతుల్లో తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ పార్లమెంటు ఎదుట నిరసనకు సిద్ధమయ్యాయి. ఇప్పుడు తమ డిమాండ్ల సాధనకు మరోసారి హస్తినబాట పట్టేందుకుసిద్ధమయ్యారు.ఈ క్రమంలోనే వివిధరాష్ట్రాల నుంచి ఢిల్లీకి మెగామార్చ్ నిర్వహించాలని నిర్ణయించారు.ఈక్రమంలోనే రైతుల ఉద్యమాన్ని అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం అన్నిరకాల ముందస్తు చర్యలతో సిద్ధం అయింది. ఇందులో భాగంగానే మార్చి 12వ తేదీవరకు నెల రోజుల పాటు ఢిల్లీలో 144 సెక్షన్ విధిస్తూ పోలీసులు ఆదేశాలు జారీచేశారు. ఢిల్లీలోకి రైతులు ప్రవేశించకుండా కొన్ని ప్రాంతాల్లో సరిహద్దులను మూసివేసింది. ఇక మరికొన్ని సరిహద్దుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి భారీ భద్రతా బలగాలను రంగంలోకి దింపింది. శాంతి, భద్రతల సమస్య తలెత్తవచ్చన్న ఆందోళనల నేపథ్యంలో నిర్ణయం తీసుకున్నామని ఢిల్లీ పోలీసులు తెలిపారు. రైతుల నిరసనల కారణంగా ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశంతో పాటు హింస చెలరేగే అవకాశం ఉందన్న ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. డిమాండ్ల



సాధన కోసం దేశవ్యాప్తంగా రైతులు మరోసారి కదం తొక్కేందుకు సిద్ధం అయ్యారు. ఈ క్రమంలోనే దేశ రాజధాని చలో ఢిల్లీకి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే అసలు రైతులు ఎందుకు ఆందోళన చేస్తున్నారు. రైతుల డిమాండ్లలో మరికొన్ని ఉన్నాయి. 2020-21లో తమపై పెట్టిన కేసుల్ని తొలగించాలనీ, లిఖింపూర్ ఖేరీ ఘటనలో బాధితులకు న్యాయం చేయాలని, 2023ఎలక్ట్రిసిటీ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని, ఎమ్ఎస్‌పిపై స్వామినాథన్ కమిషన్ రిపోర్టును అమలు చేయాలని, దేశవ్యాప్తంగా రైతులు, రైతుకూలీల రుణాలను మాఫీ చేయాలని, ప్రపంచ వాణిజ్య సంస్థ నుంచి భారత్ తొలగాలనీ,వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులపై ఇంపోర్ట్ డ్యూటీ తగ్గించడం మానుకోవాలనీ, ఇంపోర్ట్ డ్యూటీ పెంచి దేశీయ రైతులను కాపాడాలనీ ఇలా చాలా డిమాండ్లను రైతులు వినిపిస్తున్నారు. అన్నదాతలు ట్రాక్టర్ ర్యాలీని 13న ఉదయం ప్రారంభించారు.పంజాబ్ ఫతేగడ్ సాహిబ్ నుంచి వేలాదిమంది రైతులు ట్రాక్టర్లతో ఢిల్లీ బయలుదేరారు. కొన్ని బృందాలుగా ఇంద్రప్రస్థ దిశగా కదిలింది. దీంతో దేశ రాజధాని సరిహద్దుల్లో పరిస్థితి ఉద్రిక్తంగా మారిపోయింది.వాహనాల రాకపోకలకు అంతరాయం కూడా ఏర్పడింది. సుదీర్ఘ ఆందోళనకు సిద్ధపడి అందుకు తగిన ఏర్పాట్లను చేసుకుని వచ్చినట్లు రైతులు వెల్లడించారు. ఆరు నెలలకు సరిపడే సామాగ్రి, వాహనాలకు డీజిల్‌ను తమవెంట తెచ్చుకున్నామని పంజాబ్‌కు చెందిన రైతులు తెలిపారు. సాగు చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల పాటు ఆందోళన నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. తమ సహనానికి పరీక్ష పెట్టినా డిమాండ్లు నెరవేరే వరకు నిరసనను కొనసాగిస్తామని తెలియ చేస్తున్నారు. రైతులను అరెస్టు రూపంలో అరికట్టడం సాధ్యపడదు అని చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించారు. డ్రోన్ల సహాయంతో టియర్ గ్యాస్‌ను ప్రయోగించడంతో, ఆందోళనకారులు తలోదిక్కు పరుగులుతీశారు.అయినా వెనక్కి తగ్గని అన్నదాతలు గతంలో నిరసన తెలిపిన రైతులు ప్రభుత్వం ఇచ్చిన హామీలతో విరమించారు. అసలు ఆ హామీల అమలు ఎక్కడి వరకు వచ్చింది.మరి నేటి రైతుల ఆందోళనలపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందో అని దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ●

# శ్రీరామనామ సప్తాహ మహోత్సవాలు

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త : స్థానిక బ్రాడీపేటలోని శ్రీ సీతారామాంజనేయ నగర సంకీర్తన సంఘం,శ్రీ సిద్ధేశ్వర పీఠ పాలిత ఓంకారక్షేత్రం కార్యదర్శి నంబూరు వెంకట శ్రీమన్నారాయణమూర్తి మరియు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 90వ శ్రీరామనామ సప్తాహ మహోత్సవాలు 94వ సంఘ వార్షికోత్సవాల్లో రెండోరోజు నిత్యపూజలు, పారాయణాలు, రథసప్తమిని పురస్కరించుకొని ప్రాంగణంలోని సూర్యనారాయణ స్వామికి,గాయత్రి,భువనేశ్వరి అమ్మవార్లకు ప్రత్యేకార్చనలు చేశారు.కళ్యాణాల్లో



గోగా రంగనాథుల,సువర్చలా సమేత ఆంజనేయ స్వామికి కనులపండువగా రుత్విక్కుల వేదమంత్రాల నడుమ కళ్యాణాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.విశేష హారతి మంత్రపుష్పం అనంతరం తీర్థప్రసాద వితరణ జరిగింది. భక్తులు విశేషంగా పాల్గొని కళ్యాణ మూర్తులను సేవించుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు.సాయంత్రం భక్తి సంగీతంలో బాలసుబ్బారావు భక్తి గీతాలు,అనంతరం మంచికంటి సత్యవతి శ్రీమద్వాల్మీకి విరచిత శ్రీమద్ రామాయణం ప్రవచనం ప్రారంభిస్తూ



దశరథ మహారాజు కుమారుల కళ్యాణ ఘట్టాన్ని అత్యంత రమణీయంగా వివరించారు. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణమూర్తి మాట్లాడుతూ 17వ తేది రుక్మిణి సమేత శ్రీకృష్ణ స్వామికి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## డాక్టర్ గొళ్ళమూడికి చిరుసత్కారం

గుంటూరు విద్య, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త : 2014నుంచి 2017వరకు వేలాది మంది దళిత మహిళ సహకారంతో (ఇద్వా),అలుపెరగని పోరాటం చేసి ప్రపంచంలోకెల్లా అత్యంత ఎత్తైన అంబేద్కర్ 125అడుగుల విగ్రహ సాధనకు కృషిచేసిన డాక్టర్ గోళ్ళమూడి రాజసుందర బాబుకి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు కిషోర్,అత్యంత ప్రతిభావంతుల చైర్మన్ బందెల కిరణ్‌రాజు,అంబేడ్కర్ ఆశయ సాధన సమితి జాతీయ అధ్యక్షులు కాల్వరవి ఆధ్వర్యంలో



చిరుసత్కారం జరిగింది. కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఈనెల 27వ తేది జరిగే దీక్షా శిబిరంలో డాక్టర్ గోళ్ళమూడి రాజ సుందర్‌బాబును ఘనంగా సత్కరిస్తామని ఆంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు కాల్వ రవి తెలిపారు.కార్యక్రమంలో ఆలిండియా ఎస్సీ,ఎస్టీ వేదిక రాష్ట్ర అధ్యక్షులు తిప్పాబత్తిని గోవిందు, చార్వాక యూత్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చిన్నం డేవిడ్ విలియమ్స్,అంటరానితన నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుజ్జర్లపూడి వాల్టాక్,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కిషోర్ మాట్లాడుతూ డాక్టర్ గోళ్ళమూడి చేసిన పోరాటాలకు సాధించిన ఫలితాలకు ఈనెల 27న అన్ని సంఘాలను కలుపుకొని ఘనంగా సత్కరిస్తామని అన్నారు.

## దామోదరం సంజీవయ్య సేవలు మరువలేనివి..

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త : విలువలు గల రాజకీయ నాయకుడిగా దేశం తొలిదళిత ముఖ్యమంత్రిగా,కేంద్రమంత్రిగా,ఏఐసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన దామోదరం సంజీవయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి అని ఆయన సేవలు మరువలేనివని అవగాహన సంస్థ ఆరోగ్యసభ బృంద



సభ్యులు నివాళులర్పించారు.సభలో విశ్రాంత ఇంజనీర్ ఎస్.సదాశివప్ మాట్లాడుతూ రాజకీయాలంటే రాజీప డదం, సంపదను పోగేసుకోవడం, కుర్చీకోసం కొట్టాడుకోవడం కాదని, నమ్మిన విలువల కోసం జీవితాంతం నిలబడుచేసిని ఆచరణలోచూపిన ఆదర్శనేత దామోదరం సంజీవయ్య అన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ దళితుడిగా జీవితంలో ఎంతో వేదనను పీడనను అనుభవించినా ఏనాడు తన ఆత్మవిశ్వాసాన్ని ఆత్మగౌరవాన్ని వదులుకోని మహానాయకుడిగా దామోదరం సంజీవయ్య చరిత్రలో నిలిచిపోయారన్నారు.ఏపీ సీఎంగా ఉండగా రిక్షాలో అసెంబ్లీకి వెళ్లేవారని,ఆయనమృతి చెందే వరకు ఆయనకున్న ఆస్తి దుస్తులు,భోజనం చేసేందుకు ఒక పళ్లెం,గ్లాసు తప్ప మరొకటి లేవన్నారు.కార్యక్రమంలోచంద్రశేఖర్,జస్టిస్ గుప్త తదితరులు నివాళులర్పించారు.

## ఘనంగా బాసర విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకలు

గుంటూరు విద్య, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త : బాసర విద్యాసం స్థల 17వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.క్రమశిక్షణాయుత విద్యతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని ప్రకృతి కవి గోళీశాల జయరాజు అన్నారు.శుక్రవారం స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో బాసర విద్యాసంస్థల 17వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న జయరాజు మాట్లాడుతూ కాలం చాలా విలువైనదని



విద్యార్థులు దాన్ని సద్వినియోగం చేసుకుంటూ వారి విద్యాభ్యాస కాలంలో మరింతగా ఉజ్వల భవిష్యత్తు కొరకు విద్యాభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా పాల్గొన్న సినీ నటుడు, రచయిత ,దర్శకులు చిట్టినేని లక్ష్మీనారాయణ, సైకాలజిస్ట్, గణిత శాస్త్ర అధ్యాపకులు సాధినేని శ్రీనివాసరావులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక క్రీడల పట్ల కూడా ఆసక్తి చూపాలని పేర్కొన్నారు.అనంతరం బాలబాలికలు ప్రదర్శించిన పలు సాంస్కృతిక,దేశభక్తి నృత్య కార్యక్రమాలు ఆహుతులనే కాకుండా పిల్లల తల్లిదండ్రులను కూడా ఎంతో ఆశ్చర్యపరిచాయి. వార్షికోత్సవ సంబరాలు ఆసాంతం విద్యార్థుల కేరింతలతో ఆనందోత్సవాల మధ్య ఉత్సాహంగా జరిగాయి.బాసర విద్యాసంస్థల చైర్మన్ సాధినేని మురళీమోహన్‌రావు,డైరెక్టర్ సాధినేని రాధా తదితరులు పాల్గొన్నారు.

## రామరాజు ఫౌండేషన్,వాగ్దేవి సంగీత నిలయం వీణా ఝురి

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త : సా ్థనిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని పద్మావతి కళ్యాణమండపం వేదికగా రామరాజు ఫౌండేషన్ మరియు వాగ్దేవి సంగీత నిలయం,గుంటూరు వారి ఆధ్వర్యంలో నేటి నుంచి ఉదయం 8నుంచి రాత్రి 8గంటల వరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు రామరాజు శ్రీనివాస్ తమ కార్యాలయంలో తెలిపారు.శ్రీనివాస్ మాట్లాడుతూ ఉదయం 8నుంచి సాయంత్రం 4గంటల వరకు రామరాజు లక్ష్మీ శ్రీనివాస్,రవికిరణ్,భారతీదేవి,శ్రీవిద్య,పద్మ చక్రవర్తి,నాగలక్ష్మీ,శశిధర్,సరయు శ్రీ మాల్కోన్స్, సుజన,ఫల్గుణ్ వీణా కచేరీలు,4గంటలకు వీణలపై పంచరత్న సేవ అనంతరం ప్రముఖ వీణా కళాకారులు డి.శ్రీనివాస్,హైదరాబాద్ వారి వీణా కచేరీ,సభా కార్యక్రమం జరుగుతాయని అన్నారు.పద మ్మశ్రీ డాక్టర్ ఈమని శంకరశాస్త్రి స్మారక పురస్కారంతో డి.శ్రీనివాస్‌ను సత్కరిస్తున ్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొంటారని తెలుపుతూ సంగీతాభిమానులు, కళాకారులు,భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని కార్యక్రమంలో పాల్గొని కళాకారులను ఆశీర్వదించాలని అన్నారు.







## 'రోగులకు మరింతగా ఆరోగ్యసేవలు'

గుంటూరు విద్య, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త : కాకానిరోడ్డు లోని శ్రీవైష్ణవి హాస్పటలో ఈనెల 18వ తేది ఉదయం 11.15 నిమిషాలకు ప్రారంభిస్తున్నట్లు ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ కిలారి సునీల్ కుమార్,డాక్టర్ చంద్ర రాధికారాణి పేర్కొన్నారు.

# గుంటూరు వార్త



## 'గ్లోబల్ సవాళ్లను విద్యార్థులు సమర్థవంతంగా ఎదుర్కోవాలి'



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సమక్షంల శుక్రవారం ఎడెక్స్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీఎం మాట్లాడారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని విశ్వవిద్యాలయాల



ఉపకులపతులతో మాట్లాడిన సీఎం విద్యార్థులు సవాళ ్ళను అధిగమించే స్థాయికి ఎదగాలని సూచించారు.ఈ ఒప్పందంలో భాగంగా ఎడెక్స్ సంస్థ అందించే ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీల్లో ని 2వేలకు పైగా సర్టిఫికేట్ కోరు ్సలను విద్యార్థులకు ఉచితంగా అందించనున్నారు.విద్యార్థులను గ్లోబల్ సూ ్టడెంట్స్‌గా తీర్చిదిద్దే లక్ష్యంగా ఈ అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు పేరొ ్కన్నారు.సైన్స్,ఆర్ట్ ్స,ఇంజనీరింగ్,ఫార్మసీ,ఆర్కిటెక్చర్ కోర్సులు సంబంధించిన సబ్జెక్టులు ఉన్నాయని పేర్కొన్నారు.అనంతరం ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ వర్సిటీలోని విద్యార్థులు కూడా ఎడెక్స్ అందించే కోరు ్సలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తద్వారా నైపుణ్యాలను పెంపొందించుకొని ప్రపంచ స్థాయిలో స్థిరపడాలని సూచించారు.రెక్టార్ ఆచార్య వరప్రసాద మూర్తి,రిజిస్ట్రార్ ఆచార్య కరుణ,ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య,ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాస్‌రెడ్డి,వికసిత్ భారత్ ప్రోగ్రాం అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉమాశంకర్,ఇంజనీరింగ్ కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ తౌసిఫ్ అహ్మద్,డాక్టర్ పుణ్యశేఖర్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజారోగ్యం కాపాడటంలో ఫార్మాసిస్టుల పాత్ర కీలకం'

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త : సమాజంలో దినదినాభివృద్ధి చెందుతున్న వివిధ రకాల రోగాలను నియంత్రించే క్రమంలో ప్రజారోగ్యాన్ని కాపాడటానికి ఫార్మాసిస్ఠుల పాత్ర ఎంతో విలువైందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ పేర్కొన్నారు.వర్సిటీలోని ఫార్మసీ కళాశాల్లో జరుగుతున్న జాతీయ సదస్సు రెండోరోజు విజయవంతంగా ముగిసింది.ముగింపు సభకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆచార్య కరుణ మాట్లాడుతూ ఫార్మాసిస్టులు రోగులకు అందించే ఔషదాల్లో దుష్ప్రభావాలు తక్కువగా ఉండే విధంగా





చూసుకోవాలని అందుకు తగిన మోతాదులో ఔషధాలను తయారు చేయాలని సూచించారు.సభాధ్యక్షులు రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణలో ఫార్మాసిస్టులు వెన్నెముక వంటివారని ప్రశంసించారు.రెండోరోజు సదస్సులో రాజస్థాన్ సెంట్రల్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మాధురి చాలంజెస్ అండ్ అడ్వాన్ ్స ఇన్ డ్రగ్ డెలివరీ అనే అంశంపై ప్రసంగించారు.ఆయుష్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి.వెంకటేశ్వర్లు ఆయుర్వేద మందుల తయారీ పరిశోధనలో ఆధునిక పద్దతులు వాటి నిబంధనలు గురించి వివరించారు.985ఆయుర్వేదిక్ ఫార్ములేషన్ రోగ నివారణకు వినియోగిస్తున్నట్లు తెలిపారు.ప్లీనరీ సెషన్స్ అనంతరం ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ,ఫార్మాసిటీ,ఎనాలసిస్,రెగ్యూలేటరీ ఎఫైర్స్,అంశాలపై పోస్టర్ ప్రజెంటేషన్ నిర్వహించారు.సదస్సులో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు,పరిశోధకులకు దృవపత్రాలు అందజేశారు.ముగింపుసభలో సెమినార్ డైరెక్టర్ డాక్టర్ ఎం.గాయత్రి రమ్య,సెమినార్ నివేదికను సమర్పించారు.కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార ్య ప్రమీలరాణి,వర్సిటీ ప్రత్యేక విధుల అధికారి ప్రొఫెసర్ కె.సునీత,ఫార ్మసీ బిఓఎస్ చైర్మన్,చిప్ ్స కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య విద్యాధర కె.వేంకటరమణ,తదితరులు ప్రసంగించారు.సదస్సులో కళాశాల అధ్యాపకులు డాక్టర్ డి.రవిశంకర్‌రెడ్డి,డాక్టర్ యు అన్నపూర్ణ,డాక్టర్ కే,సుజన,డాక్టర్ కె.ఈ.ప్రవల్లిక,కె.విజయ్‌కిషోర్,డాక్టర్ షేక్ మస్తానమ్మ,డాక్టర్ పి.రవి,విద్యార్థులు పాల్గొన్నారు.

## 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ అభివృద్ధితో సూపర్ పవర్‌గా ఎదిగే అవకాశం'

ఆచార ్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త : మిషన్ లెర్నింగ్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజన ్స అభివృద్ధిలో ఆదిపత్యం చేలాయించే ఏదేశమైనా భవిష్యత్తులో సూపర్ పవర్ గా నిలుస్తుందని ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ అన్నారు.బోటనీ అండ్ మైక్రో బయాలజీ విభాగం ఆధ్వర్యంలో మిషన్ లెర్నింగ్ అడ్వాన్స్‌డ్ ఇన్ మైక్రో బయాలజీ అనే అంశంపై రెండు రోజుల జాతీయ కార ్యశాల శుక్రవారం ప్రారంభమైంది.ముఖ్యఅతిధిగా హాజరైన



ఉపకులపతి ఆచార్య రాజ శేఖర్ కార్యశాల ప్రారం భించి మాట్లాడారు, నంసృ ్కతి మరియు సమాజ నిర్మాణానికి నియంత్రిత మనస్సు,శరీరం అవసరం అన్నారు.శరీరం యొక్క దీర్ఘకాలిక అన్వేషణ, మానవత్వం యొక్క కాల ానుగుణ పరిణామం,మనస్సు బ్లాగింగ్ అంశలు శాస్త్రీయ సమాజాన్ని సాంస ్కృతికంగా సామాజికంగా ఆదిపత్యం చేయడానికి కేంద్రాలుగా ఉన్నాయని ప్రసంగించారు.వర్క్‌షాప్ డైరెక్టర్ అమృతవల్లి మాట్లాడుతూ జీవశాస్త్ర పరిశోధనలు మిషన్ లెర్నింగ్,కృత్రిమ మేధస్సు యొక్క ప్రాముఖ్యతను వివరించారు.తాను రూపొందించిన మిషన్ లెర్నింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ లో జీవశాస్త్రంలో పరిశోధన పురోగతి హ్యాండ్‌బుక్‌ను విసి రాజశేఖర్ ఆవిష్కరించారు.ఆరి ్కటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఈ.శ్రీనివాసరెడ్డి,మిషన్ లెర్నింగ్ దాని అనువర్తనాలపై శిక్షణ ఇచ్చారు.సోలేట్ అధ్యక్షుడు డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ నైపుణ్యం సాధించడానికి ఒక ప్రణాళిక ఉండాలనే అంశం మీద ప్రసంగించారు సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.గంగాధర్‌రావు,విభాగాధిపతి ఆచార్య కె.మల్లికార్జున,డాక్టర్ జై.మాధవి, పాల్గొన్నారు.

## 'సుప్రీంతీర్పు పారదర్శకతకు దక్కిన గొప్పవిజయం'

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త : ఎన్నికల బాండ్ల పథకాన్ని కొట్టివేస్తూ సు ప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి గొప్పవరమని పారదర్శకతకు దక్కిన గొప్ప విజయమని అవగాహన సంస్థ సభ ్యులు హర్షం ప్రకటించారు.ఏపి లీగల్ ఫోరం కార్యదర్శి ఎ.హరి మాటా ్లడుతూ ఎన్నికల బాండ్లు చట్ట విరుద్ధమని తక్షణమే వాటి జారీని నిలిపివేయాలని సుప్రీంకోర్టు స్పష్టంచేయడం, సమాచార హక్కు,వాక్ స్వాతంత్ర్యం, భావ





ప్రకటనా సే ్వచ ్ఛను ఎన్నికల బాండ్లు ఉల్లంఘిస్తున్నాయని రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయపడటాన్ని దేశప్రజలందరూ స్వాగతిస్తున్నారన్నారు.పాలకపార్టీ,కార్పొరేట్ నడుమ నీకిది నాకిది తరహాలో క్విడ్‌ప్రోకో కు ఎలకో ్టరల్ బాండ్ల స్కీమ్ దారితీస్తుందన్నవారి ఆందోళనలను,వాదనలను సుప్రీంకోర్టు సమర్థించడం ప్రజాస్వామ్యానికి గొప్ప విజయమన్నారు.కార్యక్రమంలో మేధావుల ఫోరం కన్వీనర్

## 'త్రయి' పుస్తకావిష్కరణ

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికగా శుక్రవారం సాయంత్రం రథసప్తమి పర్వదినం,భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ 30వ వార్షికోత్సవం సందర్భంగా త్రయి పుస్తకావిష్కరణ సభా కార్యక్రమం జరిగింది.సభాధ్యక్షులుగా ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,గ్రంథ సమీక్షకులుగా డాక్టర్ కోగంటి వెంకట శ్రీరంగనాయకి,కె.స్వరాజ్యలక్ష్మీ,నూతలపాటి



తిరుపతయ్య,వెంపటి సత్యనారాయణ,ప్రచురణ కర ్తలు బొల్లేపల్లి సత్యనారాయణ,లలితాంబ దంపతులు,ఆవుల అచ్యుతరామయ్య,కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు,గ్రంధావిష్కర్తగా సీనియర్ న్యూరాలజిస్టు డాక్టర్ నార్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొని త్రయి పుస్తకాన్ని ఆవిష్కరించారు.అనంతరం డాక్టర్ కోగంటి వేంకట శ్రీరంగనాయకి గ్రంధ సమీక్ష చేశారు.తొలుత గోష్టి సభ్యులచే ఆదిత్య హృదయం,విష్ణుసహస్రనామ పారాయణం జరిగింది.

## జాతీయ కార్యశాల గోడపత్రిక ఆవిష్కరణ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త : వర్సిటీలోని డాక్టర్ వైఎస్సార్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల్లోని ఎలక్ట్రికల్ అండ్ ఎల క్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో మార్చి 1,2తేదీల్లో రెండు రోజులు జాతీయస్థాయి వర్క్‌షాప్ నిర్వహిసు ్తన్నట్లు వర్క్‌షాప్ డైరెక్టర్ ఎం.వి.ఉమాశంకర్ తెలిపారు.వర్ ్క‌షాప్‌కు సంబంధించిన గోడపత్రికను శుక్రవారం ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ ఆవిష్కరించారు.రీసెంట్ ట్రెండ్ ్స ఇన్ ఎలక్ట్రికల్ వెహికల్స్ అండ్ స్మార్ట్‌గ్రిడ్స్ అనే



అంశంపై జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య,విభాగాధిపతి డాక్టర్ ఆర్ఎస్ శ్రీనివాస్,డాక్టర్ ఎం.వి.ఉమామహేశ్వరీ,డాక్టర్ బి.డి.రాజాజీ,డాక్టర్ సిహెచ్ రవికుమార్,డాక్టర్ సిహెచ్ పుణ్యశేఖర్,శివకోటిరెడ్డి,ఉదో ్యగులు పాల్గొన్నారు

## రాజధాని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం



తుళ్లూరు, ఫిబ్రవరి16, ప్రభాతవార్తః రాజధాని ప్రాంతంలో ఉన్న సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామని మాజీ హోం శాఖ మంత్రి మేకతోటి సుచరిత అన్నారు. శుక్రవారం తుళ్లూరు మండల పరిధిలోని తాళ్లాయిపాలంలో మేకతోటి సుచరిత విలేకరులతో మాట్లాడుతూ.. వైసీపీ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టాక పలు సమస్యలు తమ దృష్టికి తీసుకువచ్చినట్టు తెలిపారు. వాటిలో ప్రధానంగా రాజధాని ప్రాంతంలోని భూములు లేని నిరుపేదలకు ఇచ్చే నిరుపేద పరిహార భృతిని రైతులకు ఏటా పెంచాల్సి ఉండగా గత ప్రభుత్వం పేదల పట్ల వివక్ష చూపించిందన్నారు. సదరు సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా రైతులతో సమానంగా భృతిని ఏడాదికి రూ.60 వేలకు(నెలకు రూ.5000) పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పేదల పట్ల వైసీపీకి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శమన్నారు. అసైన్డ్ రైతులకు కౌలు చెల్లింపుల్లో నెలకొన్న సాంకేతిక సమస్యలను కూడా పరిష్కరించేందుకు సీఎం సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. రాజధానిలో ఉన్న పేదలకు అందాల్సిన ఇళ్ల స్థలాలు కూడా త్వరలో పంపిణీ చేసేందుకు అడుగులు వేస్తున్నట్టు స్పష్టం చేశారు. ఈ నిర్ణయాల వలన రాజధాని ప్రాంతంలో ఉన్న సుమారు 30 వేల మంది పేద కుటుంబాలకు లబ్ధి జరుగుతుందని తెలిపారు. అదే విధంగా రాజధాని ప్రాంతంలోని రైతులు సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పార్టీలకతీతంగా పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నమన్నారు.



## 18న ప్రత్తిపాటి ఫౌండేషన్ ఉచిత మెగా వైద్యశిబిరం

చిలకలూరిపేట,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: పట్టణంలో ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ఈనెల 18వ తేదిన ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 35వ మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఈమేరకు వైద్యశిబిరం పోష్టర్లను నాయకులతో ఆయన శుక్రవారం ఆవిష్కరించారు.



అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ విజయవాడ సెంటిని అసుపత్రి సౌజన్యంతో ఈ వైద్యశిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మెగా వైద్యశిబిరంలో గుండె, థైరాయిడ్, కిడ్నీలు, జీర్ణాశయ సంబంధిత జబ్బులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. వైద్యబృందాలతో అప్పటికప్పుడే వైద్యపరీక్షలు నిర్వహించి రిపోర్టును అందచేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పేదలు,అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా ప్రత్తిపాటి కోరారు. వైద్యశిబిరం ద్వారా ఎంపికైనవారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయిస్తామని ప్రత్తిపాటి వివరించారు.

## జగన్ నిరంకుశత్వ పాలన:'ప్రత్తిపాటి'

చిలకలూరిపేట,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ నిరంకుశత్వం రోజురోజుకి ప్రజలెవరూ భరించలేని స్థాయికి చేరుతోందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం చీరాల టిడిపి కార్యాలయంలో నిర్వహించన విస్తృతస్థాయి సమావేశంలో రా కదలిరా పర్యవేక్షణ, జన సమీకరణ పై ఇన్‌చార్జి హోదాలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపక్షాలపై వేదింపులు చూస్తుంటే కొన్నిసార్లు రాష్ట్రంలో ఉన్నది ప్రజాస్వామ్యమా లేదా జగన్‌రెడ్డి రాజ్యాంగమో అర్దం కావడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మొన్నటికి మొన్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ సభ విషయంలో హెలికాప్టర్



దిగడానికి అనుమతి నిరాకరించారని, ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అధినేత పర్చూరులో తలపెట్టిన రా కదలిరా యాత్రను అడ్డుకోవాలని వైకాపా శతవిధాలు ప్రయత్నం చేస్తుందని అన్నారు. ప్రతిపక్షాలు, చంద్రబాబు, పవన్ అంటే అంత భయం ఉన్నప్పుడు జగన్ ముందుగానే అధికారం వదిలి పారిపోతే మేలుకదా అని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. అయితే ఎవరూ ఎన్ని అడ్డంకులు సృష్టించాలని చూసినా టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఈనెల 17వ తేదీన ఇంకొల్లులో పాల్గొనే రా కదలిరా కార్యక్రమం విజయవంతం చేసి తీరుతామని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మండలాలు, గ్రామాల నాయకులతో జనసమీకరణ గురించి చర్చించారు. రా కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రత్తిపాటి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## 18న దిల్‌సే ఫౌండేషన్ మెగా రక్తదాన శిబిరం



చిలకలూరిపేట,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: స్వచ్ఛంద సేవాసంస్ధ దిల్‌సే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన పట్టణంలోని ఎస్‌ఎంఎస్ గార్డెన్స్‌లో 6వ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. దీనికి సంబందించిన పోస్టర్‌ను మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు చేతులమీదుగా శుక్రవారం ఆయన నివాసంలో ఆవిష్కరింపచేశారు. శిబిరంలో ముఖ్య అతిధిగా పాల్గొనవలసిదిగా దిల్‌సే ఫౌండేషన్ సభ్యులు ప్రత్తిపాటిని కోరారు.

## ఐఐటిజెఈఈ మెయిన్స్‌లో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

చిలకలూరిపేట,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ కృష్ణవేణి ఐఐటిస్కూల్‌లో చదువుకున్న పూర్వవిద్యార్ధులు ఈ సంవత్సరం 2024-25వ సంవత్సరంలో జరిగిన ఐఐటి జెఈఈ మెయిన్స్‌లో అద్భుతమైన ఫలితాలు సాదించారు. వీరిలో గాదంశెట్టి సంకల్ప్ 99.89శాతం మార్కులు సాధించారు.



అదేవిధంగా నూనె మౌనిక 99.35శాతం, తాళ్లూరి గోపిచంద్ 98.80 మార్కులు సాధించారు. ఈ సంవత్సరం కెకెఆర్ గౌతం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ గుడివాడ వారు నిర్వహించిన పరీక్షలలో 70మంది విద్యార్ధులు 7,8,9క్లాసుల వర్క్‌షాపునకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల గౌరవ సలహదారులు జరుగుల ప్రసాదరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె అంజనరావు తెలిపారు. కాగా ఈ విద్యార్ధులను శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వారు అభినందించారు.


## కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు - పట్టణంలో భారీ ప్రదర్శన

చిలకలూరిపేట,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: కార్మిక, రైతాంగ విధానాలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా శుక్రవారం పలుపార్టీలు, ప్రజాసంఘాల నాయకులు, కిసాన్ మోర్చా-కార్మిక సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపులో బాగంగా గ్రామీణబంద్- పారిశ్రామిక సమ్మెలో బాగంగా పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. సిపిఐ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ప్రదర్శన ఎన్‌ఆర్‌టి సెంటర్, భాస్కర్ సెంటర్, చౌత్రా సెంటర్, మెయిన్‌బజార్, గడియారస్దంభం



సెంటర్‌మీదుగా కళామందిర్ సెంటర్‌వరకు కొనసాగింది.అక్కడ మానవహరాన్ని నిర్వహించి కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడారు. ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబూరావు, సిఐటియు మండల అధ్యక్షుడు పేరుబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలుచేయలేదని,వ్యవసాయం,పరిశ్రమలు, విద్యుత్, అటవి సంపదలను అదాని, అంబాని తదితర కార్పోరేట్ కంపెనీలకు అప్పగిస్తుంచారని అన్నారు. కార్పోరేట్ కంపెనీల లాభాలకు ఆటంకంగా ఉన్నాయని కార్మిక సంఘాలను రద్దుచేసి కార్మిక కోడ్‌ను తెచ్చిందని అన్నారు. రైతాంగ ఉద్యమానికి తలవంచి వ్యవసాయ నల్లచట్టాలను రద్దుచేసి మరొక రూపంలో వాటిని రద్దుచేయాలని చూస్తొందని వారు ఆరోపించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటుధర చట్టాన్ని చేయాలని, కార్మికులందరికి కనీస వేతనం రూ26వేలు చెల్లించాలని, ఉపాధి హామీ పథకం 200 రోజులకు పెంచి రోజుకి వేతనం రూ600 చెల్లించాలని, కౌలు రైతులకు భూ యజమానితో సంభందంలేకుండా పంటరుణాలు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. పెంచిన అధిక ధరలను తగ్గించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ, కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ, నల్లమడ రైతుసంఘం కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమెహన్‌రావు, కౌలు రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై రాధాకృష్ణ, ఎపి మహిళా సంఘం ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం, వివిధ కార్మిక సంఘాలు, వివిధ పార్టీల నాయకులు పేలూరి రామారావు, దాసరి వరహలు, కె చెంచయ్య, చిన యోగయ్య, చినపోలయ్య, కాసా సాంబయ్య, తూబాటి సుభాని, నాయుడు శివకుమార్, షేక్ అల్లాభక్షు, బి భగత్‌సింగ్, బి శ్రీనునాయక్, ముత్తయ్య, లక్షాధికారి, చౌటుపల్లి నాగేశ్వరరావు, అశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విచ్చలవిడిగా ఇసుకదోపిడీ: పెంటేల బాలాజీ



చిలకలూరిపేట,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:య రాష్ట్రంలో ఇసుక, మైనింగ్ దోపిడి యధేచ్ఛగా కొనాసాగుతుందని, అధికార పార్టీనేతలో మాఫియాగా మారి అడ్డుకున్నవారిపై దాడులు చేస్తున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఎపి కో కన్వీనర్ పెంటేల బాలాజీ ఆరోపించారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అక్రమ దందా విషయంలో ఫోటోలు తీస్తున్న అమరావతి విలేకరి పరమేశ్వరరావుపై దాడిచేయటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇది దుర్మార్గపు చర్య అని, ఖచ్చితంగా జనసేన పార్టీ వారికి అండగా నిలబడుతుందని అన్నారు. రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలు కేంద్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలపడం అధికారపార్టీ నేతలు ఇసుక అక్రమ వ్యవహరం బట్టబయలైందని అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటినుండి సామాన్యులకు ఇసుక రేట్లు అందని ఎత్తుకు పెరిగాయని, సరైన విధానం లేకపోవడంతో అధికారంలో ఉన్న నాయకులు ఇసుక బకాసురులుగా మారారని విమర్శించారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో సామాన్యులకు ఇసుక ఎందుకు అందడంలేదో, ఇతర రాష్ట్రాలకు ఇసుక ఎందుకు తరలిపోతుందో సమాధానం చెప్పాలని డిమాండ్‌చేశారు.

# పల్నాడు జిల్లా వార్త



## జిల్లాలో ఏడు అసెంబ్లీ సీట్లు-ఎంపీ స్థానం వైకాపాదే
### -ఎంపీ అభ్యర్థి అనిల్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాలో ఏడు శాసనసభ స్థానాలతో పాటు ఎంపీ స్ధానం తిరిగి వైకాపా అత్యధిక మెజార్టీలతోవిజయం సాధిస్తామని ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు అన్నారు. పట్టణంలో శుక్రవారం వైకాపా ఎంపీ కార్యాలయం వారు ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని వైకాపా ఎమ్మెల్యేలతో కలిసి ఎన్నికల కోసం పక్కగా యాక్షన్ ప్లాన్‌సిద్దం చేసుకుని ముందుకు వెళతామని తెలిపారు. ప్రజలు



సియం జగన్ మోహన్‌రెడ్డిని చూసి ఆయన సంక్షేమ కార్యక్రమాలు అందుకుని వైకాపాకు గత ఎన్నికలలో, ప్రస్తుత ఎన్నికలలో ఓట్లు వేసారని తెలిపారు. ఆయన కోసం వేసిన ఓట్లుతో గెలిచి వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం ఇతర పార్టీలకు వెళ్లటం మోసం చేయటమేనని వివరించారు. తనకు ఘన స్వాగతం పలికిన పల్నాడు ప్రజలకు కృతఙ్ఞతలను అనిల్‌కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అనిల్ రాక పార్టీ శ్రేణులలో కొత్త ఊపు, ఉత్సహం నింపిదన్నారు. ఆయనకు స్వాగతం తెలుపుతూ నిర్వహించిన ర్యాలీ, బహిరంగ సభలకు 30వేల మంది హాజరుకావటం సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా అనిల్‌కుమార్ అన్ని విధాలపల్నాడు ప్రాంతానికి దగ్గరగా ఉంటారని తెలిపారు. సియం జగన్ ఎంతో బలంగా ఉన్న పల్నాడు జిల్లాకు మంచి ఎంపీ అభ్యర్ధిని ఇక్కడకు పంపాటం జరిగిందన్నారు. ఆయనకు అన్ని విధాల ఎమ్మెల్యేలు సహకారం అందిస్తారన్నారు. వ్యక్తిగతంగా, రాజకీయంగా ఎంతో సన్నిహితంగా తమతో అనిల్‌కుమార్ ఉంటారని తమతో పాటు ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## తిరుమల కళాశాల విద్యార్థులకు ఉద్యోగావకాశాలు

నరసరావుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : తిరుమల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్దులు కోయంబత్తూర్‌కు చెందిన ఫెస్ ప్రిప్ అనే సంస్ధలో ఉద్యోగాల ను సాధించారు. శుక్రవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో కళాశాలకు చెందిన 253మంది విద్యార్థులు పాల్గొన్నారు.



సంస్ధ ప్రతినిధులు తొలుతగ్రూప్ డిస్కషన్స్ నిర్వహించారు. అర్హత సాధించిన వారికి డెమో టెస్ట్ నిర్వహించారు. వారిలో మొత్తం 24మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. కళాశాలలో వివిధ బ్రాంచ్‌ల నుండి విద్యార్ధులు ఉద్యోగాలు పొందటం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ తెలిపారు. ఎంపికైన వారికి వార్షిక వేతనం రూ.3లక్షల వరకు ఉంటుందన్నారు. ఉద్యోగాలు సాధించిన వారిని ఆయనతో పాటు కళాశాల ఛైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ అభినందించారు.

## కృష్ణవేణిలో మెడికల్ కోడింగ్ పై వర్క్‌షాపు

నరసరావుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో హెల్త్ కేర్ సంస్ధ ఆధ్వర్యంలో మెడికల్ కోడింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం వర్క్‌షాపులో వక్తలు మాట్లాడుతూ హెల్ టెక్స్ హెల్త్ కేర్ సంస్ధ విద్యార్థులకు వివిధ అంశాలపై ఉదహరణలతో వి విధ అంశాలు చెప్పాటం జరిగిందన్నారు. సంస్ధ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ శిరీషా మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమం ఎంతో ఉపయోగం అని తెలిపారు. డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగాలు సాధించేందుకు ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించిన అంశాలు దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు వ్యక్తిగతంగా తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, జీవితంలో ఎదిగే విధంగా మంచి ఉపాధిమార్గం ఎన్నుకోవాలని ఆర్ శిరీషా సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, డి యేగేశ్వరరావు, జె మల్లారెడ్డి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మ్యాక్స్‌కేర్ సాయి తిరుమల హాస్పిటల్స్‌లో హెర్నియా సమస్యకు పరిష్కారం


నరసరావుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : నరసరావుపేట పట్టణంలోని మ్యాక్స్ కేర్ సాయి తిరుమల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో హెర్నియా కు పూర్తి స్ధాయిలో పరిష్కారం లభిస్తుందని డాక్టర్ వై శివప్రదీప్ తెలిపారు.



స్ధానిక వైద్యశాలలో ఆయన శుక్రవారం మాట్లాడారు. హెర్నియాతో బాధతో ఉన్న వారికి అతి చిన్న శస్త్రచికిత్సతో విముక్తి లభిస్తుందన్నారు. ఈ శస్త్రచికిత్సలో అతి చిన్నగాటు మాత్రమే అవుతుందన్నారు. పేషంట్‌కి ఈ ఆపరేషన్‌లో తక్కువ నొప్పి ఉంటుందన్నారు. ఈ విధానంలో రోగి వేగంగా కోలుకోవడం జరుగుతుందన్నారు. ఎక్కువ రోజులు సైతం వారు తమహాస్పిటల్స్‌లో ఉండే అవసరం లేదన్నారు. అందువలన హెర్నియా కు నిర్వహించే శస్త్రచికిత్స పట్ల అనవసర అపోహలు వద్దన్నారు. నేరుగా మంచి చికిత్స కొరకు తమ మ్యాక్స్ కేర్ సాయి తిరుమల సూపర్ స్పెషాలటీ హాస్పిటల్‌ను సంప్రదించాలని డాక్టర్ వై శివప్రదీప్ కోరారు,.

## 'జొన్నలగడ్డలో రూ.25 కోట్లతో సంక్షేమం-రూ.3కోట్లతో అభివృద్ధి'

నరసరావుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : మండలంలోని జొన్నలగడ్డ గ్రామంలో రూ,25కోట్లతో ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించామనిఅదే విధంగా రూ.3కోట్లకు పైగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలో ఆయన పర్యటించి ఇంటింటికి వెళ్లి అందించిన సంక్షేమ కార్యక్రమాలు లబ్ధిదారులకు వివరించారు. గ్రామంలో జల జీవన్‌మిషన్ పథకంలో రూ.76లక్షలతో ఇంటింటికి మంచినీరు



అందించే కార్యక్రమం చేపట్టిన్నట్లు తెలిపారు. అదే విధంగా గ్రామంలోని రెండు పాఠశాలలను రూ.67లక్షలతో అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. అదే విధంగా రూ.50లక్షలతో సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మించటం జరిగిందన్నారు. సియం వైఎస్ జగన్ నాయకత్వంలో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమం ఇంటింటికి అందించామని తెలిపారు. టిడిపి,జనసేన వంటి పార్టీలు ఎన్ని కలిసి వచ్చిన వైకాపాతో కనీసం పోటికి సైతం ఎన్నికలలో దిగే పరిస్ధితి కనిపించటం లేదన్నారు. మీకు మంచి జరిగితేనే తమ పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేసిననాయకుడు సియం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాత్రమేనని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తొలుత గ్రామంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వారి నుండి ప్రభుత్వ కార్యక్రమాల వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పిరెడ్డి, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 20 కుటుంబాలు 'జనసేన'లో చేరిక

నూజెండ్ల,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: మండలంలోని ముక్కెళ్ళపాడు గ్రామంలోని 20 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను వారికి పార్టీ కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు పసుపులేటి



రజబాబు, కార్యదర్శి చంద్ర శివ, అధికార ప్రతినిధి పారెళ్ళ అభిమన్యు, శావల్యాపురం నాయకులు అడపాల అనిల్‌కుమార్, వినుకొండ మండల, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'కట్టా సుబ్బారావు బీజేపీ వ్యక్తి కాదు'



వినుకొండ,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: పట్టణంలోని విష్ణుకుండి నగర్‌లో నివాసం ఉంటున్న ఈపూరు మండలం అంగలూరు గ్రామానికి చెందిన కట్టా సుబ్బారావు బీజేపీ పార్టీలో ఉన్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని బీజేపీతో కట్టా సుబ్బారావుకు ఎటువంటి సంబంధం లేదని బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి యార్లగడ్డ లెనిన్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వాట్సాప్, ఫ్లెక్సీల్లో బీజేపీకి చెందిన వ్యక్తిగా కట్టా సుబ్బారావు ప్రచారం చేసుకోవడాన్ని ఖండించారు. ప్రజలు, కార్యకర్తలు నమ్మవద్దని పేర్కొన్నారు.

## ఘనంగా రథసప్తమి వేడుకలు

వినుకొండ,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీనివాస్‌నగర్ నందు గల శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం నందు రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయంకు చేరుకొని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు చేశారు.



స్వామివారిని గరుడ ఆల్వా వాహనంపై ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు శ్రావణ్‌కుమార్, ఆలయ అధ్యక్షులు రెడ్డి బంగారయ్య, సెక్రటరీ కృష్ణ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

వినుకొండ,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: స్థానిక ఎన్నార్టీ రోడ్డులోని అరుణా థియేటర్ ఎదురుగా ఉన్న ఏబీఎం కాంప్లెక్స్ నందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు జి. అలెగ్జాండర్,



వినుకొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బోయపాటి రామాంజనేయులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా కృషి చేసి కాంగ్రెస్ గెలుపుకు దోహదపడాలని పిలుపునిచ్చారు.

## గ్రామీణ బంద్‌ను నిర్వహించిన రైతు, కార్మిక సంఘం

యడ్లపాడు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : రైతుల పంటలకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, మూడు చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో జరిగిన ఉద్యమ ఫలితంగా మోడీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కార్మికుల హక్కుల కోసం దేశ వ్యాప్తంగా నిర్వహించిన గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె సందర్భంగా మండల కేంద్రంలో రైతులు, కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. హోటల్స్, కిరాణా షాపులను ప్రజలు స్వచ్ఛందంగా మూత వేసి బంద్‌ని జయప్రదం చేశారు. బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలను మూసివేశారు.



ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులపై యుద్ధం ప్రకటించిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అములు చేయమని ఢిల్లీ వచ్చిన రైతులపై యుద్ధ భూమిని తలపించేలా వారిపై కేంద్ర సాయుధ దళాలు, పోలీసులు రైతులపై భాష్పవాయువును ప్రయోగించారన్నారు. లాఠీలతో విపరీతంగా నెత్తురోడేటట్లు చావబాదారన్నారు. ట్రాక్టర్ల పై వస్తున్న రైతులను అడ్డుకునేందుకు రోడ్లపై మేకులు కొట్టి, బండరాళ్ళు అడ్డుపెట్టి ముళ్లకంచలు వేశారని, సమస్యలను సానుకూలంగా పరిష్కరించాల్సిన ప్రభుత్వం రైతులపై నిర్భందకాండను ప్రయోగిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరిస్తుందని, చిల్లర వర్తకంలో కార్పోరేట్ సంస్ధలకు అనుమతించి చిన్న వ్యాపారాలను కూడా దెబ్బతీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నూతలపాటి కాళిదాసు, కల్లూరి రామారావు, యం పద్మారావు, గోగడ హరిబాబు, అలోకం సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కారుచోల రోశయ్య, శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్ని, సచివాలయ సిబ్బంది ఇబ్బంది పెడితే చర్యలు: ఎంపీడివో

యడ్లపాడు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం సచివాలయ వ్యవస్ధ తీసుకు వచ్చింది ప్రధానంగా ప్రజల సమస్యలను తీర్చేందుకేనని, ఇంకా కొన్ని గ్రామాలలో స్పందన కార్యక్రమాలకు ప్రజలు హాజరయి అర్జీలు ఇస్తున్నారని, దీనిని పూర్తిగా స్వస్తి చేప్పాల్సిన అవసరం ఉందని ఎంపీడివో వై శ్రీనివాసరావు పేర్కొన్నారు.



సచివాలయాలకు వచ్చే ప్రజలను మర్యాదక పూర్వకంగా స్వాగతం పలుకుతూ వారికి ఏవిధమైన సమాచారం కావలి, సమస్య ఏమిటి అని సిబ్బంది తెల్సుకోవాలని, తదనుగుణంగా వారి సమస్యను వెంటనే సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ వెంటనే అన్‌లైన్ చేసి వారికి స్టేటస్ రిపోర్టు ఇచ్చి వారిని తదుపరి ఫలానా అధికారిని కలవాలని సాదరంగా చెప్పాలని, అలాకాకుండా సమస్యలపై వచ్చే ప్రజలను సిబ్బంది అర్జీలను అన్‌లైన్ చేయకుండా సంబంధిత అధికారిని కలసి వారి అనుమతి తీసుకొని వచ్చి తదుపరి కలవమనటం మంచి పద్దతి కాదని, మండలంలోని పలుగ్రామాల నుండి ఈ విధమైన సమాదానాలు వస్తున్నాయని ప్రజలు తెలుపుతున్నారనిఅన్నారు.

## కార్యకర్త కుటుంబానికి తెదేపా ఆర్థికసాయం

చిలకలూరిపేట,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: పట్టణంలోని 9వ వార్డు జాలయ్యకాలనీకి చెందిన యం వెంకాయమ్మ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.



కుటుంబసభ్యులకు ప్రత్తిపాటి ఫౌండేషన్ తరుపున రూ10వేలు ఆర్థిక సహయాన్ని 9వ వార్డు టిడిపి నాయకులు సోమేపల్లి సురేష్, ఆళ్ల సీతారామిరెడ్డి, ఒంటిపులి వెంకట్, రాయి పద్మ, మండవ వెంకట్రావు, యం శివరావు, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, అనూష, రాజీ, ఎడుకొండలు, వెంకటేశ్వర్లు పోతురాజు చేతులమీదుగా శుక్రవారం అందచేశారు.

## వైసిపి కార్యకర్త కుటుంబానికి 'మల్లెల' ఆర్థికసాయం

నాదెండ్ల,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: మండలంలోని సంకురాత్రి పాడు గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త పత్తి సుబ్బారావు శుక్రవారం మరణించారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు సుబ్బారావు కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.



సుబ్బారావు భౌతికకాయాన్ని వైసిపి నాయకులు మల్లెల కోటేశ్వరరావు సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులకు రూ10వేలు ఆర్థిక సహయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జె నాగమణి, పార్టీ నాయకులు పత్తి వెంకట్, ఇక్కుర్తి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరెడ్డి, వీరాస్వామి, సాంబయ్య, బొల్లయ్య, బ్రహ్మనాయుడు, గోవిందు,రమణయ్య, సురేష్, చంటి, సుబ్బారావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం

పొన్నూరు, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త: పట్టణ పరిధి నేతాజీనగర్‌లో వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయంలో శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో మూలవిరాట్ విగ్రహాలకు ఆవుపాలతో పెద్ద ఎత్తున అత్యంత భక్తిశ్రద్ధలతో అభిషేకాలు నిర్వహించారు.



శ్రీ స్వామివారి 34వ ప్రతిష్ఠా మహోత్సవాలు, రథసప్తమి వేడుకల సందర్భంగా విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ కార్యదర్శి పోతన శ్రీనివాసరావు మాట్లాడుతూ 108లీటర్ల ఆవుపాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. శాశ్వత ఉభయదాతలు రెడ్డిబత్తుని కోటిరెడ్డి-వెంకట సుబ్బమ్మ దంపతులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మహాశాంతి హోమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అగ్నిదేవునికి హోమద్రవ్యాలను సమర్పించి భక్తిప్రపత్తులు చాటుకున్నారు. 17వ తేదీన ఉదయం 10గంటలకు శ్రీశ్రీనివాస కళ్యాణం నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి కళ్యాణాన్ని తిలకించి స్వామివారి ఆశీస్సులు పొందాలని కార్యదర్శి పోతన కోరారు.

## విజ్ఞాన్స్ విద్యార్థికి పీహెచ్‌డీ



పొన్నూరు, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త: చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్శిటీ కోర్ ఇంజనీరింగ్ విభాగంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెకానికల్ విభాగానికి చెందిన గరిగిపాటి పృథ్వీరాజు అనే విద్యార్థికి విజ్ఞాన్స్ యూనివర్శిటీ శుక్రవారం పీహెచ్‌డీ పట్టా అందజేసినట్లు వీసీ, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రిపరేషన్, క్యారక్టరైజేషన్ అండ్ కంపుటేషనల్ మెషినింగ్ స్టడీస్ ఆన్ అల్యూమినియం సిలికాన్ 7-సిలికాన్ కార్బైడ్ కాంపోజైట్ అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలిపారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్శిటీ మెకానికల్ విభాగానికి చెందిన మాజీ ప్రొఫెసర్ కె.బాలమురుగన్ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. పీహెచ్‌డీ పట్టా పొందిన గరిగిపాటి పృథ్వీరాజును ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

## సముచిత స్థానం వైకాపాలోనే-ఆకుల

పొన్నూరు, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త: పార్టీ కోసం పనిచేసిన నిజమైన కార్యకర్తలకు, నాయకులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే సముచితస్థానం దక్కుతుందని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. యానాది సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి యందేటి వెంకట సుబ్బయ్యను వైకాపా ఎస్టీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించడం, ఆయనకు సముచిత స్థానం



కల్పించడమేనన్నారు. యందేటి వెంకట సుబ్బయ్య రాష్ట్రంలో ఎస్టీ సామాజిక వర్గానికి ఎక్కడ అన్యాయం జరిగినా నేనున్నానంటూ అక్కడ వాలిపోయి సమస్యను పూర్తిగా అర్థం చేసుకొని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. యందేటి రాష్ట్రంలో ఎక్కడ సమస్య వచ్చినా అక్కడ వాలిపోయి వారికి ధైర్యాన్నిచ్చి, సమస్యను పరిష్కరించడంలో దిట్ట అని చెప్పారు. యందేటి చూపిన చొరవ ద్వారానే ఈనాడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యలు యందేటిని రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించడం జరిగిందన్నారు. అదే విధంగా ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శిగా చౌటూరి రమేష్‌ను నియమించడం కూడా ఆ సామాజిక వర్గానికి ఇచ్చే గౌరవమన్నారు. అనంతరం జరువురిని దుశ్శాలువాలతో, బొకేలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సన్మానగ్రహీతలు యందేటి, చౌటూరి మాట్లాడుతూ తమను పదవుల్లో నియామకం చేసిన సీఎం జగన్మోహనరెడ్డికి ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యకు, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తాము రానున్న ఎన్నికల్లో వైకాపా గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. తమకు పదవులు కట్టబెట్టడమంటే తమ బాధ్యతను మరింత పెంచినట్లుగా భావిస్తున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు ఎంఎ అహ్మద్, రుద్రపాటి ఆదిశేషు, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ మహ్మద్(మాము), నాయకులు అమిరినేని సాంబశివరావు, అంబటి వెంకటేశ్వరరావు, బొద్దులూరి రంగారావు, జాలాది యానాదిరావు, దేవరకొండ గోపి తదితరులున్నారు.

## ఆచార్య ఎన్జీరంగాకు భారతరత్న ఇవ్వాలి



పొన్నూరు, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త: రైతు జన బాంధవుడు ఆచార్య ఎన్జీరంగాకు భారతరత్న అవార్డు ఇవ్వాలని మాజీ యూనియన్ హోమ్ మినిస్టర్ మహావీర్ త్యాగి మనవడు సుప్రీంకోర్టు అడ్వకేట్ అనిల్ నోరియా డిమాండ్ చేశారు. ఆచార్య ఎన్జీ రంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన రైతు సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. అనిల్ నోరియా మాట్లాడుతూ తమ తాత, ఆచార్య ఎన్జీ రంగా మంచి స్నేహితులని చెప్పారు. పార్లమెంట్ సభ్యులుగా భావసారూప్యత కలిగిన వ్యక్తులని చెప్పారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా పేరు గడించారన్నారు. రంగా ట్రస్ట్ నిర్వహిస్తున్న రైతు కార్యక్రమాలు చక్కగా ఉపయోగపడుతున్నాయన్నారు. తొలుత ఆచార్యరంగా సమాధివద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ రామారావు, రోటరీక్లబ్ అధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాసరావు, పాములపాటి రవీంద్రనాథ్, నారాయణం మేఘనాథ్, డాక్టర్ రవి రాకేష్‌దేవ్, బాలకృష్ణ తదితరులున్నారు.

## బిసిలను ఉద్ధరిస్తున్నట్లు ప్రచారం సిగ్గుచేటు: ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

మంగళగిరి, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త : అమరావతికి ముఖద్వారమైన మంగళగిరిని దోచుకొని కేంద్రంగా మారే ఎందుకు విజయసాయిరెడ్డి చిల్లర దొంగల్ని వెంటేసుకుని మంగళగిరిలో తిరుగుతున్నారని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఆరోపించారు.మంగళగిరి టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ భవన్‌లో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ...చిల్లర రాజకీయాలు చేసే గంజి చిరంజీవిని,ఎన్నికలప్పుడు మాత్రమే కనిపించే కాండ్రు కమలను ప్రజలు ఆదరించే పరిస్థితి ఏమాత్రం



కూడా లేదన్నారు.మంగళగిరిలో ఓటమి ఖాయమని తెలిసికూడా బీసీలకు సీటిచ్చామంటూ వైసీపీ నాయకులు హడావిడి చేస్తున్నారన్నారు.విశాఖను రాజధాని అంటూ అక్కడ వేలాది ఎకరాల భూముల్ని గజదొంగ జగన్‌రెడ్డి,ముసలి దొంగ విజయసాయిరెడ్డి కొల్లగొట్టారని,ఇప్పుడు మంగళగిరిలోని దేవాదాయ భూములు,పేదల భూములపై కన్నేశారని ఆరోపించారు.గుండిమెడ,పెదకొండూరులో ఇసుక అక్రమంగా బొక్కే క్సస్తున్నారని మండిపడ్డారు.ఈ రోడీల్లో తాడేపల్లి ప్యాలెస్,విజయసాయిరెడ్డి అలాగే చిల్లర దొంగ గంజి వాటా ఎంత అని ప్రశ్నించారు.కాండ్రు కమల మంగళగిరిలో మళ్లీ నాయకుడిని రాజకీయంగా ఎదగనివ్వని దాఖలాల్లేవ్,వేలాదిమంది మహిళలు రాజధాని కోసం రోడ్డెక్కి ఉద్యమిస్తుంటే ఏనాడూ పట్టించుకోలేదన్నారు.పోలీసులు బూటుకాలితో తన్నినప్పుడు నోరెత్తి మాట్లాడలేదు..అలాంటి ఈవిడ నారా లోకేష్ గురించి మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు.రానున్న ఎన్నికల్లో నారా లోకేష్ ను భారీ మెజార్టీతో మంగళగిరి ప్రజలు గెలిపించనున్నారని తెలిపారు.ఈ సమావేశంలో బీసీ సాధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి,మంగళగిరి పట్టణ బీసీ నాయకులు మహిళా అధ్యక్షురాలు ఊట్ల దుర్గామల్లేశ్వరి,మాజీ కౌన్సిలర్ కాటబత్తుని నిర్మల పాల్గొన్నారు.

## నృసింహుని ఆలయ ఈవో రామకోటిరెడ్డికి ఘన సత్కారం

తాడేపల్లి, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త : మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారిగా పనిచేస్తున్న అన్నపురెడ్డి రామకోటిరెడ్డికి దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా ఉద్యోగోన్నతి పొందిన సందర్భంగా స్థానిక భగీరథ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామకోటిరెడ్డిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ పంచేటి సాంబశివరావు,ట్రస్ట్ ప్రతినిధులు కర్నాటి శివ సత్యనారాయణ,జట్టు ఏడుకొండలు,కటారి విష్ణుమూర్తి,గండికోట అప్పయ్య,రాజారావు,దుంపల సోములు,సంధ్యాల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



## జిల్లా రెవెన్యూ అధికారిగా సత్తిబాబు

బాపట్ల,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: బాపట్ల జిల్లా రెవిన్యూ అధికారిగా సిహెచ్ సత్తిబాబు శుక్రవారం బాధ్యతలు చెపట్టారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందిచారు.డిఆర్‌వో కాకినాడ కోనసీమ జిల్లాలో డిఆర్‌వో పనిచేశారు.కాకినాడ జిల్లాలో జిల్లా సంయుక్త కలెక్టర్ 2గా విధులు నిర్వహించారు.ప్రస్తుతం



కోనసీమలో డిఆర్‌వోగా విదులు నిర్వహిస్తున్న సత్తిబాబును సాదారణ బదీలలో భాగంగా బాపట్ల జిల్లా రెవిన్యూ అధికారిగా ప్రభుత్వం నియమించింది.ఈ సందర్బంగా వివిధ శాఖల జిల్లా అధికారులు కలెక్టర్ ఏఒ కృష్ణకాంత్,కలెక్టర్ సిబ్బంది ఆయనను మార్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసారు.

## 20న ఉచిత సామూహిక దీపలక్ష్మి పూజ

బాపట్ల,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: పట్టణంలో ని చీల్‌రోడ్డు ప్రాంతంలోవేంచేసి యున్న పాండురంగాస్వామి దేవాలయంలో శ్రీ లలితాత్రిపుర సుందరి పీఠం అధ్వర్యంలో ఈ నెల 20వ తేది ఉచిత సామూహిక దీపలక్ష్మి పూజ కార్యక్రమాన్నినిర్వహిస్తున్నట్లు పీఠం వ్యవస్థాపకులు నెమలికంటి హానుమంతరావు తెలిపారు. ఈ సందర్బంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాండురంగాస్వామి దేవాలయ ప్రాంగణంలో ఈ నెల 20వ తేది సాయింత్రం 4గంటల నుంచి తులసీదళసహిత పుష్పార్చన,మహిళలచే ఉచిత సామూహిక దీపలక్ష్మి పూజ నిర్వహించడం జరుగుతుందన్నారు.అనంతరం శ్రీ లక్ష్మీసుదర్శన హోమం జరుగుతాయన్నారు.ఈ పూజలో పాల్గొనదల్చిన వారు వారి పేర్లను ఈ నెల 18వ లోపు దేవాలయం వద్ద రొంపిచర్ల కేశవాచార్యులు 7386444371.మేదూరి వెంకటఅప్పలాచార్యులు 9346478011లో సంప్రతించాలని ఆయన కోరారు.



## 'ద్విచక్రవాహనదారుల అసోసియేషన్ భవనానికి స్థలం కేటాయించండి'

కర్లపాలెం,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: కర్లపాలెం మండలంలో ఉన్న టూ విలర్స్ ఆసోసియేషన్ భవనానికి స్థలాన్ని కేటాయించాలని కోరుతూ వైసిపి నాయకులు,మెకానిక్ షంషీర్ అధ్వర్యంలో తహశీల్దార్ నిర్మలానందబాబాను కలిసారు.అసోసియేషన్ అధ్యక్షులు సుభాని నేతృత్వంలో కర్లపాలెం



మండలంకు చెందిన పలువురు బైక్ మెకానిక్‌లు,అసోసియేషన్ సభ్యులు,వైసిపి మండల కన్వీనర్ ఏడుకొండలు,కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరెడ్డితో కలిసి వినతిపత్రం అందించారు.వారివెంట మెకానిక్‌లు రహంతుల్లా,బాష,కరిమ,తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు వినియోగంపై అవగాహన

కర్లపాలెం,,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: కర్లపాలెం జడ్పీ హైస్కూల్ ఇందిరానగర్ ప్రాధమిక పాఠశాలలో ఈ విఎంలలో ఓటు వేడయం గురించి ఓటర్లకు అవగాహన కార్యక్రమాన్ని తహశీల్దార్ నిర్మలానంద బాబా శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈవిఎం బ్యాలెట్



యూనిట్‌లో ఓటు వేసిన అనంతరం వివిపాట్‌లో మీరు వేసిన ఓటు తాలూకు గుర్తు ఏడు సెకన్లు ఉంటుందని చెప్పి ఓటర్లకు చూపించారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీస్ పిట్టు విజయబాస్కర్‌రెడ్డి,ఎస్ వేణుమాధవ్,విఆర్‌వో పగడం రమేష్,బిఎల్‌ఈలు మోడీ శ్రీనివాసరావు, పి.సాయికృష్ణ,ఎన్ మౌనిక కానిస్టేబుల్ డి.రాకేష్వ ర్మ,తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల భాగస్వామ్యం తప్పని సరి

### ఏపి నేషనల్ గ్రీన్‌కోర్ రాష్ట్ర సంచాలకులు పి.స్రవంతి

బాపట్ల,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: పర్యావరణాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ఏపి నేషనల్ గ్రీన్‌కోర్ రాష్ట్ర సంచాలకులు పి.స్రవంతి తెలిపారు.తొలు బాపట్ల జిల్లా విద్యాశాఖాదకారి కె.నారాయణరావుని ఆయన చాంబర్‌లో కలిసి జిల్లాలో అమలు చేస్తున్న పర్యావరణ అవగాహన కార్యక్రమాల గురించి చర్చించారు.ఎకో క్లబ్ నిర్వహాణ తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్బంగా ఏపి నేషనల్ గ్రీన్‌కోర్ రాష్ట్ర సంచాలకులు పి.స్రవంతి మాట్లాడుతూ కేంద్ర పర్యావరణ



మంత్రిత్వశాక,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధ్వర్యంలో పర్యావరణ విద్య కార్యక్రమం(ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం) అమలు చేయడం జరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు తీసుకో వల్సిన చర్యలపై ప్రభుత్వ,ప్రవేటు పాఠశాలలోని విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరగుతుందని అమె తెలిపారు.ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న విపరీతమైన మార్పుల గురించి విద్యార్థులకు అవగాహాన కల్పించి వారిని పర్యావరణ పరిరక్షణలో బాగాస్వాములు చేయడం అనేది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రతి విద్యార్ధికి మొక్కలు పెంచవలసిన అవసరత పై అవగాహన కల్పింస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాదికారులు నిరంజన్,ప్రసాద్,గ్రీన్‌కోర్ జిల్లా సమన్వయకర్త బానుచంద్ర మూర్తి,జిల్లా సైన్సు అదికారి మహామ్మద్ సాధిక్,ప్రాజెక్ట్ అధికారి సత్యనారాయణ,ఆయాపాఠశాలల డైరెక్టర్‌లు ,ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గురువు వేదాలను పరామర్శించిన లక్ష్మీపార్వతి



పొన్నూరు, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త: సాక్షి శ్రీ భావనారాయణస్వామి సంస్కృత కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాల వెంకట సీతారామాచార్యులును ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ ఛైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి పరామర్శించారు. సంస్కృత కళాశాలలో లక్ష్మీపార్వతి విద్యనభ్యసించే రోజుల్లో వేదాల వెంకట సీతారామాచార్యులు అధ్యాపకుడు పనిచేశారు. ఇటీవల వేదాల వెంకట సీతారామాచార్యులు సతీమణి వేదాల వెంకట రాఘవమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకొన్న లక్ష్మీపార్వతి శుక్రవారం నగరం మండలం, ముత్తుపల్లి గ్రామానికి వెళ్ళి గురువు సీతారామాచార్యులను పరామర్శించారు. వెంకట రాఘవమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. లక్ష్మీపార్వతి వెంట సంస్కృత కళాశాల పూర్వవిద్యార్థులు అనుమాల పేరిరెడ్డి, తదితరులున్నారు.

## 'రైతులతో పంట నమోదు ఇకెవైసి చేయించండి'



తెనాలి, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త: రైతులందరితో రబీ పంట నమోదు ఇకెవైసీ చేయించాలని బాపట్ల జిల్లా వ్యవసాయాధికారిణి కె.విజయనిర్మల, బాపట్ల సబ్‌డివిజన్ వ్యవసాయ సహాయకులు ఎ.లక్ష్మి వ్యవసాయ సిబ్బందికి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని గోవాడ గ్రామ ఆర్‌బికెకి ఇచ్చేసిన వారు ఆర్‌బికెలో విఎఎలు, గ్రామ రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 23వ తేది లోపు పంట నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం మినుము, పెసర పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులకు పంటల సస్యరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. పంటలలో తెల్ల దోమలను తగ్గించేందుకు పసుపు జిగురు అట్టలను ఎకరంలో 10 పెట్టాలని సూచించారు. దీనివలన పంటలో పల్లాకు తెగులును నివారించవచ్చని తెలిపారు. ఎఓ వి.లోకేశ్వరి మాట్లాడుతూ రబీ పంట నమోదు ఇకెవైసి మండలంలో 95శాతం పూర్తి అయిందని, రెండు మూడు రోజుల్లో మొత్తం పంట నమోదు పూర్తి అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎఇఓలు ఐ.శ్రీకాంత్, లక్ష్మీప్రసన్న, విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

## 'ఇంకొల్లులో 'రా కదలిరా' ను విజయవంతం చేయాలి'



కొల్లూరు, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త: ఈ నెల 17వ తేది బాపట్ల పార్లమెంట్ పరిధిలోని పర్చురు నియోజకవర్గం ఇంకొల్లులో ' రా కదలిరా' బహిరంగ సభను టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, వేమూరు నియోజకవర్గం కొల్లూరు మండలం నుండి అధిక సంఖ్యలో ప్రజలు, అభిమానులు పాల్గొని సభను విజయవంతం చేయాలని టిడిపి నాయకులు, కార్యకర్తలకు మాజీ మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు. మండల కేంద్రం కొల్లూరులో ది ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్‌లో శుక్రవారం ఆనందబాబు అధ్యక్షతన వేమూరు నియోజకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆనందబాబు మాట్లాడుతూ వైసిపి అరాచక ప్రభుత్వంపై సమర శంఖారావం పూరించేందుకు చంద్రబాబు ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని టిడిపి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు మైనేని మురళీ కృష్ణ, జనసమీకణ పరిశీలకులు, రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం..అభివృద్ధి ప్రజలకు తెలపండి-ఎమ్మెల్యే అన్నాబత్తుని శివ

కొల్లిపర,పిబ్రవరి 16 ప్రభాతవార్త: ప్రజా ప్రతినిధులు..నాయకులు..కార్యకర్తలు వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం..అభివృద్ధి ప్రజలకు తెలుపుతూ మరలా పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ స్పష్టం చేసారు.శుక్రవారం వివిధ గ్రామాల సర్పంచ్‌లు...ఎంపీటీసీ సభ్యులు..సచివాలయ కన్వీనర్లు..గృహసారధులు..ముఖ్య నాయకులతో స్థానిక మండల పరిషత్



కార్యాలయంలో ఆయన సమావేశాన్ని నిర్వహించి ముందుగా మండలంలోని అన్ని గ్రామాలవారీగా సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కులాలు చూడలేదు..పార్టీలు చూడలేదు..ప్రాంతాలు చూడకుండా పేదరికమే అర్హతగా చూసి దాదాపు ప్రతి కుటు ంబానికి సంక్షేమాన్ని అందించిన మంచి మనిషి మన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు.ఇప్పటికే మన తెనాలి నియోజకవర్గం..కొల్లిపర మండలంలో కోట్లాధి రూపాయలతో సంక్షేమాన్ని అందించి పేదల కళ్ళల్లో వెలుగులు నింపామన్నారు.కొద్ది రోజుల్లోనే ఎన్నికలు రాబోతున్నాయని మనమందరం కలసి మనపార్టీ వైసీపీని గెలిపించుకుని మరలా జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటే మనం..మన ప్రాంతం..మన రాష్ట్రం..అభివృద్ధి చెందుతుందన్నారు.ప్రతి ఒక్కరూ సైనికుడిగా పనిచేయాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిల్లి రాధికా గంగాధర్,ఎంపిపి భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి,రాష్ట్ర వైసీపీ కార్యదర్శి గుదిబండి చిన వెంకటరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నల శివారెడ్డి,మండల ఉపాద్యక్షులు బొల్లిముంత పోతురాజు,అద్దంకి బోసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## 'ఉద్యోగ భద్రత కల్పించటంలో మోడీ ప్రభుత్వం విఫలం'

కొల్లిపర,పిబ్రవరి 16 ప్రభాతవార్త: కేంద్ర బిజెపీ ప్రభుత్వం రైతాంగ,కార్మికులకు,ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పర్చకుండా మోసగించిందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాద్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు.శుక్రవారం సంయుక్త కిసాన్ మోర్చా,కార్మిక సంఘాలు ఐక్యవేదిక పిలుపు మేరకు మండల కేంద్రం కొల్లిపర గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి జిల్లా గ్రంధాలయం సెంటర్ వరకు




నిరసన ప్రదర్శన చేసారు.శివసాంబిరెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం తీసుకు వస్తానని,విద్యుత్ చట్ట సవరణను ఉప సంహరించుకుంటానని చెప్పి ఆచరణలో వాటిని తుంగలో తొక్కారని తెలిపారు.సిఐటీయూ మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం,ఉద్యోగ భద్రత కల్పించటంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు.కార్యక్రమంలో మల్లో రమేష్,గోదా సుందరరావు,గోదా దీనమ్మ,మద్రబోయిన మల్లీశ్వరి,మేరుగ మరియమ్మ,ఎ.శేషయ్య,ఆవుల మంద శ్రీను,కొల్లిపర రవి,గుండాల

## మున్సిపల్ కౌన్సిల్ హాలులో సివరేజ్ డ్రైనేజెస్ పై కార్యక్రమం

చిలకలూరిపేట,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: మున్సిపల్ కౌన్సిల్ హల్‌లో శుక్రవారం మున్సిపల్ కమీషనర్ చక్కల గోవిందరావు ఆధ్వర్యంలో సివరేజ్ డ్రైనేజెస్, డి స్లడ్జింగ్ ఆపరేషన్ మిషన్‌ద్వారా సెప్టిక్ ట్యాంక్‌లు క్లీనింగ్‌నందు పనిచేయు స్త్రీ, పురుషులకు ప్రొఫైలింగ్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నమస్తే యాప్‌నందు పేర్లు రిజిస్టర్ చేసుకోవాలని తెలియచేశారు. ఈ యాప్‌లో పేర్లు రిజిష్టర్ చేయించుకోవడం వలన ప్రమాదవశాత్తు




పనిచేస్తున్నప్పుడు ఎవరికైనా మరణం సంభవిస్తే వారికి రూ30లక్షల వరకు భీమా వర్తిస్తుందని తెలియచేశారు. పనిచేసేటప్పుడు వారికి అవసరమైన పిపిఈ కిట్స్ ప్రభుత్వం వారు అందించడమే కాకుండా ఇతర సదుపాయాలను కూడా అందిస్తుందని ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని దినిలో పనిచేసేవారందరూ ఉపయోగించుకోవలసినదిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమం పారిశుధ్య అధికారులు షేక్ ఇస్మాయిల్, ఎ శ్రీనివాసరావు, వార్డు పారిశుధ్య కార్యదర్శులు పాల్గొన్నారు.

# తమాషాలు చేస్తున్నారా? రిటర్న్ గిఫ్ట్ చూపిస్తాం

## అనిల్‌కుమార్ ప్రసంగాలు చప్పట్లకే పరిమితం

## టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి



మాచర్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్తః వైసీపీ నేతలు తమాషాలు చేస్తున్నారు.. త్వరలోనే రిటర్న్ గిఫ్ట్ చూపిస్తాం అని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి పుట్టిన రోజుకు బీసీ నేతల రక్తాన్ని గిఫ్ట్‌గా ఇచ్చామని వైసీపీ నేతలు అంటున్నారని, గిఫ్ట్ అంటే ఏంటో మేం చూపిస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్గిలో గురువారం బీసీ నేతలపై వైసీపీ నేతల దాడి కేసులో తీవ్రత తగ్గించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇందుకోసం బాధిత అమాయకుని నుంచి వేలిముద్రలు కూడా తీసుకున్నారన్నారు. దాడి చేసిన వైసీపీ నేతలు స్వేచ్ఛగా మందేస్తు చిందేస్తుంటే పోలీసులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. దుర్గిలో వారు స్వేచ్ఛగా తిరుగుతుంటే ఏమీ తెలియనట్టు నిందితులు కోసం గాలిస్తున్నామని పోలీసులు చెప్పడడం దారుణమన్నారు. నరసరావుపేట వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్ ప్రసంగాలు చప్పట్లకు మాత్రమే పనికొస్తాయన్నారు. గతంలో అసెంబ్లీ సమావేశంలో పోలవరం ప్రాజెక్ట్‌పై మీసాలు తిప్పి, తొడలు కొట్టిన అనిల్‌కుమార్ యాదవ్ ప్రాజెక్ట్ పరిస్థితిపై ఏం సమాధానం చెప్తాడని ఎద్దేవా చేశారు. అనిల్‌కుమార్ మంత్రిగా ఉన్నప్పుడు బీసీలపై జరిగిన దాడులకు ఏవిధంగా స్పందించారని ప్రశ్నించారు. నియోకవర్గంలో ఆయన కాలు మోపగానే ఆయన సామాజిక వర్గానికే చెందిన బీసీ నేతలపై దాడి జరిగితే మౌనంగా ఉన్నారని విమర్శించారు. బీసీలకు న్యాయం చేయలేని నువ్వు బీసీల ప్రతినిధిగా ఎలా నిలుస్తావంటూ మండిపడ్డారు. అధికారం ఇస్తే అభివృద్ధి చేయాలి గానీ మీసాలు మెలేయడం, తొడలు కొట్టడం కాదని అన్నారు. ఎప్పుడొచ్చాం కాదు బుల్లెట్టు దిగిందా లేదా అని అంటున్న అనిల్‌కుమార్‌కు, స్థానిక ఎమ్మెలేనయ పీఆర్కేకు పల్నాడు ప్రజలు త్వరలోనే బుల్లెట్లు దింపుతారని వ్యంగ్యంగా బ్రహ్మారెడ్డి వ్యాఖ్యానించారు. రాజధాని ఫైల్స్ సినిమాను నిలుపుదల చేసేందుకు వైసీపీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. ఆ సినిమాను చూస్తే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వణుకు పుడుతుందన్నారు. టీడీపీ హయాంలో అమరావతి రాజధానికి భూమిలిచ్చిన 34 వేల మంది త్యాగాన్ని, వారిని వైసీపీ నేతలు వేదించిన తీరును సినిమాలో చూపించారన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలు వైసీపీ నేతలకు 70 ఎంఎం సినిమా చూపిస్తారన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం ఎన్టీఆర్ టీడీపీ స్థాపించారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్ కల్పించారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ బాటలోనే చంద్రబాబు నడుస్తూ పేదలను అన్ని విధాలా ఆదుకుంటున్నారన్నారు. రానున్న రోజుల్లో లోకేష్‌బాబు కూడా పేద ప్రజలకు అండగా నిలుస్తారన్నారు. ప్రజలు ఓటు వేసే సమయంలో ఆలోచించాలన్నారు. నడి సముద్రంలో ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించడం చంద్రబాబుతోనే సాధ్యమవుతుందన్నారు. బ్రహ్మారెడ్డి వెంట యెనుముల కేశవరెడ్డి, మున్నా రాంబాబు, సాతులూరి కుమార్, కొమెర దుర్గారావు, నేరేటి వీరాస్వామి యాదవ్, రాజభోయిన మధు, గుండాల శ్రీనివాసరావు, పసుపులేటి బ్రహ్మానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపాకు మదార్‌సాహెబ్ రాజీనామా

మాచర్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్తః వైసీపీ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు 27వ వార్డు కౌన్సిలర్ మదార్‌సాహెబ్ అన్నారు. పట్టణంలోని తన నివాసంలో శుక్రవారం ఆయన విలేకరులతో



మాట్లాడారు. వైసీపీలో సామాజిక న్యాయం లేదన్నారు. వైసీపీ నేతలు కులాల మధ్య చిచ్చుపెడుతున్నారన్నారు. పార్టీ విధానాలు నచ్చక వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. కాగా శనివారం తనతోపాటు తన సామాజిక వర్గ వైసీపీ నేతలతో కలిసి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి సమక్షంలో టీడీపీ చేరనున్నారు.

## ఎంపీపీగా సంపూర్ణమ్మ ప్రమాణ స్వీకారం

మాచర్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్తః రెంటచింతల ఎంపీపీగా పాముల సంపూర్ణమ్మ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ యువజన విభాగం రాష్ట్ర



ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం సంపూర్ణమ్మను దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అందరూ కలిసికట్టుగా ఉంటూ మండల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## వైకాపా నుంచి టీడీపీలో చేరిక

మాచర్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్తః మండలంలోని గుండ్లపాడుకు చెందిన 10 టీడీపీ కుటుంబాలు శుక్రవారం ఆ పార్టీని వైసీపీలో చేరాయి. వీరిని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి



రామకృష్ణారెడ్డి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే పీఆర్కే అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## పాత్రికేయులపై దాడులను నిరోధించాలి

మాచర్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్తః పాత్రికేయులపై దాడులను నిరోధించాలని ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. అమరావతిలో విలేకరి పరమేశ్వరరావుపై జరిగిన దాడిని



వారు ఖండించారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటి తహసీల్దార్ వాణికి వినతిపత్రం అందించారు. ముందుగా కాంగ్రెస్‌పార్టీ, ప్రజా సంఘాల నేతలతో కలిసి పట్టణంలో ర్యాలీ జరిపారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షుడు కొత్తమాసు రామ్మూర్తి, షేక్ కరిముల్లా, చంద్రారెడ్డి, మాగులూరి రాంబాబు, రామచంద్రారెడ్డి, తుమ్మేపల్లి సాంబశివరావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి, సీపీఐ నేతలు శ్రీనివాసరెడ్డి, అబ్రహం లింకన్, వీరాంజనేయనాయక్, బండ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో ఏపి ముందడుగు: జడ్పీటీసీ మల్లుస్వామి

విజయపురిసౌత్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తోందని, ఎన్నడూ లేనివిధంగా పక్కరాష్ట్రాలు సైతం ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా పాలన కొనసాగుతుందని జడ్పీటీసీ మల్లుస్వామి తెలిపారు. ఒకవైపు రాష్ట్రంలో జగనన్న పాలనలో సంక్షేమ సారథులుగా వలంటీర్లు కొనసాగుతున్నారని, ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాల పథకాలు ప్రజలకు, లబ్ధిదారులు అందరికీ ప్రభుత్వ పథకాలను నేరుగా అందిస్తున్నారని, గ్రామ సచివాలయ వలంటీర్ వ్యవస్థనము ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి ప్రవేశపెట్టి దీని ప్రకారం గ్రామంలో ప్రతి 50 ఇళ్లకు పట్టణాలలో 100 ఇళ్లకు ఒక వలంటీర్‌ను నియమించి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి చేరవేస్తున్నారని, జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేస్తుందన్నారు. ప్రతి పల్లెకు, గ్రామాలకు రోడ్లు, మంచినీటి వసతి, దేవాలయాల నిర్మాణం, ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను గడపగడపకు మన ప్రభుత్వం



కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి వారి విన్నపాలు, సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. తండాలను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రజల మన్ననలు ఉన్నాయన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్లు అందిస్తూ అవ్వతాతలకు ఆసరా సేవలు చేపట్టడంలో వలంటీర్ల కృషి అభినందనీయమన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ప్రతి పేదవాని ఇంటివద్దకే వైద్యాన్ని సమకూర్చిన ఘనత జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు 175కు 175 సీట్లు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అచ్చమ్మకుంట, ఎంపీటీసీ రంగానాయక్, మాచర్ల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బ్రహ్మంనాయక్, వైస్ ప్రెసిడెంట్ సాయిబాబు, వెల్దుర్తి వీటీడీఏ ప్రెసిడెంట్ గంగయ్య, బోదనంపాడు డీటీడీఏ ప్రెసిడెంట్ భూషయ్య, కెపి గూడెం వైకాపా సీనియర్ నాయకులు మల్లు నాయక్, బ్రహ్మం, బాలాజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రథసప్తమి వేడుకలు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : పట్టణంలోని షిర్డిసాయిబాబా ఆలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. రథసప్తమిని పురస్కరించుకొని బాబాకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పూజాధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలకు హాజరైన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించారు.



## సత్తెనపల్లి వైకాపా కార్యాలయం వద్ద ఉద్రిక్తత !

### - వైకాపా...కాంగ్రెస్ కార్యకర్తల పోటాపోటీ నినాదాలు
### - రంగంలోకి దిగిన పోలీసులు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 25 వేల టీచర్ పోస్టులు భర్తీ కి మెగా డిఎస్సీని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున శుక్రవారం సత్తెనపల్లి నియోజకవర్గ వైకాపా కార్యాలయ ముట్టడికి ప్రయత్నించారు. నిరుద్యోగులను మోసగించిన జగన్ డౌన్..డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కేవలం 6000 పోస్టులు చూపిస్తూ మెగా







డిఎస్సీ వేశామని గొప్పలు చెప్పుకుంటున్న జగన్, జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ డౌన్ డౌన్ సిఎం, డౌన్ డౌన్ జగన్ అంటూ నినాదాలు చేశారు. కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణానికి తెర లేపారు. పరిస్థితిని గమనించిన పట్టణ సి.ఐ. ప్రభాకర్‌రావు, ఎస్.ఐ. సమధ్య లు తమ సిబ్బందితో కలిసి కార్యకర్తలను అక్కడ నుండి పోలీస్ వాహనాల ద్వారా స్టేషన్‌కు తరలించారు. ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేస్తూ వైకాపా కార్యాలయం వద్ద కొద్దిసేపు హల్‌చల్ చేశారు.

## అర్హులందరికీ ఇళ్ళ స్థలాల పంపిణీయే లక్ష్యం : మంత్రి అంబటి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : అర్హులందరికీ ఇళ్ళ స్థలాల పంపిణీయే లక్ష్యమని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో పాత్రికేయులతో జరిగిన ఇష్టాగోష్టి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాత్రికేయులకు కూడా ఇళ్ళ స్థలాలు కేటాయింపునకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్థలాన్ని సేకరించి 60:40 పద్ధతిలో నిధులను కేటాయించడం జరుగుతుందన్నారు. దీనికి అనుగుణంగా భూమి కొనుగోలు చేసి పా త్రికే యులకు స్థలాలు పంపిణీ చేస్తామన్నారు. నా చిన్నతనంలో ఆకాశవాణి ప్రసంగాలు మాత్రమే వినేవాళ్ళమని, ప్రస్తుతం సెల్‌ఫోన్ లేని సమాజాన్ని ఊహించలేమన్నారు. మీడియా రంగం బలమైనదని, సామాజిక మాధ్యమం విస్తృతంగా ప్రభావితం చేస్తుందన్నారు. అత్యంత వేగంగా ప్రజల్లోకి వెళుతుందని వివరించారు.



## నిరుద్యోగులను మోసం చేస్తున్న సిఎం జగన్ : కాంగ్రెస్ నాయకులు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : నిరుద్యోగులను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మోసం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలరెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ, నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులు, రాష్ట్ర మంత్రులు వారికి వినతిపత్రం సమర్పించేందుకు వెళ్తుంటే వైకాపా గూండాలు ఎన్ఎస్‌యు ఐ జిల్లా అధ్యక్షులు గంటా గోపిపై పోలీసులు విచక్షణ రహితంగా కొట్టి గాయపరిచారని ఆరోపించారు. అలాగే యూత్‌కాంగ్రెస్ నాయకులపై విచక్షణార హితంగా దాడి చేశారని, పోలీసులు మంత్రి అనుచరులకు వత్తాసు పలుకుతూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారన్నారు. గంటా గోపికి దెబ్బలు తగలడం వలన పోలీసులు వారు ఆయనని సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారని, పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించిన యూత్ కాంగ్రెస్ నాయకులను పరామర్శించడానికి రాష్ట్ర పిసిసి ఉపాధ్యక్షులు కొరవి వినయ్‌కుమార్, పల్నాడు జిల్లా అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్, వివిధ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ నాయకులు స్టేషన్‌కు, ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళారు. ఘంటా గోపి, నాయకులను వారు పరామర్శించి అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్నటువంటి అంబటి రాంబాబు పార్టీ మారి వైకాపాలో మంత్రిగా ఉంటూ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలతో తన యొక్క అనుచరులతో దాడి చేయించడాన్ని తీవ్రంగా ఖండించారు. దానికి ఉసికల్పన మంత్రి అంబటి రాంబాబు యూత్ కాంగ్రెస్ నాయకులకు వెంటనే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి చుక్కా చంద్రపాల్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పవన్‌తేజ, పల్నాడు జిల్లా ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్ నాగూర్ తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్‌రాజ్‌పాల్, తుమ్మలగుంట రామకృష్ణ, జట్టి శేఖర్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



## భావనఋషి కళ్యాణ మహోత్సవం


సత్తెనపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : పట్టణంలోని 21,24 వార్డులలో భావన ఋషి కళ్యాణ మహోత్సవంలో గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. వేద పండితులు ఆయనకు స్వామివారి తీర్థ



ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి పట్టణ నాయకులు, వార్డు నాయకులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'మహాశక్తి' పథకంతో మహిళలకు పెద్దపీట: 'యరపతినేని'

గురజాల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్తః మహాశక్తి పథకంతో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మహిళలకు పెద్దపీట వేశారని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని మాదుగులలో నిర్వహించిన బాబుషూరిటీ-భవిష్యత్తు గ్యారంటీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటింటికి తిరిగి టీడీపీ మేనిఫేస్టోను ప్రజలకు వివరించారు. పేదలను ధనికులుగా తీర్చిదిద్దడమే టీడీపీ అజెండా అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే 18 యేళ్లు నిండిన



మహిళలకు నెలకు రూ. 1500, తల్లికి వందనం కింద విద్యార్థులకు యేడాదికి రూ. 15 వేలు, దీపం పథకం కింద యేడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామని చెప్పారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని చెప్పారు. నిరుద్యోగులకు యువగళం నిధి కింద నెలకు రూ. 3 వేలు, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు యేడాదికి రూ. 20 వేలు, బీసీలకు రక్షణ చట్టం తీసుకొచ్చి అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ కన్వీనర్ అడపా శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ పులుకూరి కాంతారావు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కటికం అంకారావు, బడిదెల శ్రీనివాసరావు, ఉప్పిడి నరసింహారావు, టీడీపీ, జనసేన కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

### భారత గ్రామీణ బంద్‌లో కార్మిక సంఘాలు

కారంపూడి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: భారత గ్రామీణ బంద్‌లో భాగంగా కార్మిక సంఘాలు శుక్రవారం రాస్తారోకో నిర్వహించాయి. స్థానిక నాగులేరు వంతెన వద్ద సీపీఐ, ఏఐటీయూసీ, సీపీఐఎంఎల్, రైతు కూలీ సంఘం, సీఐటీయూ సంఘాలు రాస్తారోకోలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ మండల కార్యదర్శి షేక్ సైదా మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడీ బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు. నరేంద్రమోడీ అధికారంలోకి రాకముందు, గెలిస్తే కోటి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మోసం చేశారన్నారు. దేశంలో కార్మికులు సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మికులకు శాపంగా మార్చారన్నారు. ఎన్నో ఉద్యమాల ద్వారా సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలని చూస్తుందని, ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు సమకూర్చాలని కోరారు. కార్మికులకు కనీసం వేతనం 26000 ఇవ్వాలన్నారు.




నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించి, పేదవారికి అండగా నిలవాలన్నారు. లేనిపక్షంలో 2024 ఎన్నికల్లో ప్రజలందరూ మోడీని గద్దె దింపడానికి పూనుకుంటామన్నారు. సీపీఐ ఎంఎల్ నాయకురాలు జక్కంపూడి పద్మ మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఉపాధిహామీ పథకం రోజుకు కనీసం 600 రూపాయలు ఇవ్వాలని, 200 రోజులు పనులు కల్పించాలన్నారు. రాజధాని నిర్మాణానికి మోడీ నిధులు సమకూర్చాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎస్.శ్రీనివాసరావు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి కూరాకుల వెంకట శివయ్య, ఒప్పిచర్ల శాఖ కార్యదర్శి ఇందూరు శ్రీనివాసరావు, సుభాని, నూనె వెంకటేశ్వర్లు, కారంపూడి పట్టణ కార్యదర్శి సూర్య హనుమంతరావు, ఏఐవైఎఫ్ నాయకులు జింకల కోటేశ్వరరావు, సైదాబీ, సీపీఐ ఎంఎల్ నాయకులు రామ్మూర్తి, శ్రీనివాసరెడ్డి, సుబ్బారావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ద్రోహి అనిల్‌కుమార్ యాదవ్ : సురేష్ యాదవ్ విమర్శ

కారంపూడి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: నరసరావుపేట పార్లవమెంటు వైకాపా అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ బీసీల ద్రోహి అని జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్‌యాదవ్ విమర్శించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీలపై హత్యలు, అక్రమ కేసులు, దాడులు చేస్తూ బీసీలను అణచివేస్తూ ఉంటే మంత్రిగా ఉండి నోరు మెదపని అనిల్‌కుమార్ యాదవ్ బీసీల ప్రతినిధి ఎలా అవుతారని ప్రశ్నించారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, జగన్ ప్రభుత్వం దానిని 24 శాతానికి తగ్గించి బీసీలకు రాజకీయ సమాధి కడితే అనిల్‌కుమార్ యాదవ్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. గతంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీ యువతకు స్వయం ఉపాధి కోసం రుణాలు ఇచ్చేవారని, వైకాపా ప్రభుత్వం వచ్చాక ఒక్కరికి కూడా రుణాలు ఇవ్వకుండా, కార్పొరేషన్ నిధులను దారి మళ్లిస్తుంటే మంత్రిగా ఉండి ఎందుకు ప్రశ్నించలేదన్నారు. గత అయిదేళ్లుగా పల్నాడులో వైకాపా అరాచకాల వల్ల నష్టపోయిన ప్రతి బీసీ కుటుంబానికి క్షమాపణ చెప్పి ఇక్కడ ఓట్లు అడగాలని అనిల్‌కుమార్‌యాదవ్‌ను నిలదీశారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచే తెలుగుదేశం పార్టీ వెంటే బీసీలు నడవాలని కోరారు. రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెదేపా, జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యమన్నారు.



# అసెంబ్లీలో కేజ్రీవాల్ విశ్వాస పరీక్ష తీర్మానం

## నేడు చర్చ.. ఓటింగ్

### ఇడి అరెస్టు వార్తల నేపథ్యంలో తాజా వ్యూహం




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** మద్యం పాలసీ కుంభకోణంలో తన ప్రమేయం ఉందన్న ఆరోపణలపై ఈడీ అధికారులు పంపించిన ఆరు సమన్లను వ్యతిరేకించిన కేజ్రీవాల్‌ను ఏనిమిషంలో నయినా ఈడీ అధికారులు అరెస్టులు చేయవచ్చన్న ప్రచారం జోరందుకున్న నేపథ్యంలో కేజ్రీవాల్ ఢిల్లీ అసెంబ్లీలో హటాత్తుగా విశ్వాసపరీక్షకు తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై శనివారం చర్చ జరగనున్నది. అసెంబ్లీ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నారన్న నేపథ్యంలో ఏడుగురు బిజెపి ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ విధించిన తర్వాత కేజ్రీవాల్ ఆకస్మికంగా విశ్వాసపరీక్షకు ప్రాధాన్యతనిచ్చారు. మొత్తం 21 మంది ఎమ్మెల్యేలను బిజెపి కొనుగోలు చేస్తోందని, ఒక్కొక్కరికీ రూ.25కోట్లు చొప్పున ఇస్తోందని, త్వరలోనే మీ సీఎం కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టులు చేస్తారని ఇద్దరు బిజెపి నేతలు తమ ఎమ్మెల్యేలను సంప్రదించారని కేజ్రీవాల్ మీడియాకు తెలిపారు. ఇద్దరు ఎమ్మెల్యేలను సంప్రదించిన బిజెపి నేతలు వారికి భారీ ఆఫర్లు ఇచ్చినా వారంతా తిరస్కరించారని ముందు 21 మంది ఎమ్మెల్యేలు వస్తున్నారని చెప్పారని, ఆ తర్వాత ఏడుగురితో చర్చలు జరిపామని చెపుతున్నారని ఇదంతా బిజెపి మైండ్‌గేమ్ అని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో కేసులు నమోదు చేసినట్లుగానే ఢిల్లీలో కూడా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోసేందుకు ఇలాంటి నీచమైన కొనుగోళ్ల ప్యాకేజిలను బిజెపి అమలుచేస్తోందని, ఒకసారి విఫలం అయిన బిజెపి మరోసారి ఆపరేషన్ లోటస్ చేపట్టిందని కేజ్రీవాల్ ఆరోపించారు. అందుకే తమ ఎమ్మెల్యేలంతా సంఘటితంగా ఆప్‌తోనే కొనసాగుతున్నారని ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకే తాము విశ్వాసపరీక్ష పెడుతున్నట్లుచెప్పారు. 70 మంది ఎమ్మెల్యేలున్న ఢిల్లీ అసెంబ్లీలో ఆమ్ ఆద్మీపార్టీకి 62 మంది ఎమ్మెల్యేలుంటే, బిజెపికి ఎనిమిది మంది ఎమ్మెల్యేలున్నారు. శనివారం చర్చల అనంతరం నిర్వహించే విశ్వాసపరీక్ష ఓటింగ్‌లో కేజ్రీవాల్ నిస్సందేహంగా నెగ్గుతారు. అయితే ఈడీ అధికారులు ఇప్పటికే మంత్రి అతిషి, కేజ్రీవాల్‌లకు నోటీసులు జారీచేసింది.

బిజెపి తమ ఎమ్మెల్యే లను కొనుగోలు చేసేందుకు కుట్రలు చేస్తోందని వీరు చేసిన ఆరోపణలపై ఢిల్లీ పోలీసులు నోటీ సులు జారీచేసారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేయడం బిజెపికి ఇది రెండోసారి అని వీరు ఆరోపించిన సంగతి తెలిసిందే. 2022లో కూడా ఆప్‌ప్రభుత్వం ఇదే విధంగా విశ్వాసపరీక్షను ప్రవేశపెట్టి ఓటింగ్‌లో విజయం సాధించిందని అన్నారు.

## గుజరాత్ హైకోర్టులో కేజ్రీవాల్‌కు చుక్కెదురు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** ఆప్ నేతలకు గుజరాత్ హైకోర్టులో చుక్కెదురైంది. ప్రధాని నరేంద్ర మోడీ విద్యా ర్హతపై చేసిన వ్యాఖ్యలపై ఓ విశ్వవిద్యాలయం దాఖలు చేసిన పరువు నష్టం కేసులో ఆ పార్టీ నేతలు అరవింద్ కేజ్రీవాల్, సంజయ్ సింగ్‌లకు ఊరట లభించలేదు. ఈ కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టు జారీ చేసిన సమన్లను రద్దు చేయాలంటూ వారు హైకోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. ఈ అభ్యర్థనలపై జస్టిస్ హస్ముఖ్ సుతార్ స్పందిస్తూ, ట్రయల్ కోర్టులోనే వారి వాదనలు వినిపించాలని సూచిస్తూ పిటిషన్లు కొట్టేశారు. తమ వ్యాఖ్యలపై గుజరాత్ యూనివర్శిటీ సెషన్స్ కోర్టును ఆశ్రయించకుండా, మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయలేరని ఆప్ నేతలు వాదించారు. పిఎం మోడీ డిగ్రీ విషయంలో ఆప్ నేతల వ్యా ఖ్యలు వెకిలిగా, అవమానకరంగా ఉన్నాయంటూ గుజరాత్ యూనివర్శిటీ గతేడాది ఏప్రిల్‌లో మెట్రోపాలిటన్ కోర్టును ఆశ్రయించింది. అదే నెలలో 15వ తేదీన న్యాయస్థానం ఇద్దరు నేతలకూ సమన్లు జారీచేసింది. దీంతో కేజ్రీవాల్, సంజయ్‌సింగ్‌పై కోర్టులో ఈ సమన్లను సమీక్షించాలని కోరారు. అక్కడ దిగువ న్యాయ స్థానం చర్యలను సెషన్స్ కోర్టు సమర్థించింది. దీంతో ఇద్దరు నేతలు తాత్కాలిక స్టే కోసం హైకోర్టును ఆశ్రయించగా అక్కడ ఊరటలభించలేదు. దీంతో సుప్రీంకోర్టుకువెళ్లగా విచారణకు నిరాకరించారు. ఆతర్వాత సెషన్స్‌కోర్టు కొత్తబెంచ్‌కు ఈ విషయాన్ని అప్పజెప్పిన తర్వాత 10రోజుల్లో విచారణ పూర్తి చేయాలని హైకోర్టు సూచించింది.

# రష్యా ప్రతిపక్షనేత అలెక్సీ నవాల్ని జైలులో మృతి



**మాస్కో, ఫిబ్రవరి 16:** రష్యా ప్రతిపక్ష నాయకుడు అలెక్సీ నవాల్ని ఆర్కిటిక్ జైలు కాలనీలో మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు. రష్యా ఫెడరల్ విచారణాధికారుల కేసుల్లోనే నవాల్నికి 19 ఏళ్ల జైలుశిక్షను విధించారు. జైలులో ఉదయం లేచిన తర్వాత కొంతదూరం నడిచేందుకు వెళ్లిన నవాల్ని స్పృహ కోల్పోయారని జైలులోని వైద్యులు ఆయనకు సపర్యలుచేసినా ఫలితం కనిపించలేదని మరణించినట్లు ధృవీకరించారని జైలు అధికారులు తెలిపారు. తిరిగి స్పృహలోకి వచ్చేవిధంగా అన్ని చర్యలు చేపట్టారని, అయితే సానుకూల ఫలితాలు రాలేదని, పారామెడికల్‌సిబ్బంది ఈ ఖైదీ చనిపోయినట్లు ధృవీకరించారన్నారు. మరణానికి గల కారణాలను గుర్తించాల్సి ఉందని రష్యా అధికారులు చెప్పారు. రష్యా విచారణకమిటీ మాట్లాడుతూ ఇందుకు సంబంధించి దర్యాప్తునకు ఆదేశించామన్నారు. నవాల్ని ప్రెస్ కార్యదర్శి కీరా యార్మిస్ మాట్లాడుతూ నవాల్ని మరణం సమాచారాన్ని తమకు ఇప్పటివరకూ అందించలేదని ఆరోపించారు. అలెక్సీ న్యాయవాది ఇపుడు ఖార్ప్ ప్రాంతానికి వెళుతున్నారని, జైలు అధికారులను కలిసి మొత్తం వివరాలు రాబడతారని చెప్పారు. నవాల్ని మృతి సమాచారాన్ని రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు కూడా చేరవేసారు. 47ఏళ్ల నవాల్ని రష్యాలో పేరుపొందిన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. వ్లాదిమిర్‌పుతిన్ అవినీతి పాలనపై ఆయన గళమెత్తారు. ఆయనకున్న యూట్యూబ్ ఛానల్‌లో పుతిన్ అవినీతిని ఎండగట్టారు. వేలాదిగా రష్యన్లు ఆయన విడియోలుచూసి వీధుల్లోకి వచ్చి నిరసనప్రదర్శనలు చేసారు. రష్యాలో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలపై కఠిన చట్టాలున్నప్పటికీ ప్రజలు వీధుల్లోకి వచ్చారు. జర్మనీనుంచి రష్యాకు వచ్చిన వెంటనే రష్యా దర్యాప్తు అధికారులు 2021 తొలినాళ్లలోనే అరెస్టుచేసారు. జర్మనీలోనే నవాల్నిపై నోవిచోక్ అనే ప్రమాదకర రసాయనంతో ఆయనపై దాడిచేసారు. ఆయనపై నమోదయిన కేసులను విచారించిన రష్యా కోర్టులు ఆయనకు 19 ఏళ్ల జైలుశిక్షణు వేసాయి. గత ఏడాది చివరిలోనే నవాల్నిని రష్యాకు ఉత్తర ప్రాంత సైబీరియాలోని ఆర్కిటిక్‌ప్రిజన్‌కాలనీకి అంటే కఠినమైన జైలుకు తరలించారు. నవాల్ని టెలిగ్రామ్ ఛానల్‌లో నవాల్ని మృతికి ఘననివాళులు అర్పించారు. ప్రేమికులరోజునే నవాల్ని తన భార్యకు నివాళులర్పిస్తూ పోస్టుచేసినట్లు ఆయన బృందం వెల్లడించింది. ప్రతిపక్షనేతగా జల్లో విస్తృత ప్రాచుర్యం పొందిన నవాల్నిని 74వ ఏటవరకూ జైలులోనే ఉంచేవిధంగా పుతిన్ ప్రభుత్వం కేసులునమోదుచేసి ఆయన్ను జైలుకు పంపించింది. 19 ఏళ్ల జైలుశిక్షకు అదనంగా మరో ఐదు తీర్పులతో మొత్తం 12 ఏళ్ల జైలు శిక్షను జోడించారు. నవాల్నిపై పుతిన్ ప్రభుత్వం అనుసరిస్తున్న దమననీతిపై పాశ్చాత్యదేశాలు ఇప్పటికీ విమర్శిస్తూనే ఉన్నాయి. 2021నుంచి నవాలిన్ని జైలులోనే ఉన్నారు. అంతకుముందు ఆయనకు జర్మనీనుంచి మాస్కోకు వస్తుండగా విమానంలోనే విషప్రయోగం జరిగిందన్న ఆరోపణలున్నాయి. రష్యా ఆసుపత్రినుంచి బెర్లిన్‌కు చికిత్సకోసం ఆయన్ను తరలించారు. ఐదునెలల తర్వాత రష్యాకువచ్చిన వెంటనే నవాల్నిని మళ్లీ అరెస్టుచేసారు. రెండున్నరేళ్లపాటు జైలులో ఉంచారు. ఇలా జైలుశిక్షను పొడిగిస్తూనే ఉన్న తరుణంలో గత ఏడాది డిసెంబరునుంచి ఆయన జైలులో కనిపించడంలేదన్న వార్తలు కూడా భగ్గుమన్నాయి. ఆ తర్వాత కొన్నిరోజులకు పోలార్ తోడేలు అన్న పేరున్న ఆర్కిటిక్ జైలుకు నవాల్నిని తరలించారు. జైలులో ఉండగానే నవాల్ని కన్నుమూసారు.



## నేవీ నిఘా విమానాల కొనుగోలు!

### రూ.29 వేల కోట్ల డీల్‌కు రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదం!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** భారత నావికా దళానికి తొమ్మిది సముద్ర నిఘా విమానాలు, కోస్ట్‌గార్డ్‌కు ఆరు గస్తీ విమానాలను కొనుగోలు చేసేందుకు రక్షణ మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. మేడ్ ఇన్ ఇండియా ప్రాజెక్టు కింద దేశంలో 15 మారిటైమ్ పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను తయారు చేయనున్నారు. వీటితో పాటు సి295 రవాణా విమానాలను సైతం తయారు చేయనున్నారు. ఈ డీల్ విలువ మొత్తం రూ.29 వేల కోట్లు. రక్షణ మంత్రిత్వ శాఖ కాన్పూర్‌కు చెందిన కంపెనీతో రూ.1752. 13 కోట్లతో ఒప్పందం చేసుకున్నది. ఈ డీల్ కింద 12.7 ఎంఎం రిమోట్ కంట్రోల్డ్ గన్స్ 463 కొనుగోలు చేయనున్నది. ఈ గన్స్‌ను నేవీతో పాటు కోస్ట్‌గార్డ్ సిబ్బందికి అందించనున్నారు. ఈ ఒప్పందాలు భారతదేశ సముద్రశక్తిని పెంచడంతో పాటు స్వావలంబన భారత్‌కు ప్రోత్సాహం అందిస్తాయని రక్షణశాఖ మంత్రిత్వ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, ఎయిర్‌బస్ సంయుక్తంగా విమానాలను తయారు చేయనున్నారు. వీటిలో అత్యాధునిక రాడార్, సెన్సార్లు అమరుస్తారు. హిందు మహాసముద్రంలో పట్టు సాధించేందుకు చైనా ప్రయత్నిస్తున్నది. అదే సమయంలో అంతర్జాతీయ షిప్పింగ్ మార్గాలపై దాడులు పెరుగుతున్నాయి. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత నావికాదళం సామర్థ్యం నిరంతరం పెంచుకుంటున్నది. భారత వైమానిక దళం ప్రకారం, 16 విమానాలను స్పెయిన్‌లో తయారు చేస్తారు. మిగతా 40విమానాలను గుజరాత్‌లోని వడోదరలో టాటా కంపెనీ తయారు చేయనున్నది.

# భారత్ సైన్యానికి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ

## చైనా దూకుడుకు చెక్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సైన్యంలలో భారత్ సైన్యం కూడా ఒకటి. దేశాన్ని రక్షించడం కోసం ఎలాంటి సమయాల్లోనైనా ఎలాంటి యుద్ధానికైనా ముందుంటారు. ఇక సైన్యం అలా సిద్ధంగా ఉండటానికి వారికి కఠోర శిక్షణ ఇస్తారు. ఈ క్రమంలోనే 2020లో చైనాతో గల్వాన్ లోయ లో జరిగిన ఘర్షణ తర్వాత కేంద్ర ప్రభుత్వం.. భారత సైనికుల శిక్షణలో కీలక మార్పులు చేసింది. ఆ ఘటన తర్వాత సైన్యానికి మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ఇప్పించి.. వారిని రాటుదేలుస్తోంది. ఆయుధాలు వాడనిసమయంలో కూడా ప్రత్యర్థిని మట్టికరిపించి..దేశాన్ని రక్షించేందుకు సైన్యాన్ని తయారు చేస్తున్నారు. ఇండియన్ ఆర్మీలోని ఆయా రెజిమెంట్ల సైనికులకు రోజువారీ ఫిట్‌నెస్ శిక్షణతోపాటు.. వివిధ మార్షల్ ఆర్ట్స్‌ను కూడా నేర్పిస్తున్నట్లు సైనిక వర్గాలు చెప్పినట్లు నేషనల్ మీడియాలో ఒక కథనాన్ని ప్రచురించింది. పంజాబ్ రెజిమెంట్‌లోని సైనికులకు ఘాతక్.. గూర్ఖా రెజిమెంట్‌కు కుక్రీ డ్యాన్స్.. మద్రాస్ రెజిమెం ట్‌కు కలిరిపయట్టు వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్పిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఇప్పటికే పంజాబ్ రెజిమెంట్ సైనికులను అరుణాచల్‌ప్రదేశ్‌లోని కిబితు ప్రాంతంలో ఉన్నతాధికారులు మోహరించారు. ఆ రెజిమెం ట్‌కు చెందిన సైనికులు ఇటీవలే జర్నలిస్టుల ముందు మార్షల్ ఆర్ట్స్‌ను ప్రదర్శించడంతో బయటపడింది. ఇక పంజాబ్ రెజిమెంట్ యూనిట్‌కు చెందిన మేజర్ కార్తికేయ జైస్వాల్ ఈ మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ గురించి మీడియాతో మాట్లాడారు. స్థానికంగా విధులు నిర్వర్తించే భూభాగం, ఆ ప్రాంతాలతోపాటు సైనికులు సరిహద్దుల్లో గస్తీ కాసే సమయంలో ఎదురయ్యే సవాళ్లు భిన్నంగా ఉంటాయని పేర్కొన్నారు. వేగంగా ప్రవహించే నదులు, ముళ్లు,వర్షాలు, ఎప్పటికప్పుడు త్వరంగా మారిపోయే వాతావరణం, ఎత్తయిన శిఖరాలు సరిహద్దుల్లో ఉంటాయని తెలిపారు. అందుకోసం సైనికులకు రోజువారీ శిక్షణ అవసరమని వెల్లడించారు. అందులో మార్షల్స్ ఆర్ట్స్ కూడా భాగమని వివరించారు. ఇక మేజర్ కార్తికేయ జైస్వాల్ చెప్పిన విషయాన్నే పంజాబ్ రెజిమెంట్ యూనిట్ కమాండింగ్ అధికారి కర్నల్ ప్రిన్స్ రోహిత్ కూడా వెల్లడించారు.


చైనా సైనికులతో భారత్ సైనికులు 2020జూన్‌లో గల్వాన్ లోయ ల్ ఘర్షణ పడిన తర్వాత ఇండియన్ ఆర్మీ ఈ మార్షల్‌ఆర్ట్స్‌ను మిలటరీ ట్రైనింగ్‌లో ప్రవేశపె ట్టింది. ఉధంపూర్‌లోని నార్తన్ కమాండ్.. ఇజ్రాయెల్‌కు చెందిన క్రావ్ మాగా అనే మార్షల్ ఆర్ట్స్‌ను ట్రైనింగ్‌లో భాంగం చేశారు. ఈ మేరకు ఆయా యూనిట్లకు నార్తర్న్ కమాండ్ లేఖలు రాసింది. ఈ నేపథ్యంలోనే ఆయా యూనిట్లు తమకు అవసరమైన మార్షల్ ఆర్ట్స్‌ను ఎంచుకు న్నాయని సైనిక అధికారి ఒకరు వెల్లడించారు. భారత సైనికులకు ప్రస్తుతం నేర్పించిన మార్షల్స్ ఆర్ట్స్‌కారణంగా ఇప్పుడు సరిహద్దుల వెంట ఘర్షణలు జరిగినా ఎం ఆందోళన చెందాల్సిన అవస రం లేదని పేర్కొన్నారు.

# ఏడుగురు కేంద్ర మంత్రుల్ని తిరిగి రాజ్యసభకు పంపని బిజెపి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** దేశంలోని 15 రాష్ట్రాల్లో ఉన్న 56 రాజ్యసభ స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు ఈ నెలలో జరగనున్నాయి. ఈ నెల 27న జరిగే ఈ ఎన్నికల్లో అధికార, విపక్ష పార్టీలకు చెందిన పలువురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాజ్యసభ ఎన్నికల విషయంలో తీసుకుంటున్న నిర్ణయాలు చర్చనీయాంశమవుతున్నాయి. ఇదే క్రమంలో ఇప్పటికే రాజ్యసభ సభ్యులుగా ఉన్న ఏడుగురు కేంద్రమంత్రుల్ని మరోసారి బిజెపి నామినేట్ చేయకపోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవియా, విద్యామంత్రి ధర్మేంద్రప్రధాన్, జూనియర్ ఐటి మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్, మత్స్య మంత్రి పురుషోత్తమ్ రూపాల, మైక్రో, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రి నారాయణ్ రాణే, జూనియర్ విదేశాంగ మంత్రి వి.మురళీధరన్‌లకు ఈసారి బిజెపి రాజ్యసభ టికెట్లు నిరాకరించింది. అయితే మరికొన్ని రోజుల్లో లోక్‌సభ పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో కేంద్రమంత్రులుగా ఉన్న వీరిని కాదని ఇతరులను బిజెపి రాజ్యసభకు పంపుతోంది. అదే సమయంలో వీరిని లోక్‌సభ ఎన్నికల్లో బరిలోకి దింపబోతోంది. ఈసారి అయోధ్య రామమందిరం నిర్మాణం పూర్తికావడంతో దేశవ్యాప్తంగా బిజెపి గాలి బలంగా ఉంటుందన్న అంచనాలున్నాయి. ఈ నేపథ్యంలో వీరిని లోక్‌సభ ఎన్నికల్లో బరిలోకి దింపితే సునాయాసంగా గెలిచి వస్తారని బిజెపి లెక్కలేస్తోంది. దీంతో వీరికి బదులుగా ఇతరుల్ని రాజ్యసభకు పంపుతోంది.

# కార్టొశాట్-2 ఉపగ్రహం తీసి పంపించిన భూమి చిత్రాలు



కార్టొశాట్-2 తీసి పంపించిన భారత భూభాగం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ గతంలో ప్రయోగించిన కార్టొశాట్-2 ఉపగ్రహం హై రిజల్యూషన్ ఇమేజింగ్‌తో భూమి చిత్రాలను తీసి శాస్త్రవేత్తలకు పంపించింది. అత్యంత శక్తివంతమైన ఈ రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహం ఈ నెల 14న ఇస్రో శాస్త్రవేత్తలకు విలువైన సమాచారం అందించినట్లు శుక్రవారం ప్రకటించారు. భూమికి 635 కిలోమీటర్లు-380 కిలోమీటర్ల మధ్య దూరంలో పరిభ్రమిస్తున్న కార్టొశాట్-2 ఉపగ్రహం అక్కడి నుంచే మన దేశంలోని భూభాగాన్ని నిశితంగా పరిశీలించి ఫొటోల ద్వారా సమాచారం అందించింది. ఈ ఫొటోలను ఇస్రో తన ఎక్స్ ఖాతాలో ప్రచురించింది.

## అయోధ్య రామాలయం ప్రతిరోజు గంటసేపు మూసివేత!



**అయోధ్య, ఫిబ్రవరి 16:** అయోధ్యలో రామాలయాన్ని ఈ శుక్రవారం నుంచి ప్రతిరోజు ఒక గంట సేపు మూసి ఉంచనున్నారు. మధ్యాహ్నం వేళ ఆలయాన్ని మూసివేయనున్నారు. ఆ ఆలయ ప్రధాన పూజారి ఈ విషయాన్ని తెలిపారు. జనవరి 22వ తేదీన ఆలయాన్ని ఓపెన్ చేసిన విషయం తెలిసిందే. అయితే భారీ సంఖ్యలో భక్తులు వస్తున్న నేపథ్యంలో ఇప్పటి వరకు ఆలయాన్ని మధ్యాహ్నం మూసివేయలేదు. ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ఆలయాన్ని తెరిచి ఉంచుతారు. తెల్లవారుఝామున 4 గంటలకే బాలరాముడికి పూజలు చేస్తారు. కానీ రెండు గంటలు విరామం తీసుకుని ఆరు గంటల నుంచి దర్శనానికి అవకాశం కల్పిస్తారు. రామ్‌లల్లా అయిదేళ్ల బాలుడు అని అన్ని గంటలపాటు విశ్రాంతి తీసుకోకుండా ఆ చిన్నారి ఉండలేరని, రామ్‌లల్లాకు విశ్రాంతి అవసరమని, మధ్యాహ్నం 12.30 నిమిషాల నుంచి 1.30 వరకు ఆలయాన్ని మూసివేయాలని ట్రస్ట్ నిర్ణయించినట్లు ఆచార్య సత్యేంద్ర దాస్ తెలిపారు. రామాలయాన్ని తెరవడానికి ముందు టెంటులో ఉన్న సమయంలో ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు దర్శనం ఉండేది. దాంట్లో మధ్యాహ్నం 1.30 నుంచి 3.30 వరకు బ్రేక్ తీసుకునేవారు.

# ఎయిర్‌పోర్టులో వీల్‌చైర్ లేక.. నడుచుకుంటూ వెళ్లి వృద్ధుడి మృతి

**ముంబై, ఫిబ్రవరి 16:** మహారాష్ట్రలోని ముంబై ఎయిర్‌పోర్టులో విషాదకర ఘటన చోటు చేసుకుంది. చక్రాల కుర్చీ అందుబాటులో లేకపోవడంతో 80యేళ్ల వృద్ధుడు ప్రాణాలు కోల్పోయారు. విమానం నుంచి ఇమ్మిగ్రేషన్ కౌంటర్ వద్దకు నడుచుకుంటూ వెళ్లి అక్కడే కుప్పకూలి చనిపోయాడు. ఫిబ్రవరి 12న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అమెరికాలోని భారత సంతతికి చెందిన వృద్ధుడు గత సోమవారం తన భార్యతో కలిసి ఎయిరిండియా విమానంలో న్యూయార్క్ నుంచి ముంబై చేరుకున్నారు. టిక్కెట్ కొనుగోలు సమయంలోనే వీరిద్దరూ వీల్‌చైర్ ప్రయాణికులుగా బుక్ చేసుకున్నారు. ఎయిర్‌పోర్టులో సరిపడా చక్రాల కుర్చీలు అందుబాటులో లేకపోవడంతో వీరికి ఒకటే ఇచ్చారు. అందులో తన భార్యను కూర్చోబెట్టిన అతడు, ఆమె వెంట నడుచుకుంటూ వెళ్లాడు. విమానం దిగిన ప్రాంతం నుంచి దాదాపు 1.5 కిలోమీటర్లు నడిచిన అతడు ఇమ్మిగ్రేషన్ కౌంటర్ వద్దకు రాగానే ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఎయిర్‌పోర్టు సిబ్బంది వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయినట్లు ధ్రువీకరించారు. ఘటనపై ఎయిరిండియా దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. 'ఇది దురదృష్టకర ఘటన. ఆ రోజు వీల్‌చైర్‌లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. చక్రాల కుర్చీని ఏర్పాటు చేసే వరకు ఎదురుచూడాలని మేం ఆ ప్రయాణికుడికి చెప్పాం. కానీ ఆయన తన భార్య వెంటే నడుచుకుంటూ వెళ్తానని చెప్పారు. మృతుడి కుటుంబంతో మేం సంప్రదింపులు జరుపుతున్నాం. వారికి అవసరమైన సాయం అందిస్తాం' అని ఎయిరిండియా తన ప్రకటనలో వెల్లడించింది.

ఘటనపై ముంబై ఎయిర్‌పోర్టు ప్రతినిధులు స్పందించలేదు. న్యూయార్క్ నుంచి ముంబై చేరుకున్న ఆ విమానంలో 32 మంది వీల్‌చైర్ కోసం బుక్ చేసుకున్నట్లు ఎయిర్‌పోర్టు వర్గాలు వెల్లడించాయి. గ్రౌండ్ సిబ్బంది వద్ద కేవలం 15 మాత్రమే అందుబాటులో ఉన్నా యని పేర్కొన్నాయి.



## ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం..11 మంది సజీవ దహనం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 16:** దేశ రాజధాని ప్రాంతంలో ఘోరం జరిగింది. అలీపూర్ పెయింట్ ఫ్యాక్టరీలో పేలుడు సంభవించిన మంటలు చెలరేగగా పదకొండు మంది మృతిచెందారు.మంటలు అదుపులోకి వచ్చినప్పటికీ మరికొందరి ఆచూకీ లేకపోవడంతో మృతులసంఖ్య ఇంకా పెరగవచ్చని భావిస్తున్నారు.అలీపూర్ దయాల్‌పూర్ మార్కెట్‌లో ఓపెయింట్ ఫ్యాక్టరీలో మంటలు చెలరేగగా అవి చుట్టుపక్కల ఇళ్లు, దుకాణాలకు సైతం వేగంగా వ్యాపించాయి.సమాచారం అందుకున్న అగ్నిమాపక దళం అక్కడికి చేరుకని గాయపడినవారిని ఆస్పత్రికి తరలించారు.సమాచారం 5గం.లకు సమాచారాం చేరగా అక్కడికి చేరుకుని 9గం.లలోపు మంటలు అదుపులోకి వచ్చాయి.22 ఫైరింజన్లలో అతికష్టం మీదే అదుపులోకి వచ్చాయని గాయపడినవారిని ఆసుపత్రికి తరలించారన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు.

# ఆస్పత్రిలో చేరిన ప్రియాంకగాంధీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంక గాంధీవాద్రా ఆస్పత్రిలో చేరారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా వెల్లడించారు. అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చేరానని, అందువల్ల శుక్రవారం భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొనలేనంటూ ట్వీట్ చేశారు. కాగా, ప్రియాంక గాంధీ సోదరుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్‌యాత్ర శుక్రవారం సాయంత్రం బీహార్ రాష్ట్రం నుంచి ఉత్తరప్రదేశ్‌లోకి ప్రవేశించనుంది. న్యాయ్ యాత్ర యుపిలోకి ప్రవేశించిన తర్వాత చందౌలీలో తన సోదరుడితో ప్రియాంకగాంధీ చేరాల్సి ఉంది. అయితే అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చేరడంవల్ల ఇవాళ యాత్రలో పాల్గొనలేనంటూ వెల్లడించారు. 'భారత్ జోడో న్యాయ్ యాత్ర ఉత్తరప్రదేశ్‌కు చేరుకోవడానికి నేను ఎంతో ఆసక్తిగా ఎదురు చూశాను. కానీ అనారోగ్యం కారణంగా ఈరోజే నేను ఆస్పత్రిలో చేరాల్సి వచ్చింది. ఆరోగ్యం కుదు టపడగానే యాత్రలో చేరతాను' అంటూ ట్వీట్ చేశారు. యాత్ర యుపిలో ప్రవేశిస్తున్న సందర్భంగా తన సోదరుడు రాహుల్‌గాంధీ, ఇతర కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల స్తంభన! ఐటి ట్రిబ్యునల్‌లో అప్పీలుతో మళ్లీ పునరుద్ధరణ

## ఇదంతా ఎన్డీయే కుటక్రోణమేనన్న కాంగ్రెస్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** దేశంలో సార్వత్రిక ఎన్నికల హడావుడి నడుస్తోన్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. తమ పార్టీ బ్యాంకు ఖాతాలు స్తంభించాయని శుక్రవారం ప్రకటించింది. వాటిలో యూత్ కాంగ్రెస్ ఖాతాలు కూడా ఉన్నాయని తెలిపింది. ఆదాయపు పన్నుశాఖ అధికారులు తమ ఖాతాలను స్తంభింపచేసారని ప్రకటించిన వెనువెంటనే కొద్దిసేపటికే మళ్లీ ఖాతాలను పునరుద్ధరించారు. 'ఇది ప్రజాస్వామ్య ప్రక్రియకు విఘాతం కలిగించే దెబ్బ' అని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అజయ్ మాకెన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాతాలను ఆదాయపన్ను శాఖ స్తంభింపచేసిందని చెప్పారు. 'ఖాతాల స్తంభనపై ఆదాయపు పన్నుశాఖ ఢిల్లీ అప్పీలేట్ ట్రిబ్యునల్‌లో అప్పీలుచేయడంతో ఖాతాలపై స్తంభనను తొలగించారని డిపిసిసి అధ్యక్షుడు అజయ్‌మాకెన్ చెప్పారు. విద్యుత్ బిల్లులు, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి ప్రస్తుతం మా చేతిలో ఒక్క రూపాయి కూడా లేదు. న్యాయ యాత్రతో పాటు పార్టీకి చెందిన రాజకీయ కార్యకలాపాలపై ఈ నిర్ణయం ప్రభావం చూపనుంది. మేం జారీచేసిన చెక్కులను బ్యాంకులు అంగీకరించడం లేదని మాకు సమాచారం అందించింది.కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్‌అయ్యాయి. క్రౌడ్ ఫండింగ్ ద్వారా వచ్చిన డబ్బు నిలిచిపోయింది' అని మాకెన్ తెలిపారు.

## మణిపూర్‌లో మళ్లీ హింస: ఇద్దరు మృతి

**ఇంఫాల్, ఫిబ్రవరి 16:** మణిపూర్‌లో మరోసారి హింసాత్మక పరిస్థితులు నెలకొన్నాయి. కుకీ, జో తెగలు అధికంగా ఉండే చురచంద్‌పూర్ జిల్లాలో గురువారం అర్ధరాత్రి వందలాది మంది పోలీస్ సూపరిండెంట్ కార్యాలయంపై దాడికి పాల్పడ్డారు. దీంతో ఇద్దరు మృతి చెందగా, 25 మందికిపైగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 14న చురచంద్‌పూర్ జిల్లాకు చెందిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సియామ్‌లాల్‌పాల్ రాష్ట్రంలో అల్లర్లకు పాల్పడుతున్న సాయుధ వ్యక్తులతో సెల్ఫీ దిగిన విడియో సోషల్ మీడియాలో వైరలైంది. దీంతో జిల్లా ఎస్పీ శివానంద్ ఆయనను విధుల నుంచి సస్పెండ్ చేశారు. ఈ నేపథ్యంలో హెడ్ కానిస్టేబుల్‌ను అన్యాయంగా సస్పెండ్ చేశారని ఆరోపించారు. తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్‌తో సుమారు 400 మందితో కూడిన సాయుధ గుంపు ఎస్పీ కార్యాలయంపై దాడికి పాల్పడింది. ఆఫీస్‌లోకి చొరబడి ఆస్తులను ధ్వంసం చేశారు. అంతేకాకుండా రాళ్లతో విరుచుకుపడ్డారు. ఈ దాడికి ప్రతిస్పందనగా భద్రతా బలగాలు ఆందోళన కారులపైకి టియర్ గ్యాస్ షెల్స్‌ను ప్రయోగించారు. ఈ క్రమంలోనే ఇద్దరు మరణించగా, 25 మందికిపైగా గాయపడ్డట్టు పోలీసులు తెలిపారు. కాగా చురచంద్‌పూర్ కుకీ-జో తెగల ఆధిపత్యం ఉన్న జిల్లా. గతేడాది ప్రారంభమైన జాతి ఘర్షణల వల్ల ఎక్కువగా ప్రభావితమైన ప్రాంతం ఇదే కావడం విశేషం.

# రాజధాని ఫైల్స్ సినిమాను అడ్డుకోవడం జగన్ పిరికి పంద చర్య



- పరదాల చాటున తిరిగే ముఖ్యమంత్రికి రైతు ఆవేదన కనిపించదు
- టిడిపి నేత గోరంట్ల

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులు పడుతున్న ఆవేదనను, ఇబ్బందులను సామాజిక బాధ్యతతో సినిమా తీస్తే ఆ సినిమాను చూసి జగన్ రెడ్డి వెన్నులో వణుకు పుట్టిందని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఘనత జగన్ రెడ్డిదేనని రాష్ట్ర రాజధాని కోసం 34వేల మంది రైతులు నిస్వార్థంగా అన్ని వర్గాల వారు, కులాల వారు భూములు ఇచ్చారని నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజధాని ఏర్పాటును స్వాగతిస్తున్నామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో డ్రామాలు ఆడాడని గోరంట్ల మండిపడ్డారు. రాష్ట్ర రాజధానిగా అమరావతి వస్తే అక్కడ ఉన్న పేదవారికి, పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్న నమ్మకంతోనే నాడు చంద్రబాబు నాయుడు అమరావతిని రాజధానిగా చేయాలని దానికి అక్కడున్న రైతులు సహకరించాలని ఆయన కోరడంతో 34వేల మంది స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని నేడు వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక 276 మంది రైతులను పొట్టన పెట్టుకుని వేల మంది రైతు కుటుంబాలను రోడ్డున పడేసింది నిజం కాదా అని గోరంట్ల ప్రశ్నించారు. సామాజిక బాధ్యతతో వాస్తవాలను సినిమాగా తీస్తే తప్పెలా అవుతుంది అని మీరు చేసిందే కదా వాళ్లు చూపించింది . మరి ఉలుకెందుకు అని మొన్నటి వరకూ మూడు రాజధానులు అన్నారు. ఇప్పుడు ఉమ్మడి రాజధాని అంటున్నారు అని గోరంట్ల మండిపడ్డారు. జగన్ రెడ్డి గొప్ప నాయకుడని, గొప్ప మేధావని తనకి తాను డప్పు కొట్టుకుంటూ తీయించుకున్న చిత్రాలకు జనాలు రావడం లేదని చిత్రానికి ప్రేక్షకులను తీసుకొచ్చే బాధ్యతను వాలంటీర్లకు, ప్రభుత్వ ఉద్యోగులకు జగన్ బాధ్యత అప్పచెప్పారని వారి చిత్రాలకు రెవెన్యూ అధికారులు కలెక్టర్లు దగ్గర ఉండి కలెక్షన్స్ చూడాలని ఈ ముఖ్యమంత్రి చెప్పడం సిగ్గుచేటు అని గోరంట్ల అన్నారు. ఇక రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ హయాంలో కట్టిన టిడ్కో ఇళ్లను నాలుగు సంవత్సరాల పది మాసాలు ఇవ్వకుండా ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓట్లు కోసం ప్రజలను మోసగిస్తున్నారని, ఎందుకు పనికిరాని పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని, ఒక రాజమండ్రి అభివృద్ధి అంతా తానే చేశారని ఎంపీ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, సుందరీకరణ పేరుతో కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని పాడు చేస్తున్నారని నగరంలో చాలా చోట్ల రోడ్లు, డ్రైనేజీలు బాలేదని అవి వారికి కనిపించడం లేదని గోరంట్ల అన్నారు. ఈ కార్యక్రమంలో నూర్ బాషా సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ సుభాన్, పిన్నింటి ఏకబాబు, పిన్నింటి రవిశంకర్, షేక్ ఖాసీం, సయ్యద్ ఉమర్, అనసూరి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# అరసవిల్లి శ్రీసూర్యనారాయణస్వామి సన్నిధిలో రథసప్తమి

- అర్ధరాత్రి క్షీరాభిషేకంతో ప్రత్యేకపూజలు
- ఇతర రాష్ట్రాల నుంచి తరలి వచ్చిన భక్తులు



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ సూర్యనారాయణస్వామి వారి రథసప్తమి వేడుకలు అర్ధరాత్రి 12.30 గంటల నుంచి స్వామి వారికి అభిషేకాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామివారి నిజరూప దర్శనానికి జిల్లా నలుమూలల నుండే కాక ఇతర రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. ముందుగా విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి ప్రారంభించి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పాలకమండలి సభ్యుల పట్టువస్త్రాలు అర్పించారు. స్వామి వారి నిజరూప దర్శనాన్ని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు, రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, బెల్లాన చంద్రశేఖర్, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, పాలవలస విక్రాంత్, శాసన సభ్యులు గొర్లె కిరణ్‌కుమార్, విశ్వాసరాయి కళావతి, కంబాల జోగులు, తెలంగాణ రాష్ట్రం ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా, జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక స్వామివారిని దర్శించుకున్నారు. రథసప్తమి ప్రత్యేక అధికారి విజయ్‌కుమార్ పట్టువస్త్రాలు సమర్పించారు. కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి కుటుంబ సభ్యులు, బాలల హక్కుల కమిషన్ మెంబర్ గొండు సీతారాం, ఆహార సలహా మండలి సభ్యులు కాంతారావు, చోడవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ స్వామిని దర్శించుకున్నారు.



# తిరుపతిలో అధికార పార్టీ నేతల భూకబ్జా, అక్రమ నిర్మాణాలు

- పట్టించుకోని టిటిడి పాలకవర్గం
టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్

**అమరావతి,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జగన్ పాలనలోప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప పుణ్యక్షేత్రం తిరుమలలో భూకబ్జాలు, ఆక్రమణలు పెచ్చుమీరాయని, వైకాపానేతలు తిరుమల తిరుపతిలో ఎక్కడా సెంటు భూమి వదలకుండా కబ్జా చేస్తున్నారని, అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నా టిటిడి ఈఓకు ఏమాత్రం పట్టటం లేదని టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఉదయం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. విశాఖ శారదీపీటంకు ఇటీవల టిటిడి 5వేల చదరపు అడుగుల భూమిని వసతిగదుల నిర్మాణం నిమిత్తం కేటాయించారన్నారు. టిటిడి కేటాయించిన భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకముందే విశాఖ శారదాపీఠం ఎలాంటి అనుమతిలేకుండా 4,817 చదరపు అడుగుల భూమిని ఆక్రమించిందన్నారు.. ఇచ్చిన భూమిలో ఎలాంటి నిర్మాణం పనులు ప్రారంభించకుండా, మరలా భూమి ఎలా ఆక్రమిస్తారని ప్రశ్నించాల్సిన టిటిడి విభాగం, అక్రమించిన 4,817 చదరపుఅడుగులు భూమిని రెగ్యులరైజ్ చేసిందన్నారు.. ఇదేమీ విధానం అంటూ, ఇందుకు టిటిడి ఈవో, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, దేవాదాయ శాఖ విజిలెన్స్ అధికారులు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. శారదాపీఠం అక్రమించిన భూమిని ప్రత్యేక జీవో ఇచ్చి మరీ రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరం టిటిడికి ఎందుకొచ్చిందన్నారు. దీనికి హిందువులకు సమాధానం చెప్పాలన్నారు. ఇదే పనిని ఎవరైనా అడుగు జాగాలేని పేదవాడు చేస్తే ఊరుకుంటారా? అని నిలదీశారు. శారదా పీఠం భూఆక్రమణపై ఒక సామాన్య భక్తుడు హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (రిట్ పిటిషన్) వేస్తే, తిరుమలలోని గోగర్భం వద్ద నిర్మిస్తున్న భవనాల పనుల్ని తక్షణమే ఆపేయాలని, సెట్ బ్యాక్స్ వదలకుండా ఇష్టానుసారం నిర్మాణం చేపట్టం సరైన పద్ధతి కాదని చెబుతూ, న్యాయస్థానం స్పష్టమైన తీర్పు ఇచ్చిందన్నారు. హైకోర్టు తీర్పు వచ్చాక కూడా టిటిడి అధికారులు స్పందించకుండా తేలుకుట్టిన దొంగల్లా మిన్నకుండిపోయారన్నారు.

# కోళ్లు పట్టుకునేందుకు పశు సంవర్ధక శాఖ వేట ప్రారంభం

**కోవూరు, (నెల్లూరు) ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో బర్డ్ ఫ్లూ వ్యాధి కోళ్లకు సోకిన విషయం నిర్ధారణ కావడంతో ఎట్టకేలకు శుక్రవారం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులు అప్రమత్తం అయ్యారు. జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఆదేశాల మేరకు పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య, పశు సంవర్ధక శాఖ వైద్యులు, పశు సహాయకులు ప్రత్యేకమైన మాస్కులు ధరించి ప్రతి ఇంటికి వెళ్లి ఈ వ్యాధి సోకిన కోళ్లను పట్టుకునే కార్యక్రమాన్ని చేపట్టారు. చనిపోయిన ఈ కోళ్లను ఒక ప్రత్యేక గొయ్యి తీసి అందులో పాతిపెట్టేలా చర్యలు తీసుకుంటున్నారు. నిబంధనల ప్రకారం కోళ్లు మృతిచెందిన ప్రాంతానికి 10 కిలోమీటర్ల పరిధిలో 3 రోజులపాటు చికెన్ షాపులను మూసి వేయాలని ఇదివరకే జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా గుమ్మలదిబ్బ ప్రాంతం పరిధిలో మూడు నెలల వరకు చికెన్ సాపులను తెరవకుండా సంబంధిత అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. అన్ని ప్రధాన శాఖలు సమన్వయం చేసుకుని ప్రజల్లో కోళ్ల పెంపకం దారుల్లో చికెన్ షాపు యాజమాన్యంలో అవగాహన తీసుకుని రావాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటికే కోవూరు సర్పంచ్ విజయ, పంచాయతీ కార్యదర్శి శివకుమార్‌లు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఈ గ్రామంలో ఉండి గ్రామంలో ఎక్కడా కూడా చెత్తాచెదారాలు లేకుండా శానిటైజేషన్ ప్రక్రియను యుద్ధప్రాతి పదిన చేపట్టారు. మొత్తం మీద రాష్ట్ర వ్యాప్తంగా కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామం ఒక్క సారిగా వెలుగులోకి రావడంతో ప్రజల్లో ఆందోళన బయలుదేరింది. రెవెన్యూ, పోలీస్, పశు సంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు అధికార సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఈ బర్డ్ ఫ్లూ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకున్నారు.



చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరిన నేతలు

# చంద్రబాబు సమక్షంలో పలువురు టిడిపిలో చేరిక

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** సార్వత్రి ఎన్నికలు సమీపిస్తున్న వేళ్ల వైకాపాకు తట్టిషాక్ తగులుతోంది.. వివిధ నియోజకవర్గాల్లోనేతలు ఆపార్టీని వీడి టిడిపిలో చేరుతున్నారు. తాజాగా కర్నూలు, కదిరి, రాయదుర్గం, కోవూరు, అద్దంకి నియోజక వర్గాలకు చెందిన నేతలు ఉండవల్లిలోని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునివాసంలో ఆయన సమక్షంలో పార్టీలోచేరారు.. కోవూరు నియోజకవర్గానికి చెందిన నెల్లూరు జిల్లావైకపా రైతు విభాగం అధ్యక్షుడు సూరా శ్రీనివాసులురెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం జడ్పీటిసి సూరా దీప, కౌన్సిలర్ అందె ప్రత్యూష, అద్దంకి నియోజకవర్గంకు చెందిన వైకపా రాష్ట్ర కార్యదర్శి అట్లా చిన్నవెంకటరెడ్డి, సంతమాగులూరు, ఎంపిపి ఏనుబర్ల యలమంద, కర్నూలు నియోజకవర్గానికి చందిన మైనార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఖాసీ, వాసవీ పైపుల కంపెనీ అధినేత సత్రశాల జగన్నాధన, లక్ష్మీనారాయణరెడ్డి, ఆళ్లగడ్డ నియోజకవర్గానికి చెందిన కాటన్‌బోర్డు మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి,

రాయదుర్గం నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు డాక్టర్ నీలకంఠారెడ్డి, సహా అయా నియోజకవర్గాల మాజీ జడ్పీటీసలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు ,

సీనియర్ నాయకులు టిడిపిలో చేరారు. వీరికి చంద్రబాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 'రాజధాని ఫైల్స్' సందేశాత్మకంగా ఉంది: అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జరుగుతున్న యదార్థ సంఘటనలు, అమరావతి కోసం 1500 రోజులకు పైగా అలుపెరుగని పోరాటం చేస్తున్న ఉద్యమ నేపథ్యాన్ని కేవలం 150 నిముషాల వ్యవధిలో సహజసిద్ధంగా చిత్రీకరించటం నిజంగా అభినందనీయమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం 'రాజధాని ఫైల్స్' సినిమాను వీక్షించిన అనంతరం ఆయన మాట్లాడారు.. ఎక్కడా అన్పించకుండా, ఆ పాత్రల్లో ఏదో ఒక పాత్రను మనకు అన్వయించుకునేలా చేయ గలగటం,
అలాగే సందేశాత్మకంగా ఉండే ఒక అర్థవంతమైన ముగింపు ఈచిత్రానికి హైలెట్ అన్నారు అమరావతి ఉద్యమానికి, ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్‌కు మనం నిజంగా ఏదైనాచేయాలి అని అనుకుంటే పదిమందిని ప్రోత్సహించటం కనీసంకొంత మందికైనా కనువిప్పు కల్గించిన వారమవుతామని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

# జిల్లాలోని అన్ని స్థానాల్లో టిడిపి జెండా ఎగురుతుంది

- అన్ని నియోజకవర్గాల్లో సమన్వయ కమిటీ సమావేశాలు
- 22న జిల్లాస్థాయిలో భారీ బహిరంగ సభ
- సత్యసాయి జిల్లా టిడిపి నేతల తీర్మానం

**అనంతపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త బ్యూరో** వచ్చే ఎన్నికల్లో శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో టిడిపి జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. రామగిరి మండలం, వెంకటాపురం గ్రామంలో జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. జిల్లా తెదేపా అధ్యక్షులు బికె.పార్థసారధి, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె ర ఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ధర్మవరం తెదేపా ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నియోజకవర్గాల్లో చేపట్టబోయే అంశాల గురించి చర్చించారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, అలాగే వైసీపీ నుంచి పార్టీలోకి వచ్చే వారికి సముచిత స్థానం కల్పించడం, వారికి ధైర్యం ఇవ్వడం వంటి అంశాల గురించి చర్చించారు. పార్టీ కోసం గత ఐదేళ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ కేసులు భరిస్తూ, ఆర్థికంగా దెబ్బతిన్న నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఈనెల 19న నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించారు. అలాగే ఈ నెల 22న జిల్లా స్థాయి బహిరంగ సభను నిర్వహించుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో శ్రీ సత్యసాయి జిల్లాలో వైసీపీ కనుమరుగవుతుందన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో కనీసం డిపాజిట్లు కూడా వచ్చే అవకాశం లేదన్నారు. ఇప్పటికే ఈ ప్రభుత్వంపై అన్ని వర్గాల వారు ఆగ్రహంగా ఉన్నారన్నారు.

# నేను ఖూనీలు చేసినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటూ


- రఘువీరారెడ్డి పొలిటికల్ బ్రోకర్ - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కీలక మంత్రిగా పని చేసి ప్రస్తుతం సిడబ్ల్యూసి సభ్యునిగా ఉన్న మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి పై వైసిపి నేత, రాష్ట్ర మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపణ చేశారు. రఘువీరారెడ్డి పొలిటికల్ బ్రోకర్ అని, పుట్టపర్తి సత్యసాయిబాబా చనిపోయినప్పుడు ఆయన పార్థీవ దేహం తరలించక ముందే అప్పుడు మంత్రిగా ఉన్న రఘువీరారెడ్డి డబ్బు సంచులను తరలించారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చచ్చిపోయిందని ఇటీవల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలపై శుక్రవారం ఉదయం అనంతపురంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. మంత్రి పెద్దిరెడ్డి రఆమచంద్రారెడ్డి ఫైర్ అయ్యారు. కూనీలు చేసేవారు కూడా కాంగ్రెస్ గురించి మాట్లాడతారా అంటూ కౌంటర్ ఇచ్చారు. మాజీ మంత్రి రఘువీరారెడ్డి వ్యాఖ్యలపై మంత్రి మళ్లీ పై విధంగా విరుచుకుపడడం విశేషం. ఈ నెల 18తేదిన రాప్తాడులో సిద్ధం సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఏర్పాట్లను శుక్రవారం మధ్యాహ్నం పలువురు ఎమ్మెల్యేలు వైసీపీ నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విలేక రులతో మాట్లా డుతూ.. అనంత పురం జిల్లా రాప్తాడులో ఈనెల 18న జరిగే సిద్ధం సభ ద్వారా సీఎం వైఎస్.జగన్ రాష్ట్ర ప్రజలకు సందేశాన్ని ఇస్తారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడ జరగని విధంగా ఇక్కడ సభ నిర్వహిస్తామన్నారు. ఇతర పార్టీలు కూడా సీఎం వైఎస్‌జగన్ సభపై దృష్టి పెట్టారు. ముందు జరిగిన రెండు సిద్ధం సభలకంటే ఇంకా గొప్పగా ఉంటుందని ఎన్నికల పోరాటానికి సంసిద్ధం అనేందుకే సిద్ధం సభ అని ఆయన వ్యాఖ్యానించారు. శాసనసభలు అందరూ పెద్ద ఎత్తున పార్టీ క్యాడర్‌ను సభకు తీసుకురావాలని కోరారు. ఆ రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు అందరూ సభా ప్రాంగణానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.

# వలంటీర్లే వైఎస్సార్సీ భావి లీడర్లా?



జగన్ వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ స్పందించాలి
- ఐదేళ్లుగా రూ.9,633 కోట్ల ప్రజలసొమ్ము వారికెలా ఎలా దోచిపెట్టారు
- తన కోసం, తనపార్టీ కోసం పనిచేయాలని జగన్ చెప్పటమేంటి?
- ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నాం - టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమా

అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి: వలంటీర్లే వైకాపా భావి నాయకులు.అన్న జగన్‌రెడ్డిపై, 5 ఏళ్లుగా వారి సేవలు పొందిన వైకాపాపై ఎన్నికల కమిషన్ కఠినచర్యలు తీసుకోవాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండాఉమామహేశ్వరరావు అన్నారు.. 5 ఏళ్లుగా ప్రజాసేవకులుగా ఉంటారని చెప్పిన వలంటీర్లు ఎన్నికలకు రెండు నెలలముందు వైకాపా నాయకులు ఎలా అయ్యారో, జగన్‌రెడ్డి 5 ఏళ్లలో వారికి రూ.9,663 కోట్ల ప్రజలసొమ్ము ఎలా దోచిపెట్టారో ఎన్నికల సంఘం ప్రశ్నించాలన్నారు.. జగన్‌రెడ్డి తనపార్టీ భావినాయకులకు దోచిపెట్టిన సొమ్మును పైసలతోసహా అతని నుంచే రాబట్టాలన్నారు.. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో బొండా ఉమా మీడియాతో మాట్లాడారు.. 5ఏళ్లుగా వలంటీర్ల సేవలు పొందిన వైకాపా గుర్తింపు రద్దుచేసి, ఎన్నికల్లో పోటీచేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వలంటీర్లు ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి జగన్‌రెడ్డిపై, వైకాపా నాయకులపై తిరగబడాలన్నారు..వలంటీర్ల సభలో జగన్‌రెడ్డి తన నిజస్వరూపం బయటపెట్టుకున్నారన్నారు.. ఇప్పటి వరకు వలంటీర్లను.. ప్రజలకు సేవచేయటానికి నియమించామని చెప్పిన సిఎం, వైకాపా నేతలు, ఇపుడు 50 రోజుల్లో ఎన్నికలు వస్తున్నందున నా వలంటీర్ల సైన్యం తన కోసం వైకాపా కోసం పనిచేయాలని చెప్పటమేంటని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి మాటలు నమ్మి వలంటీర్లు నిజంగా ఆయన చెప్పినట్టు చేస్తే, భవిష్యత్‌లో వచ్చేప్రభుత్వం ఆ వ్యవస్థను ఎందుకు కొనసాగిస్తుందని అన్నారు. వలంటీర్లను బలిచేయటానికి జగన్‌సిద్ధమయ్యారని అన్నారు. ఈ వాస్తవాన్ని వారంతా గ్రహించాలన్నారు. వైకాపా భావి నాయకులని చెప్పిన జగన్ వలంటీర్లకు 5ఏళ్లుగా రూ,9,663 కోట్ల ప్రజల సొమ్మును జగన్‌రెడ్డి ఏ చట్టం ప్రకారం దోచి పెట్టారని నిలదీ ారు.. వలంటీర్లు ప్రజాసేవకుల నిన్నటివరకు చెప్పి, వారంతా తమ పార్టీన వారే అంటున్నారు.

# వేదోక్తంగా శ్రీ మల్లేశ్వర స్వామివార్ల దేవాలయ పునప్రతిష్ఠ ఉత్సవాలు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 16, ప్రభాత'వార్త' :** బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో వేంచేసియున్న దేవదేవుడు శ్రీ మల్లికార్జున స్వామి వార్ల దేవాలయ పునప్రతిష్ట ఉత్సవాలు మూడోరోజు వేదమంత్రాల నడుమ అగ్ని హోమాలు నిర్వహిస్తూ అర్చకస్వాములు శుక్రవారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు శాంతిపాఠము, గణపతిపూజ, కర్మణ పుణ్యాహవచనము, మండపపూజలు, మంటపదేవతా హోమాలు, మూలమంత్ర హోమములను వేదోక్తంగా నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు శివప్రసాద్ శర్మ, ఉప ప్రధానార్చకులు కోట ప్రసాద్, శంకరశాండిల్య, ప్రధానార్చకులు దుర్గాప్రసాద్, వేదపండితులు, అర్చకస్వాములు పాల్గొని పూజాది క్రతువులు నిర్వహించారు. ప్రతిష్టించబోయే మూర్తులకు అంగాధిహోమములు, జలాధివాసం నిర్వహించారు. - దుర్గమ్మ సేవలో కేంద్ర రక్షణమంత్రి సాంకేతిక సలహాదారు డా జి సతీష్‌రెడ్డి: మాజీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ఆర్‌అండ్‌డి కార్యదర్శి, చైర్మన్ డిఆర్‌డిఓ మరియు కేంద్ర రక్షణమంత్రి సాంకేతిక సలహాదారు డా జి సతీష్‌రెడ్డి శుక్రవారం దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఇఓ కెఎస్ రామారావు అనంతరం దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. - సూర్యభగవానునికి రథసప్తమి పూజలు: రథ సప్తమి పర్వదినాన సర్వలోకాలరేడు సూర్యభగవానునికి అర్చకులు వేదమంత్రాలతో అర్చనలు నిర్వహించారు. సూర్యనమస్కారాలు చేస్తూ ఆదిత్య హృదయం, అరుణపారాయణలు పటిస్తూ దినకరునికి పూజలు నిర్వహించారు.


# కొండెపి నియోజకవర్గంలో అధికారుల మార్పిడి తీరుపై ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేస్తాం

టిడిపి ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికార దుర్వినియోగం, దొంగ ఓట్లతో కొండెపిలో గెలవాలనుకుంటున్న మంత్రి సురేష్ కలలు కల్లలుగానే మిగులుతాయని తెదేపా ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు.. అధికార దుర్వినియోగాలకు పాల్పడి, దొంగ ఓట్లతో కొండెపి నియోజకవర్గంలో గెలవటానికి మంత్రి సురేష్ ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి పదవిని ఉపయోగించి, ఇష్టానుసారం పక్క జిల్లాల నుంచి తహశీల్దార్లు, డిప్యూటీ కలెక్టర్లు, ఎమ్డీఓలను కొండెపిలో నియమించారన్నారు.. అధికారుల బదిలీలపై కలెక్టర్‌ని ప్రశ్నిస్తే ఆయన నుంచి సమాధానం లేదన్నారు. శుక్రవారం
టిడిపి జాతీయ కార్యాలయంలో ఎమ్మెల్యే బోలా బాల వీరాంజనేయస్వామి మీడియాతో మాట్లాడారు. కొండెపి నియోజకవర్గంలో జరుగుతున్న అధికారుల మార్పుపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేశామన్నారు. ఇదే విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లి మంత్రిసురేష్ ప్రయత్నాలకు అడ్డుకట్ట వేస్తామనారు.

# వైఎస్సార్సీ నేతలు చొక్కాలు మడతపెడితే, మేం కుర్చీలు మడతపెట్టి తిరగేస్తాం

- మీడియాతో మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్



**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో గతంలో ఏ పార్టీ ప్రభుత్వం ప్రకటించని విధంగా టిడిపి అధినేత చంద్రబాబునాయుడు 'బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ' పేరుతోరాష్ట్ర ప్రజలకు గొప్ప భరోసా కల్పించారని , దానిలో భాగంగా త్వరలో ఏర్పడబోయే టిడిపి-జనసేన ప్రభుత్వం అందించే పథకాలు పొందటానికి రిజిస్ట్రేషన్ పొందిన 956లక్షల కుటుంబాలకు అభినందనలు తెలియజేస్తున్నామని టిడిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. దేశంలో ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీ చంద్రబాబులా ప్రజల సంక్షేమం గురించి ఆలోచించలేదన్నారు. గతంలో ఆయన పేదలకు అమలుచేసిన సంక్షేమ పథకాలు, భవిష్యత్‌లో అందిస్తానని చెబుతున్న సంక్షేమ పథకాలే అందుకు నిదర్శనమన్నారు.. జగన్‌రెడ్డి పాదయానరతలో 627 హామీలిచ్చి అధికారంలోకి రాగానే కేవలం 15శాతం మాత్రమే అమలు చేసి ప్రజల్ని వంచించారన్నారు. జగన్‌రెడ్డిని నమ్మి మోసపోయిన ప్రజలకు న్యాయంచేయటానికి చంద్రబాబు కొత్త పథకాలను ప్రకటించారని తెలిపారు. 95 లక్షల కుటుంబాలు ఎన్నికల్లో టిడిపి ఓటేసి, జగన్‌ను రాష్ట్రం నుంచి తరిమికొట్టటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో ఆదాయం తగ్గి ఖర్చులు పెరిగాయన్నారు.. పెరిగిన ధరలు, వివిధ చార్జీలు, పన్నుల పెంపుతో జగన్‌రెడ్డి ప్రజల్ని దారుణంగా దోచేశారన్నారు. ప్రజల సొమ్ముతోపాటు,అప్పుల సొమ్ముని కూడా జగన్‌రెడినడ హారతి కర్పూరలగా ఖర్చుచేస్తూ రాజభోగాలు అనుభవిస్తున్నారన్నారు. ప్రజలు మరలా నిజమైన సుఖసంతోషాలు పొందాలంటే చంద్రబాబు ప్రకటించిన సూపర్ 6తోనే సాధ్యమన్నారు. జగన్‌రెడ్డి వలంటీర్ల సభలో టిడిపికి ఇచ్చింది వార్నింగ్ అయితే, మేం ఇచ్చేదఇ కూడా వార్నింగే అన్నారు. చేతులు మడతపెట్టాలని వ్యాఖ్యలు ద్వారా భయపెట్టేలా మాట్లాడిన జగన్ మాటలు భవిష్యత్‌లో ఎన్నికలు హింసాత్మకంగా మారబోతున్నాయని అనటానికి నిదర్శనమన్నారు. లోకేష్ శంఖారావం సభలు జగన్‌గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయని అన్నారు.

# రాజ్యాధికారంలో కీలక భూమికను పోషించే దిశగా కాపులు,ఉపకులాలు సంఘటితం కావాలి

## వివిధ పార్టీలకు చెందిన నాయకులు, విశ్రాంత అధికారులు, ప్రముఖులు

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాధికారంలో కీలక భూమికను పోషించే దిశలో కాపులు,ఉపకులాలు అత్యంత సంఘటితంగా ఉండాలని రాష్ట్ర కాపు ఐక్య కార్యచరణ సమితిలో పాల్గొన్న వివిధ పార్టీలకు చెందిన నాయకులు,విశ్రాంత అధికారులు,ఆయా రంగాల ప్రముఖులు విజ్ఞప్తి చేసారు.అధికారం ఎవ్వరి సొత్తు కాదని, రాష్ట్ర జనభాలో అత్యధికంగా ఉన్న కాపు,తెలగ,బలిజ,ఒంటరి కులాలు ఏ రాజకీయ పార్టీలో ఉన్న సంఘటితంగా ఉండాలన్నారు.రాష్ట్రంలో నూతన జిల్లాలకు శ్రీకృష్ణదేవరాయలు,వంగవీటి మోహనరంగా,తొలి స్వాతంత్ర్య సమరయోధుడు కన్నెగంటి హనుమంతు,సామాజిక ఉద్యమకారుడు పెరియార్ రామస్వామి పేర్లు పెట్టాలన్నారు.రాష్ట్ర కాపు జెఏసీ ,కాపు జాగృతి ఆధ్వర్యంలో విజయవాడలో కాపు మున్నూరు కాపు,బలిజ,తెలగ తూర్పు కాపులు.ఒంటరి ప్రతినిధుల సభ జెఏసీ అధ్యక్షుడు చందు జనార్దన్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది.తమిళనాడు ప్రభుత్వంలో పూర్వపు ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన డాక్టర్ పి,రామ్మోహనరావు,జీఎస్టీ పూర్వపు కమీషనర్ రంగిశెట్టి మంగబాబు,కాపునేతలు నల్లా విష్ణు,ఆకుల రామకృష్ణ, వాసురెడ్డి ఏసుదాసు,,ముత్యాల నాయుడు,కమ్మెల అయ్యప్ప,అరటి ప్రకాష్, సాయి సుధాకరనాయుడు, సిహెచ్ దీపికానాయుడు, కమ్మెల రజిని,ఓ.మార్కొండేయ,ముత్యాల రమేష్ ,నరహరిశెట్టి నరసింహరావు తదితరులు కీలక ప్రసంగాలు చేసారు.ఈ సభ ప్రారంభంలో కాపు నేతలంతా దివంగత వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు వివిద


కాపు ఐక్యవేదిక సదస్సులో వంగవీటి రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాపు,బలిజ,ఒంటరి,మున్నూరు,తూర్పుకాపునేతలు

అంశాలపై మాట్లాడారు.ఈ సభలో కాపు ఉద్యోగులపై అనునిత్యం అణిచివేతలు,వేధింపులు, చార్జీ మోమోలు,సస్పెన్షనులు కొనసాగుతున్నాయన్నారు. తక్షణమే బేషరతుగా అన్ని రద్దు చేయాలన్నారు .దీనిపై కార్యచరణ ప్రకటిస్తామన్నారు.కాపు,తెలగ, ఒంటరులకు బీసీ రిజర్వేషన్‌ను కల్పించాలన్నారు.కులాల వారిగా కులగణనను చేపట్టి రాష్ట్రంలో ఉన్న కాపు సామాజికవర్గ వాస్తవ సంఖ్యను లెక్కించి దామాషా ప్రకారం విద్య,ఉద్యోగ, ఉపాధి రాజకీయాల్లో అవకాశాలు కల్పించాలన్నారు.

కాపు కార్పోరేషన్ నిధులు సంవత్సరానికి రూ.2000కోట్లు విడుదల చేయాలని కోరారు



# వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలి-టిడిపి, జనసేన శ్రేణులు సిద్ధం కావాలి

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా) ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు తెలుగుదేశం-జనసేన శ్రేణులు సిద్ధంగా ఉండాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలంలోని రామతీర్థంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో జరిగిన శంఖారావం సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం స్కామ్‌ల ప్రభుత్వంగా మారిందని విమర్శించారు. పేదలందరికీ ఇళ్ళ పేరుతో ఒక్కో కుటుంబానికి సెంటు స్థలం చూపించి 7 వేల కోట్ల రూపాయిలు కొట్టేశారని ఆయన ఆరోపించారు. ఆ స్థలాల లెవిలింగ్‌ల పేరుతో మరో 2,200 కోట్ల రూపాయిలు దోచేశారని కూడా టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వడ్డీతో సహా ఆ సొమ్మును కక్కిస్తామని లోకేష్ స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రా అమ్మలాంటిదని, అమ్మ ప్రేమకు కండిషన్‌లు ఉండవనీ అన్నారు. అలాగే, ఉత్తరాంధ్రా ప్రజల ప్రేమకు కూడా కండిషన్‌లు ఉండవని , ఎవరైనా మంచి పనిచేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకుంటారని చెడు చేస్తే పాతేస్తారని ఆయన అన్నారు. వైసీపీ నాయకులు చొక్కా చేతులు మడత పెట్టుకుని పోరాటానికి సిద్ధంగా

## శంఖారావం సభలో నారా లోకేష్

ఉండాలంటున్న వాఖ్యలను ప్రస్తావిస్తూ మీరు చొక్కా మడత పెడితే మేం కుర్చీలు మడతపెడతామని, తమ జోలికి వస్తే ఎవర్నీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. తెలుగుదేశం-జనసేన కార్యకర్తలు కుర్చీలు మడిస్తే మీరు ఉండరని, తమ జోలికి వస్తే మీకు సీటు లేకుండా చేస్తామని, అందుకు మీరు రెడీనా అని జగన్‌కు పరోక్షంగా సవాల్ విసిరారు. రాజధాని ఫైల్స్ సినిమా రాకుండా జగన్ బ్యాచ్ అడ్డుకుంటున్నారని, జగన్ రెడ్డి ఓ సైకో అని, వైకాపాలో ఉన్న వారందరూ సైకోలు, బ్లేడ్ బ్యాచ్‌లేనని ఈ సందర్భంగా లోకేష్ ఆరోపించారు. రాజధానికి మద్దతునిస్తామని చెప్పి మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారని లోకేష్ ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్రాలో ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదని, అభివృద్ధి చేయలేదని విమర్శించారు. స్వంత బాబాయ్ వైవీ సుబ్బారెడ్డి హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండాలని అనడం సిగ్గుచేటని లోకేష్ విమర్శించారు. ఉన్న రాజధానిని చెడగొట్టి, రాజధానిని కట్టలేక, అవకాశం లేని హైదరాబాద్ కావాలనడం విడ్డూరంగా ఉందని ఆక్షేపించారు. ప్రజలే తమ స్టార్ క్యాంపెయినర్స్ అని చెబుతున్న జగన్ టైం, డేట్‌ఫిక్స్ చేస్తే బూమ్ బూమ్ షాపుల వద్దకు వెళ్దామా అని లోకేష్ సవాల్ చేశారు. మద్యం ధరలు పెంచి నాసిరకం మద్యం బ్రాండ్లతో పేదల ఆరోగ్యాన్ని పాడుచేస్తున్నారని ఆయన విమర్శించారు. టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెరుగైన టెక్నాలజీతో ఇళ్లు కట్టిస్తామని ఆయన భరోసానిచ్చారు. జగన్‌కు భయం పట్టుకుందని, రాత్రి పూట కలలో కూడా చంద్రబాబు కనిపిస్తున్నారని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు, రామతీర్థం ప్రోజెక్టు, గోస్తనీ, చంపావతి అనుసంధానం చేస్తానని అన్నారని ఎంత వరకు పూర్తి చేశారని లోకేష్ ప్రశ్నించారు. చాలా మంది అధికారులు వైసీపీకి అనుకూలంగా వ్యవహరించి తమ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నారని, వారి పేర్లను ఎర్ర పుస్తకంలో రాసుకుంటున్నానని, ప్రభుత్వం వచ్చిన తర్వాత వారిపై న్యాయ విచారణ చేయించి తప్పు చేసినట్లు తేలితే సదరు అధికారులను జైలుకు పంపించి ఉద్యోగం నుంచి

# మంత్రి ముందే.. ముఖం చాటేసిన ఎమ్మెల్యే - నేరుగా ఇంటికే వెళ్లిన మంత్రి

**- కలిసి కట్టుగా పని చేయాలని సూచన - మంత్రి విజ్ఞప్తిని పట్టించుకోని ఎమ్మెల్యే వర్గీయులు**

**కదిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** సిట్టింగ్ ఎమ్మెల్యే సిద్దారెడ్డిని కాదని వైకాపా అధిష్టానం నియోజకవర్గ సమన్వయ కర్తగా మగ్బుల్‌ను నియమించింది. జీర్ణించుకోలేని ఎమ్మెల్యే వర్గీయులు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను ఏ మాత్రం పట్టించుకోకుండా అధఙస్టానం తీసుకున్న నిర్ణయం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారు. అందులో భాగంగా ప్రజాప్రతినిధులు సైతం వారి పదవులకు రాజీనామాచేసినప్పటికీ వైసీపీ అధిష్టానం లెక్క చేయలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యేకే మరోసారి అవకాశం కల్పించాలని నిరసన కార్యక్రమాలు వ్యక్తం చేసినా ఫలితం లేదు. దీంతో అధిష్టానం తీసుకున్న నిర్ణయం పట్ల ఎమ్మెల్యే మౌనంగా ఉన్నారు. అయితే ప్రభుత్వ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నారు. సమావేశాలు ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గురించి పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. ప్రజల ఆశీస్సులు మ రోసారి జగన్‌పై ఉండాలని తెలుపుతున్నారు. ఇలా ఉండగా మంత్రి పెద్దిరెడ్డి కారణంగానే సిట్టింగ్ ఎమ్మెల్యేకు టికెట్ రాలేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పార్టీ కార్యక్రమాలతోపాటు, ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ విదేయంగా ఉన్న సిద్దారెడ్డికి ఎందుకు టికెట్టు కేటాయించలేదని ఆయన వర్గీయులు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పిస్తున్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తిని అధిష్టానం లెక్క చేయలేదు. అయితే నియోజకవర్గంలో అసమ్మతి నాయకులను ఏకతాటిపై తెచ్చేందుకు మంత్రి పెద్దిరెడ్డికి బాధ్యతలు అప్పగించారు. అందులో భాగంగా మంత్రి పెద్దిరెడ్డి అధిష్టానం ఆదేశాల మేరకు గత కొన్ని రోజుల క్రితం నియోజకవర్గంలో పర్యటించి వైకాపా నాయకులు ఇస్మాయిల్, బత్తల హరి ప్రసాద్, సాదర్ అలీఖాన్, వెంకటరామిరెడ్డి మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డిలను విడివిడిగా కలిసి పార్టీ ప్రకటించిన మగ్బుల్ అహ్మద్ గెలుపుకు పాటుపడాలని అందరికీ సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అప్పట్లో ఎమ్మెల్యేను కలిసేందుకు మంత్రి ప్రయత్నాలు చేసినప్పటికీ బెడిసి కొట్టాయి. మంత్రి వస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే ఇతర ప్రాంతాలకు వెళ్లారు. మరోసారి నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన మంత్రికి అదే అనుభవం ఎదురైంది. అంతటితో ఆగని అధిష్టానం వైకాపా పెద్దలను ఎమ్మెల్యే వద్దకు పంపినా వారి విజ్ఞప్తిని సిద్దారెడ్డిని సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఈ నెల 18న రాప్తాడులో నిర్వహించే సిద్ధం సభ ఏర్పాట్లను పరిశీలించడానికి శుక్రవారం కదిరి మార్గాన వెల్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎస్కార్ట్ హడావుడి లేకుండా గుట్టు చప్పుడు క ఆకుండా ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఇంటికి చేరుకున్నారు. ఎమ్మెల్యేతో మాట్లాడటానికి ప్రయత్నాలు చేసనినప్పటికీ సిద్దారెడ్డి మాత్రం మౌనంగా ఉన్నట్లు తెలుసోత ంది. పార్టీ అభ్యర్థి గెలుపుకు దోహద పడాలని కలిసి కట్టుగా పని చేయాలని మంత్రి తెలిపినప్పటికీ మంత్రి ముందే ఎమ్మెల్యే ముఖం చాటేశారన్న సమాచారం వినిపిస్తోంది.

# ఉన్నతవిద్యతో ఉజ్వల భవిష్యత్తు

## కెఎల్‌మాట్-2024 పరీక్ష ఫలితాలు విడుదల చేసిన మంత్రి సీతక్క


శుక్రవారం కెఎల్‌యు క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జ్యోతిప్రజ్వలన చేస్తున్న మంత్రి సీతక్క

**హైదరాబాద్ (దుండిగల్), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** ఏ రంగంలోనైనా రాణించాలంటే ఉన్నతమైన విద్య, పరిజ్ఞానంతోనే సాధ్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళాశిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. భౌరం పేటలోని కెఎల్‌యు క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా హైదరాబాద్, విజయవాడ క్యాంపస్‌లలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశానికై జాతీయ స్థాయిలో మొదటి విడతగా నిర్వహించిన కెఎల్‌మాట్-2024 పరీక్ష ఫలితాలను మంత్రి విడుదల చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యా కోర్సులను చదవడం ద్వారా మంచి స్థానాలను అందుకోగలరన్నారు. మెరుగైన విద్య ద్వారనే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. నేను విద్యార్థినే అని, అదివాసి బిడ్డను అయిన నేను ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నప్పటికి చదువు మాత్రమే నిలబట్టేగలదు అనే సంకల్పంతో ఎల్‌ఎల్‌బి పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటిలో ఎల్‌ఎల్‌ఎం చేస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో ఉన్నత విద్య, ఉద్యోగాలను పెంపొందించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారి భద్రత, స్వయం శక్తి వంటి అంశాలపై ప్రత్యేక కార్యచరణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. యూనివర్సిటిలో మౌళికవసతులు, పరిశోదన కేంద్రాలను పరిశీలించిన మంత్రి సంతృప్తిని వ్యక్తం చేసి ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి జాతీయస్థాయిలో నిర్వహించే తుది విడత ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేశారు. కెఎల్ ఎడ్యూకేషన్ ఫౌండేషన్ కార్యదర్శ కోనేరు కాంచనలత మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లో నిష్ణాతులను చేసే విధంగా తమ విద్యా విధానం ఉంటుందని, విద్యార్థులు ఆశించిన విధంగా వారి అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటి వైస్‌చాన్సిలర్ డా.ఎన్.వెంకట్రామ్, అడ్మిషన్స్ డైరెక్టర్ డా.జె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డా.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత

## అగ్రికల్చరల్ వర్సిటీలో అగ్రిటెక్-24 ప్రదర్శనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రి కల్చరల్ యూనివర్సిటిలో శు క్రవారం కాన్ఫడ రేషన్ ఆఫ్ ఇండియా ఇండస్ట్రీస్ సహకారంతో నాలుగవసారి ఏర్పాటు చేసిన అగ్రిటెక్ సౌత్ 2024 ప్రదర్శనను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రా ష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి తగిన ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.రైతులకు టెక్నాలజీ అందుబాటులోకి వచ్చే విధంగా శాస్త్ర వేత్తలు,అధికారులు కృషి చేయాలని ఆయన తెలియజేశారు.కార్యక్రమంలో కారె న్ల్ యూనివర్శిటి ప్రొఫెసర్ రోని కొఫ్మన్,రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి,ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రి కల్చరల్ యూనివర్శిటి ఇంఛార్జి విసి రఘు నందన్‌రావు,సిఐఐ చైర్మన్ సి.శేఖర్ రెడ్డి,కోరమాండల్ ఫెర్టిలైజర్ తెలంగాణ జిఎం సుబ్బారెడ్డి,డా.బి.గోపీ డైరెక్టర్ వ్యవసాయ శాఖ ఉద్యావన శాఖ డా.ప్రవీణ్ రావు,చైర్మన్ స్టింగ్ కమిటి అనిల్ కుమార్,మాజీ చైర్మన్ సిఐఐ సౌత్ అధికారులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సమగ్ర కుల గణనకు అసెంబ్లీ ఆమోదం

## చరిత్రాత్మకం: మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** సమగ్ర కుల గణన తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడం చారిత్రాత్మకమని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కుల గణన తీర్మానానికి ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సహచర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలనీ, జిత్నా హిస్సేదారి ఉత్నా భాగీదారి అని రాహుల్ గాంధీ పిలుపును అనుగుణంగా రాష్ట్రంలో శ్రీకారం చుట్టడం, ఆ తీర్మానాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా అసెంబ్లీలో ప్రవేశపెట్టడంతో తన జన్మ ధన్యమైందన్నారు.

# కులగణనపై అసెంబ్లీ ఆమోదం.. సిఎంకు ధన్యవాదాలు

## బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

**హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరి వాస్తవ స్థితిగతులు, వివరాలను శాస్త్రీయంగా సేకరించేందుకు సామాజిక, ఆర్థిక, కులసర్వే (గణన) నిమిత్తం ప్రవేశపెట్టిన ప్రభుత్వ తీర్మానంను శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించినందుకు రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ఆనందాన్ని వ్యక్తపరిచారు. రాష్ట్రంలోని బలహీనవర్గాలు తమ జీవితాలలో సమున్నతంగా ఎదిగే లక్ష్యసాధనకు ఇదొక శుభారంభంగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా బిసిలు దశాబ్దాలుగా ఇంటింటికెళ్లి తమ


అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఘనంగా సన్మానిస్తున్న పొన్నం ప్రభాకర్, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, బుర్రా వెంకటేశం తదితర ప్రముఖులు

లెక్కలుతీసి జనాభా ప్రాతిపదిక తమకు వాటా కల్పించాలని చేస్తున్న డిమాండ్ ఇప్పుడు నెరవేరబోతున్నదని, ఇది చారిత్రిక ఘట్టానికి శ్రీకారమని వకుళాభరణం అన్నారు. కులసర్వే త్వరితగతిన పూర్తయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బిసిల చిరకాల డిమాండ్లన్నీ క్రమంగా నెరవేరాలని డా. కృష్ణమోహన్‌రావు ఆకాంక్షించారు. బిసి సంక్షేమశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ తీర్మానంను ప్రవేశపెట్టడం, అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించడం హర్షదాయకమన్నారు. సిఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రధాకర్‌కు కృతజ్ఞతాభినందనలు తెలిపారు. పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సన్మానించి కృతజ్ఞతాభినం దనలు తెలిపిన వారిలో డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, బిసి సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, కమిషనర్ బాల మాయాదేవి తదితరులు ఉన్నారు.

# కార్మిక, రైతువ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ఫిబ్రవరి 16న పారిశ్రామిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలని కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చాలు ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర కార్మికులు, రైతులు చేస్తున్న సమ్మెలో భాగంగా శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో జరిగిన భారీ బహిరంగసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, 4 కోడ్‌లను రద్దు చేయాలని ఇప్పటికే దేశంలో 26 సార్లు పెద్ద ఎత్తున నిరసన సభలు, సమావేశాలు, ధర్నాలు, ప్రదర్శనలు చేయటం జరిగిందని, అయినా ప్రభుత్వం తన విధానాలను కొనసాగిస్తూనే ఉందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం రైతులపై వారి జీవితాలపై తీవ్రమైన దెబ్బ తీసేందుకు రైతు వ్యతిరేక మూడు చట్టాలను తీసుకొచ్చి రైతులపై బలవంతంగా రుద్దటంతో రైతులు రోడ్డునపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసీ ఆర్.డి.చంనరదశేఖర్, ఏఐటి యుసి నాయకులు ఎం.నర్సింహ, సిఐటియు


ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

ఎం వెంకటేష్, సీపీఎం నాయకులు ఎస్.వీరయ్య,

న్యూడెమోక్రసీ నేత కే.గోవర్ధన్, టీడీపీ మాజీ శాసన సభ్యులు కాట్రగడ్డ ప్రసూన, ఐఎఫ్‌టియు నాయకురాలు ఎస్.ఎల్.పద్మ, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణలో అంతా బాగుందనుకున్నా.. ఇన్ని సమస్యలా?

## బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల ప్రశ్నలపై మంత్రి కోమటిరెడ్డి అపహాస్యం

### జీరో అవర్‌లో పలువురు సభ్యులు లేవనెత్తిన అంశాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** బంగారు తెలంగాణ నిర్మించారని ఇక మేం ఏదో సాఫీగా చిన్నాచితక పనులు చేసుకుంటే సరిఅనుకున్నాం కానీ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలే అనేక సమస్యలు ఉటంకిస్తూ గత పాలన డొల్లతనం వెల్లడిస్తున్నారని జీరో అవర్ సందర్భంగా రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సభ్యుల సమస్యలకు సమాధానం ఇస్తూ అపహాస్యం చేశారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశం ఏడవరోజు శుక్రవారం జీరో అవర్‌తో స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రారం భించారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలపై చర్చ జరపాలనీ,రాష్ట్రప్రభుత్వం సిబిఐ విచారణకు కేంద్రానికి లేఖరాయాలని బిజెపి వాయిదా తీర్మానం ఇచ్చింది.సభలో బిసి కుల గణన పై ప్రభుత్వం తీర్మానం పెట్టడంతో పాటు నీటిపారుదలశాఖపై శ్వేత పత్రం విడుదల చేసే అంశం ఉండటంతో ఒంటి గంట వరకు జీరో అవర్‌ను కొనసాగించారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్ తొలుత మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి రిజార్వయర్‌ను పూర్తి చేస్తే షాద్‌నగర్ నియోజకవర్గంలో సాగునీరు తాగు నీరు సమస్య తొలగించే అవకాశం ఉంటుందని అన్నారు.డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లనిర్మించారు వాటిని పంపిణీ చేయకపోవడంతో అవి శిథిలావస్థకు చేరుతున్నాయని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళనిర్మాణం కోసం ఎస్సీ అసైన్డ్‌భూమలు లాక్కున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ ఎమ్మెల్యే మానేరు గంగుల కమలాకర్ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి నిధులు కేటాయింపులు నిలిపివేయవద్దని కోరగా దీనికి రోడ్డుట్రాన్స్‌పోర్టు సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి వెంకటరెడ్డి వారించి ఆయన సమాధానం ఇస్తూ మానేరు రివర్‌ఫ్రంట్ నిర్మాణం సందర్భంగా జరిపిన ప్రేళ్ళులలో సదాశివపల్లె, హౌజింగ్ బోర్డులో పలు ఇళ్ళు ధ్వంసమైనాయని, ఇతర రకాల ఫిర్యాదులు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచారణ జరిపి దానిని కొనసాగించే విషయంలో నిర్ణయం తీసుకొంటారని వివరించారు. గడ్డం వివేక్ మాట్లాడుతూ పత్తి సేకరణకు సిసిఐ వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని దీనితో ఆదిలాబాద్ జిల్లాలోని మార్కెట్ యార్డుల ముందు ట్రాఫిక్‌జామ్ కూడా ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ ప్రాజెక్టు నీళ్ళు రావడంలేదని విశాఖ చారిటేబుల్ ట్రస్టుద్వారానైనా బోర్లు వేయిద్దామని గతంలో భావించామని అయితే బోర్లు బావులు తవ్వకూడదని గత ప్రభుత్వం కఠినచట్టాలు చేసిందని వాటిని సవరించి వేసవి దాహార్తి తీర్చడానికి బోర్ వెల్ వేసే నిర్ణయం తీసుకోవాలని సూచించారు. చెన్నూరు నియోజకవర్గంలో మిషన్ భగీరథ పూర్తిగాఫెయిల్ అయిందని మురికి,వాసనపట్టిన నీరు సరఫరా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రోడ్ కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ ఫ్లైవోవర్ నిర్మాణం పనులు వేగం పెంచాలని అదేవిధంగా వరంగల్‌వైపు రోడ్డును త్వరగా పునరుద్ధణ చేయాలని కోరారు.


మంత్రి కోమటిరెడ్డి

చొప్పదండి ఎమ్మెల్యే మెతుకు సత్యం లెదర్‌పార్క్ ఏర్పాటు చేయాలని నారాయణపూర్ రిజర్వాయర్ కుడి ఎడుమ కాలువ పనులు లైనింగ్ చేయాలని,కొండగట్టు నల్లగొండ గ్రామాల్లోని దేవాలయాను అభివృద్ధి చేయాలని కోరారు. గంగాధరకు డిగ్రీ కళాశాల ఇవ్వాలని కోరారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పేరులోనే ఉంది కానీ నాగర్‌కర్నూల్ దాటి నీరు కల్వకుర్తికి చేరడంలేదని 178 కోట్లు అప్పుతెచ్చి కట్టినారు కానీ ఒక వ్యక్తికి టేకుచెట్లు తొలగించేందుకు ఆశించిన ఐదలక్షల నష్టపరిహారం ఇవ్వడానికి విముఖత చూపుతూ ప్రాజెక్టును నిలిపివేయడంతో కల్వకుర్తికి నీరు చేరడంలేదని అన్నారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్‌ఘనపూర్ ఎలకుర్తికు 2016లో కేంద్ర మంత్రి మనోహర్ పారేకర్ చేత మంజూరైన సైనిక పాఠశాలను సికిందరాబాద్‌కు తరలించవద్దని దేశంలో 100 కొత్త సైనిక పాఠశాలు కేంద్రం మంజూరు చేసిందని వాటిలో కొత్తగా మరో నాలుగు తెచ్చుకోవాలని స్థలమార్పు వద్దని సూచించారు. కాకతీయుల తోరణం, చార్మినార్‌ను రాష్ట్ర అధికార చిహ్నంను తొలగించడం సరికాదని అన్నారు.

మంత్రి వెంకటరెడ్డి కడియం శ్రీహరికి సమాధానం ఇస్తూ ఇన్ని రోజులు అధికారంలో ఉండి మీ స్నేహపార్టీ నుంచి ఎందుకు ఆ పాఠశాలను ప్రారంభించు కోలేపోయారని ఎదురు ప్రవ్నవేశారు. రామ గుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు సమానపనికి సమాన వేతనతం సింగరేణిలో ఇవ్వాలని కోరారు. సిరిసిల్ల జోన్ నుంచి మెదక్‌ను తొలగించాలని సునీతా లక్ష్మారెడ్డి సూచించారు.

# 238 పరుగులు వెనకబడిన ఇంగ్లండ్

## మూడో టెస్టు రెండోరోజు మెత్తబడిన భారత్



**రాజ్‌కోట్:** భారత్ ఇంగ్లండ్ జట్లమధ్య జరుగుతున్న మూడో టెస్టులో అశ్విన్‌చేసిన పని భారత్‌కు ఐదు పరుగులు పెనాల్టీ విధించేందుకు దోహంచేసింది. ఫీల్డ్ అంపైర్ తన నిర్ణయం ప్రకటించడంతో ఇంగ్లండ్ జట్టు మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌ను 5/0తో ప్రారంభించింది. మూడో టెస్టులో ఇంగ్లండ్ దూకుడు పెంచింది. రెండోరోజు ఆటముగిసేసరికి పర్యాటక జట్టు తమ తొలి ఇన్నింగ్స్‌లో రెండు వికెట్ల నష్టానికి 207 పరుగులుచేసింది. క్రీజులో బెన్‌డకెట్ 133. జోరూట్ తొమ్మిది పరుగులతో ఉన్నారు. ఇంగ్లండ్ బ్యాటర్లు ఓలీపోప్ 39, జాక్‌క్రాలే 15 పరుగులుచేసారు. భారత బౌలర్లలో సిరాజ్, అశ్విన్ చెరోవికెట్‌తీసారు. క్రాలేను ఔట్‌చేసిన అశ్విన్ టెస్టుల్లో 500వ వికెట్ తీసిన తొమ్మిదో బౌలర్‌గా అవతరించాడు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులకు ఆలౌట్ అయింది. దీనితో ఇంగ్లండ్ 238 పరుగులు మాత్రమే వెనకబడింది. భారత్‌కు పెనాల్టీ ఐదు పరుగులు పడటంతో ఇంగ్లండ్‌ఇన్నింగ్స్‌ను 5/0తోప్రారంభించింది. తొలి మూడు ఓవర్లలోనే ఆచితూచి ఆడిన ఇంగ్లండ్ ఓపెనర్లు దూకుడు పెంచారు. బెన్‌డకెట్ అయితే విరుచుకుపడ్డాడు. బజ్‌బాల్‌క్రికెట్‌ను మరోసారిచూపించాడు. కేవలం 39 బంతుల్లోనే అర్ధశతకం, 88 బంతుల్లోనే సెంచరీలు చేసాడు.

మరోవైపు తన సహజ ఆటతీరుకు విరుద్ధంగ ఆజాక్‌క్రాలే నెమ్మదిగా ఆడాడు. తొలి వికెట్‌కు వీరిద్దరూ 89 పరుగులుజోడించారు. క్రాలే ఔట్ అయినప్పటికీ ఓలీపోప్‌తో కలిసి రెండో వికెట్‌కు డకెట్ 93 పరుగుల భాగస్వామ్యం నిర్మించాడు. పోప్‌ను సిరాజ్ ఎల్బీగా వికెట్లముందు దొరకబుచ్చు కున్నాడు. బుమ్రా కుల్దీప్‌యాదవ్, జడేజా పెద్దగానప్రభావంచూపించలేకపోయారు. మూడో రోజు తొలిసెషన్‌లో త్వరగా వికెట్లను తీయగలిగి తేనే మ్యాచ్‌పై భారత్ ఆధిపత్యం దక్కించు కునేందుకు అవకాశం ఉంది.

కాగా టెస్టుల్లో 500 వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలోకి అశ్విన్‌చేరాడు. అంతర్జాతీయంగా తొమ్మిదో బౌలర్‌కాగా భారత్‌తరపున రెండో ఆటగాడు. ఓవరాల్‌గా ముత్తయ్య మురళీధరన్ 800 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ముత్తయ్య 87 టెస్టుల్లో ఈఫీట్‌సాధించగా అశ్విన్ 98 మ్యాచ్‌ల్లో సాధించాడు. టెస్టుల్లో అతి తక్కువ బంతుల్లోనే 500 వికెట్లు తీసిన రెండో బౌలర్ అశ్వినే. ఆతడు 25,714 బంతులు తీసుకోగా ఆసీస్ మాజీ పేసర్ మెక్‌గ్రాత్ 25,528 బంతుల్లోనే తీసాడు.

ఓవర్‌నైట్ 326/5 స్కోరుతో రెండో రోజు ఆటప్రారంభించిన టీమిండియాకు ఆదిలోనేషాక్ తగిలింది. రవీంద్రజడేజా 112 పరుగులతో పెవిలియన్‌కు చేరాడు.

జోరూట్ బౌలింగ్‌లో ఆతడికే క్యాచ్ రావడంతో జడేజా ఇన్నింగ్స్‌కు తెరపడింది. కుల్‌దీప్‌ను ఆండర్సన్ ఔట్‌చేసాడు. తొలి సెషన్‌లోనే భారత్ ఆలౌట్ కాకుండా రవిచంద్రన్ అశ్విన్ 37, ధ్రువ్‌జురేల్ 46పరుగుదలతో జోడీ ఇంగ్లండ్ బౌలర్లను అడ్డుకుంది.

ఎనిమిదో వికెట్‌కు వీరు 77 పరుగులు జోడించారు. స్వల్ప వ్యవధిలోనే ఇద్దరూ ఔట్ కావడంతో భారత్ ఇబ్బందుల్లో పడింది. చివరిలో బుమ్రా 26 పరుగులుచేసారు. దూకుడుగా ఆడేయడంతో భారత్ 445 పరుగులకు చేరింది. రోహిత్ 131, సర్ఫరాజ్‌ఖాన్ 62 పరుగులతో రాణించారు.



## దక్షిణాఫ్రికాతో టెస్టులో ఆసీస్ మహిళాక్రికెట్ జట్టు రికార్డ్!

**పెర్త్:** స్వదేశంలో దక్షిణాఫ్రికాతో ఏకైక టెస్టు ఆడుతున్న ఆస్ట్రేలియా మహిళాక్రికెట్‌జట్టు రికార్డుల దుమ్ము దులిపింది. పెర్త్ వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో తొమ్మిది వికెట్లు కోల్పోయి 575 పరుగులకు డిక్లేర్‌చేసింది. మహిళల క్రికెట్‌లో ఇదే అత్యధికస్కోరు. అంతేకాకుండా ఈమ్యాచ్‌లో ఆజట్టు మిడిలార్డర్ బ్యాటర్ పేస్ ఆల్‌రౌండర్ అయిన అన్నాబెల్ సదర్లండ్ టెస్టుల్లో అత్యంత వేగంగా డబుల్ సెంచరీ సాధించింది. 22 ఏళ్ల అన్నాబెల్ 248 బంతుల్లోనే ఈఘనత అందుకుని పలు రికార్డులుబ్రేక్‌చేసింది. తొలుత సౌతాఫ్రికాను తొలి ఇన్నింగ్స్‌లో 76 పరుగులకే ఆలౌట్‌చేసింది. సఫారీజట్టుకు ఇదే తొలిటెస్టు కావడం విశేషం. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన ఆసీస్ 12 పరుగులకే మూడు కీలకవికెట్లు కోల్పోయినా బెత్‌మూనీ 78, కెప్టెన్ ఆలీస్సా హీలీ 99లతో పాటు అన్నాబెల్ 210, ఆష్లే గార్డ్‌నర్ 65పరుగులతో రాణించడంతో భారీ స్కోరు సాధించింది. తొమ్మిది వికెట్లనష్టానికి 575 పరుగులుచేసింది. మహిళల క్రికెట్‌లో అంతకుముందున్న 569 పరుగుల రికార్డునుబ్రేక్‌చేసింది. ఆసీస్ టెస్టుల్లో ఈమ్యాచ్‌కంటే ముందు భారత్‌పై 1984లో 525 పరుగులుచేసింది. ఆసీస్ తొలతి ఇన్నింగ్స్‌లో 499 పరుగుల భారీ ఆధిక్యం రాబట్టింది. మహిళల క్రికెట్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో ఇదే భారీ లీడ్. రెండో ఇన్నింగ్స్‌లో సఫారీలు మరోసారి తడబడుతున్నారు. రెండోరోజు ఆటముగిసే సమయానికి సఫారీలు 28 ఓవర్ల ఆటను ఆడి మూడు వికెట్లు కోల్పోయి 67 పరుగులేచేసారు. రెండో ఇన్నింగ్స్‌లో ఆజట్టు ఇంకా 432 పరుగులు వెనకబడి ఉంది.

## 500 వికెట్లు తీసిన అశ్విన్!



**రాజ్‌కోట్:** టెస్టు క్రికెట్‌లో 500 వికెట్లమైలురాయిని అందుకున్న టీమిండియా వెటరన్ స్పిన్నర్ ఈ ఘనతను తన తండ్రికి అంకితమిస్తున్నట్లు తెలిపాడు. ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా ఇంగ్లండ్‌తో రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో జాక్‌క్రాలీని ఔట్‌చేయడం ద్వారా అశ్విన్ ఈఫీట్‌సాధించాడు. అత్యంత వేగంగా 500 వికెట్లమైలురాయి అందుకున్న తొలి భారతీయుడిగాను, రెండో స్పిన్నర్‌గా అశ్విన్ చరిత్రకెక్కాడు.

అశ్విన్ 98 టెస్టుల్లో ఈఫీట్‌సాధిస్తే కుంబ్లే 105 టెస్టుల్లో ఈమైలురాయిని సాధించాడు. ఓవరాల్‌గా 500 వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా అశ్విన్ రికార్డు నెలకొల్పాడు. టాప్‌లో శ్రీలంక స్పిన్ దిగ్గజం మురళీధరన్ ఉన్నాడు. ఆతడు 87 టెస్టులో ఈఘనత సాధించాడు. జాబితాలో మురళీధరన్ 87, అశ్విన్ 98, అనిల్‌కుంబ్లే 105, షేన్‌వార్న్ 108, మెక్‌గ్రాత్ 110 వరుసగా ఉన్నారు. బంతుల పరంగా వేగంగా 500 వికెట్లుసాధించిన రికార్డులోభారత తరపున అగ్రస్థానంలో ప్రపంచ వ్యాప్తంగా రెండవ స్థానంలో నిలిచాడు. కాగా ఈ ఘనతను తన తండ్రికే అంకితంచేస్తున్నానని, తానిలా ఆడానంటే అందుకు కారణం తన తండ్రిప్రోత్సాహమేనన్నాడు.

## సర్ఫరాజ్ తండ్రి భావోద్వేగం



**రాజ్‌కోట్:** సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జట్టులోస్థానం సాధించిన భారత యువ బ్యాటర్ సర్ఫరాజ్‌ఖాన్ అరంగేట్రం తోనే క్రీడారంగంలో చర్చనీయాంశంగా మారాడు. ఇంగ్లండ్‌తో మూడో టెస్టు సందర్భంగా అంతర్జాతీయ క్రికెట్‌లోకి ప్రవేవించిన ఈముంబయి ఆటగాడు అర్ధశతకంతో ఆగమనాన్ని ఘనంగా చాటిచెప్పాడు. 48 బంతుల్లోనే 50 పరుగుల మార్కు అందుకున్న సర్ఫరాజ్‌ఖాన్ దురదృష్ట వశాత్తూ రనౌట్ అయ్యాడు. సెంచరీకి ఒకపరుగు దూరంగా ఉన్న సమయంలో ఆల్‌రౌండర్ జడేజా పిలుపుమేరకు క్రీజును వీడి మూల్యం చెల్లించుకున్నాడు. దీనితో 62 పరుగులవద్ద సర్ఫరాజ్‌ఖాన్ ఇన్నింగ్స్ ముగిసింది. అరంగేట్రంలో సర్ఫరాజ్‌కంటే ఆతడి తండ్రి నౌషాద్‌ఖాన్ అభిమానులను ఆకర్షించాడు. తానే కోచ్‌గా మెంటార్‌గా మారిన నౌషద్ పెద్దకొడుకు సర్ఫరాజ్‌ను చూసి పొంగిపోయాడు. అనిల్‌కుంబ్లేనుంచి టెస్టుక్యాప్ అందుకోగానే కన్నీటి పర్యంతమయ్యాడు. క్యాప్‌ను ముద్దాడుతూ తీవ్రభావోద్వేగానికి లోనయ్యాడు. ఈక్రమంలో టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ నౌషధ్ పట్ల అనుసరించిన తీరు ఫ్యాన్స్ మనసు దోచుకుంది. సర్ఫరాజ్ కోసం మీరెన్ని త్యాగాలుచేసారో, ఎంత కఠిన శ్రమపడ్డారో అందరికీ తెలుసు. మీ ఇద్దరికీ శుభాకాంక్షలు అని రోహిత్ నౌషద్‌ను అభినందించాడు. దీనిపై స్పందించిననౌషద్ దయచేసి మా అబ్బాయిని జాగ్రత్తగాచూసుకోండి సార్ అని అభ్యర్థించాడు. తప్పకుండా మీరేమీ బాధపడకండి అని రోహిత్ హుందాగా భరోసా ఇచ్చాడు. నౌషద్‌ఖాన్‌ను ఆప్యాయంగా హత్తుకున్నాడు. ఇపుడు ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి.

## నౌషద్‌కు మహీంద్రా థార్ బహుమతి!



**రాజ్‌కోట్:** ఇంగ్లండ్‌తో ఆడుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో సర్ఫరాజ్‌ఖాన్ సాధించిన రికార్డుకు పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్ర కూడా ఫిదా అయ్యారు. తొలి టెస్టులోనే 62 పరుగులుచేసి రాణించాడు. 2013లో ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన సర్ఫరాజ్ పదేళ్ల తర్వాత టీమిండియాలో చోటుదక్కింది. సర్ఫరాజ్ అర్ధసెంచరీతో అందరినీ ఆకట్టుకున్నాడు. ఇదే క్రమంలో పారిశ్రామికవేత్త మహీంద్ర సర్ఫరాజ్ తండ్రికి థార్ వాహనాన్ని బహుమతి ఇవ్వనున్నట్లుప్రకటించారు. ఈమేరకు ఎక్స్‌పోస్టులో సర్ఫరాజ్‌ను మహీంద్ర ప్రశంసిస్తూనే తన సందేశాన్ని చెప్పారు. ధైర్యం కోల్పోవద్దు. శ్రమ, ధైర్యం, సహనం పిల్లల్లోస్ఫూర్తినింపేందుకు తండ్రికి అంతకంటే మంచి గుణం ఏముంటుంది. స్ఫూర్తిదాయక తండ్రిగా నౌషాద్ థార్ కానుకగా స్వీకరిస్తే అదే నాకు గౌరవం ఆనందం అని మహీంద్ర ట్వీట్‌చేసారు.

# భారత్ ఆర్థికవృద్ధి 6%

## గోల్డ్‌మాన్‌శాక్స్ అంచనా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** భారత్ ఆర్థికవృద్ధి ఈ దశాబ్దంలో ఆరుశాతానికిపైగా పెరుగుతుందని చైనా నుంచి ఈ దక్షిణాసియా దేశంలోకి మరిన్ని పెట్టుబడులు అందే అవకాశం ఉందని గోల్డ్‌మాన్‌శాక్స్ భారత్‌గ్రూప్ ఆర్థికవేత్త ప్రకటించారు. దీర్ఘకాలిక వృద్ధిపరంగా చూస్తే 6.5శాతం వరకూ కూడా పెరురగుతుంది. ఆర్థికవేత్త శంతను సేన్‌గుప్తా అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6.3శాతంగా ఉంటుందని, అదే భారతీయ రిజర్వుబ్యాంకు ఏడుశాతం వృద్ధిని సాధిస్తుందని అంచనా వేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ ఆధారిత వ్యయం పెరగడం, మౌలికవనరులపై ఎక్కువ వ్యయం చేయడం, దేశీయంగా ఆరోగ్యకరమైన డిమాండ్ ఉండటంతో పెట్టుబడులు మరింతగా వస్తాయని శంతను సేన్ గుప్తా అంచనా వేసారు. ఎలాంటి అధిక ద్రవ్యోల్బణం వివరాలు లేకుండానే భారత సెంట్రల్‌బ్యాంకు గవర్నర్ గతనెలలో భారత ఆర్థిక వృద్ధిరేటును ఏడుశాతంగా ప్రకటించారు. అయితే ప్రైవేటురంగంలోని భారత్‌కు మరింతగా పెట్టుబడులు వస్తాయని ఎన్నికల అనంతరం మరింతగా పెరుగుతుందని ఈ రేటింగ్ సంస్థ అంచనావేసింది. గడచిన 20ఏళ్లలో లేనివిధంగా వాణిజ్యసంస్థల ఆస్థి అప్పుల పట్టీలు క్లీన్ చేసుకుంటున్నాయని అన్నారు. దీనికితోడు ఆర్బీఐ ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్ల ప్రకటనపైనా దృష్టిసారించింది. ద్రవ్యపరపతి విధానాల్లో సమీక్షలు, మార్పులు ఉంటాయని అంచనాలున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం రెండో భాగంలోనే రెండుసార్లు వడ్డీరేట్ల కోతలు ఉండవచ్చని అంచనావేసింది. అంచనాలకంటే తక్కువగా క్షీణించే విధంగా ఉంటే ఆర్బీఐ మరో రేట్‌కట్ ఉంటుందని గోల్డ్‌మాన్‌శాక్స్ అంచనా వేసింది.



## చమురు వినియోగంపై ఈవీల ఎఫెక్ట్!

**ముంబై, ఫిబ్రవరి 16:** భారత దేశానికి ఎంతోకాలంగా ముడి చమురు సరఫరా చేస్తున్న సౌదీ అరామ్‌కో దేశంలో మరింత పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఆయిల్ టు కెమికల్స్ వ్యాపారంలో 20శాతం వాటా కోసం 15బిలియన్ డాలర్ల బిట్ వేసి విఫలమైన విషయం విదితమే. తాజాగా పెట్రోకెమికల్స్ బిజినెస్‌లో ఆసక్తి కనబరుస్తున్నట్లు చెబుతోంది. విద్యుత్ వాహనాలు పెరుగుతున్నా ప్రపంచంలో చమురు వినియోగం తగ్గదని చెబుతుంది. దాంతో ఇండియాలో మరింత వ్యాపారానికి ఆస్కా రం ఉన్నట్లు సౌదీ అరామ్‌కోలో స్ట్రాటజీ అండ్ మార్కెట్ అనాలిసిస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఫహద్ అల్ ధుబైబ్ తెలిపారు. భారతదేశంలో జనాభా పెరుగుదలతోపాటు పారిశ్రామికీకరణ ప్రణాళికలు అధికమవుతున్నాయని ధుబైబ్ అన్నారు. 'గత రెండు దశాబ్దాలుగా భారత్ ఎంతో అభివృద్ధి చెందింది. 2050 వరకు దాదాపు 100 కోట్ల మంది ప్రజలు అధికంగా ఇంధనాన్ని వినియోగించనున్నారు. చమురుతో పాటు రానున్న రోజుల్లో పెట్రోకెమికల్స్‌లోనూ గణనీయమైన వృద్ధికి అవకాశం ఉంది. భారత్‌లో హైడ్రోకార్బన్లు, అవసరమైన రసాయనాలు, పదార్థాలను శుద్ధి చేయడంలో పెట్టుబడులు పెట్టేందుకు అరామ్‌కో పరిశీలిస్తుంది. భారతదేశానికి అరామ్‌కో ప్రధాన ఎల్‌పిజి సరఫరాదారుగా ఉంది' అని చెప్పారు. 'ఇప్పటికీ చాలా మంది బయోమాస్ లేదా కలపను వినియోగించి వంట చేస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఒ) డేటా ప్రకారం యేటా ఇంట్లో పొగ వల్ల ఏర్పడే కాలుష్యం కారణంగా దాదాపు 4 మిలియన్ల మంది మరణిస్తున్నారు. ఇవి తగ్గాలంటే ప్రతి ఇంట్లో ఎల్‌పిజి వినియోగం చాలి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ రెన్యువెబుల్ ఎనర్జీకి అయ్యే ఖర్చులను తగ్గించేందుకు కృషి చేయాలని అరామ్‌కోయోచిస్తోంది' అని ధుబైబ్ తెలిపారు.



## నైకీలో 2% ఉద్యోగులు ఇంటికి

**వాషింగ్టన్, ఫిబ్రవరి 16:** ప్రముఖ స్పోర్ట్స్ వేర్ తయారీ సంస్థ నైకీ ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. ప్రపంచవ్యాప్తంగా తమ కంపెనీలో పనిచేస్తున్న వారిలో రెండు శాతం సిబ్బందిని తీసివేయనున్నట్లు ప్రకటించింది. సంస్థలో 83,700 మంది పనిచేస్తున్నట్లు తెలిసింది. వ్యయ నియంత్రణలో భాగంగా ఉద్యోగుల తొలగింపు తప్పట్లేదని నైకీ తెలిపింది. భవిష్యత్ విక్రయాల అంచనాలు నిరాశాజనకంగా ఉన్న నేపథ్యంలో కార్యకలాపాలను క్రమబద్ధీకరించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని పేర్కొంది. వృద్ధి అవకాశాలను మెరుగుపర్చడానికి కఠిన నిర్ణయాలు తప్పడం లేదని చెప్పింది. దాదాపు రెండు బిలియన్ డాలర్లఖర్చులను ఆదా చేయాలనుకుంటున్నట్లు కంపెనీ డిసెంబర్‌లోనే ప్రకటించడం విశేషం. అప్పటి నుంచి దాని షేర్లు బలహీనంగా ట్రేడవుతున్నాయి. ఈయేడాది ఇప్పటి వరకు రెండు శాతం నష్టపోయాయి. ఉద్యోగుల తొలగింపులను రెండుదశల్లో చేపట్టనున్నట్లు ఆసంస్థ తెలిపింది. తొలిదశ శుక్రవారం నుంచి ప్రారంభమయింది. రెండో విడత తొలగింపులు నాలుగో త్రైమాసికం చివరినుంచి ఉంటాయని పేర్కొంది.



# వాణిజ్యం

## గోఫస్ట్ కొనుగోలుకు స్పైస్‌జెట్, బిజీబీ జాయింట్ బిడ్!

**ముంబై, ఫిబ్రవరి 16:** స్పైస్‌జెట్ ఛైర్మన్ అజయ్‌సింగ్ బిజీబీ ఎయిర్‌వేస్‌తో కలిసి గోఫస్ట్ ఎయిర్‌వేస్‌కోసం జాయింట్ బిడ్ దాఖలు చేసారు. స్పైస్‌జెట్ ఈ డీల్‌లో ఆపరేటింగ్ భాగస్వామిగా వ్యవహరిస్తుంది. కొత్త ఎయిర్‌లైన్స్‌కు సిబ్బంది, సేవలు, విమానయానరంగంలో నిపుణులు అవసరం ఉంది. కారుచౌక ధరల క్యారియర్ కొత్తగా సంక్షోభంలోకి కూరుకుని పోవడంతో ఇపుడు స్పైస్‌జెట్ బిజీబీ జాయింట్ బిడ్‌తో కైవసం చేసుకోవాలని చూస్తున్నాయి. షార్జా కేంద్రంగా ఉన్న స్కైవన్ కూడా రెండో బిడ్డర్‌గా గోఫస్ట్ కోసం దాఖలుచేసింది. ప్రస్తుతం బిడ్‌లకు గడువు ముగియడంతో వాటిని వచ్చే వారంలో తెరుస్తారు. బ్యాంకర్లు ఈ బిడ్లను పరిశీలించి నిబంధనల ప్రకారం అర్హత పొందిన సంస్థలకు కేటాయిసానతరు. గోఫస్ట్ కొనుగోలుచేస్తే విమానయానరంగంలో మంచి మార్కెట్ ఇప్పటికీ ఉందని, స్పైస్‌జెట్, గోఫస్ట్ ఈ రెండు క్యారియర్లకు కూడా ఎంతోమేలుచేస్తుందని సింగ్ అన్నారు. దేశీయ, అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుల్లో వీటికి ఉన్న స్లాట్స్ ఆధారంగాను, అంతర్జాతీయ ట్రాఫిక్ హక్కులు పరంగాను 100 కొత్త ఎయిర్‌బెస్ నియోప్లేన్ల కోసం బిడ్లు దాఖలుచేసింది. గోఫస్ట్ ఉన్న విమాన సంస్థల్లోకెల్లా మంచి నమ్మకం ఉన్న సంస్థగా కొనసాగిందని అజయ్‌సింగ్ చెప్పారు. గోఫస్ట్ మే 2023సంవత్సరంలో స్వచ్ఛందంగా దివాలాను ప్రకటించింది. ఆసక్తికరమైన అంశం ఏమిటంటే నిధుల కొరతను ఎదుర్కొంటున్న స్పైస్‌జెట్‌ను కాదని అజయ్‌సింగ్ గోఫస్ట్ ఎయిర్‌లైన్స్‌లో పెట్టుబడులుపెట్టడం ఆశ్చర్యంగా ఉంది. మార్చి నెలాఖరు నాటికి స్పైస్‌జెట్ 15శాతం మంది ఉద్యోగులకు లేఆఫ్ ప్రకటించనుంది.



నిధుల కొరత కారణంగా వ్యయాలు తగ్గించుకునేందుకుగాను లేఆఫ్‌లవైపు వెళుతోంది. కొవిడ్ అనంతరం ఎయిర్‌లైన్స్‌కు అవసరమైన సిబ్బందికంటే ఎక్కువ మంది ఉన్నారు. కంపెనీకి 40 విమానాలున్నాయి. కొవిడ్‌కు ముందున్న 120 విమానాలతో నడిచిన సంస్థ రానురాను విమానాలు తగ్గించేసింది. ఇందుకోసం పూర్తి ప్రక్షాళన చేసేందుకు 900 కోట్ల నిధులను కూడా సిద్ధం చేసుకుంది. జనవరిలోనే కంపెనీకి 744 కోట్లు నిధులు అందాయి. 64 మంది ఇన్వెస్టర్లకు సెక్యూరిటీలు జారీచేయడం ద్వారా 2250 కోట్లు జారీచేసేందుకు నిర్ణయించింది. పునరుద్ధరణ ప్రణాళిక కీలక సమయంలో అమలుకు రావడంతో ఉద్యోగులు ఊపిరిపీల్చుకున్నారు.

## ఫాస్టాగ్ జారీ నుంచి పేటిఎం తొలగింపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** పేటిఎంకు కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ తరఫున టోల్ రుసుము వసూలు చేసే భారతీయ రహదారుల నిర్వహణ కంపెనీ, ఫాస్టాగ్ జారీ చేసే అధీకృత బ్యాంకుల జాబితా నుంచి పేటిఎం పేమెంట్స్ బ్యాంకును తొలగించింది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణం కొనసాగించడం కోసం తాము పేర్కొన్న బ్యాంకుల నుంచే ఫాస్టాగ్‌లు కొనుగోలు చేయాలని యూజర్లకు సూచించింది. ఐహెచ్ఎంసిఎల్ పేర్కొన్న జాబితాలో ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్, అలహాబాద్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, ఐడిబిఐ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఎస్‌బిఐ, ఎస్ బ్యాంక్ సహా మొత్తం 32 బ్యాంకులున్నాయి. దాంట్లో పిపిబిఎల్ మాత్రం లేదు. ఫిబ్రవరి 29 తర్వాత వినియోగదారుల ఖాతాలు, వ్యాలెట్లు, ఫాస్టాగ్‌లలో డిపాజిట్లు, టాప్-అప్‌లు స్వీకరించొద్దని పిపిబిఎల్‌ను ఆర్‌బిఐ ఆదేశించిన విషయం విదితమే. అయితే ఆయా ఖాతాల్లో ఇప్పటి వరకు ఉన్న సొమ్మును మాత్రం అది అయిపోయేంత వరకు ఉపయోగించుకోవచ్చని స్పష్టం చేసింది. ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలోనే ఐహెచ్ఎంసిఎల్ తాజా మార్పులు చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు ఫాస్టాగ్ యూజర్లంతా ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం, తమ కెవైసి ప్రక్రియను పూర్తి చేయాలని ఐహెచ్ఎంసిఎల్ సూచించింది.




## హెచ్‌డిఎఫ్‌సి టార్గెట్ ప్రైస్ రూ.2,110 : మోర్గాన్ స్టాన్లీ

**ముంబై, ఫిబ్రవరి 16:** గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు 'ఓవర్ వెయిట్' రేటింగ్‌ను ఇచ్చింది. ఒక్కో షేరుకు టార్గెట్ ధర రూ.2,110గా నిర్ణయించింది. ఇది 50 శాతం పెరుగుదలను సూచిస్తుంది. డిసెంబర్ 31, 2023 వరకు విలీనం తర్వాత గృహ రుణ వ్యాపారంలో సంవత్సరానికి స్థిరమైన ఆరోగ్యకరమైన రెండంకెల వృద్ధిని నమోదు చేసినట్లు బ్యాంకు మేనేజ్‌మెంట్ చెప్పింది. మూడవ త్రైమాసిక ఫలితాలు ప్రకటించినప్పటి నుంచి హెచ్‌డిఎఫ్‌సి స్టాక్ 15శాతం క్షీణించింది. ఎందుకంటే పెట్టు బడిదారులు మార్జిన్ స్ట్రెయిన్, డెకాడల్ పర్ షేరు ఆదాయాలు, నిదాన మైన డిపాజిట్లతో నిరాశ చెందారు. అయితే ఫిబ్రవరి 15న మేనేజ్‌మెంట్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు డిసెంబర్ 2023 నాటికి 3.6శాతం స్వీక్వెన్షియల్ వృద్ధిని నమోదు చేసింది. విలీనంతర్వాత, పొదుపు ఖాతాలు 35శాతం నుంచి 80శాతానికి మారాయని తెలిపింది. 'హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ప్రాథమిక వ్యూహం ఫ్రంట్ ఎండ్‌లో ప్రాసెసింగ్ టర్నరౌండ్ సమయాన్ని మెరుగుపరచడం. విలీనం తర్వాత టర్న్ అరౌండ్ సమయం దాదాపు మూడవ వంతుకు తగ్గించింది' అని మేనేజ్‌మెంట్ తెలిపింది. మోర్గాన్ స్టాన్లీలోని విశ్లేషకులు దాని బుల్లిష్ కాల్‌ను పంచుకున్నారు. వేగవంతమైన మార్కెట్ షేర్ లాభాలు రాబోయే త్రైమాసికాల్లో మెరుగుపరుస్తాయనిచెప్పారు. విలీనం తర్వాత గృహ రుణ వ్యాపారంపై కంపెనీ వివరాలను అందించింది. అధిక మార్కెట్ వాటా లాభాల మధ్య టర్న్‌అరౌండ్ సమయం మెరుగుపడింది' అని బ్రోకరేజ్ సంస్థ పేర్కొంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారంలాభాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 376.26 పాయింట్లు పెరిగి 72,426.64 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 129.95 పాయింట్ల లాభంతో 22,040.70 పాయింట్ల వద్ద నిలిచింది. విప్రో, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్అండ్‌టి, మారుతి సుజుకి, టాటా మోటార్స్ వంటి షేర్లు పుంజుకున్నాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.01గా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14